


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**త్వరలోనే విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ**

- మంత్రి గొట్టిపాటి రవికుమార్

- వివరాలు 6 లో..

**రాయలసీమ ద్రోహి జగనే**

102 ప్రాజెక్టుల పనులు రద్దు చేశాడు

- వివరాలు 7 లో..

## నదుల అనుసంధానంతో

# తెలుగు తల్లికి జలహారతి

- ప్రతీ ఎకరాకు నీరందించడమే తన లక్ష్యం
- మే 15 నాటికే నారుమళ్లకు నీళ్లిచ్చేలా ప్రణాళిక
- గంగా-కావేరి అనుసంధానం నా ఆకాంక్ష
- రాష్ట్రంలో ప్రాజెక్టులపై త్వరలో బ్లూప్రింట్
- నీటి భద్రతపై ప్రభుత్వానికి దీర్ఘకాలిక విజన్
- వెలిగొండ కాకుండానే నాడు రిబ్బన్ కట్ చేశారు
- పోలవరాన్ని విధ్వంసం చేసి.. గోదాట్లో కలిపేశారు
- రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ టీడీపీ హయాంలోవే
- ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ దశలవారీగా పూర్తి చేస్తాం
- నల్లమల సాగర్‌తో రెండు రాష్ట్రాలకూ లాభమే
- అసెంబ్లీలో సాగునీటి రంగంపై చర్చలో చంద్రబాబు

2



రాష్ట్రంలో ప్రతీ ఎకరాకూ నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వటమే లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అసెంబ్లీలో సాగునీటి రంగంపై చర్చలో ప్రసంగించారు. ప్రాజెక్టు లను పూర్తి చేసే అంశంపై త్వరలోనే బ్లూ ప్రింట్ తయారు చేస్తాం. నీటి భద్రతపై ప్రభుత్వానికి దీర్ఘకాలిక విజన్ ఉంది. రాష్ట్రంలో నదులు అను సంధానం చేసి తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రణాళికలు చేస్తున్నాం. గంగా-కావేరి అనుసంధానం నా ఆకాంక్ష. పోలవరం-నల్లమల సాగర్ అనుసంధానంతో రెండు రాష్ట్రాలకూ ప్రయోజనం చేకూరుతుంది. వెలిగొండ కాకుండానే నాడు రిబ్బన్ కట్ చేసి క్రెడిట్ చోరీ చేసిన ఘనత జగన్‌రెడ్డిదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ టీడీపీ హయాం లోనివేనని..ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ దశలవారీగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.



# బాధితులకు వైద్యం.. బాధ్యులపై చర్యలు

- జిల్లా కలెక్టర్లు, అధికారులు తనిఖీలు చేపట్టాలి
- ఘటన జరిగాక కాదు.. ముందే మేల్కొనాలి
- ప్రజల్లో ఉంటేనే కదా సమస్యలు తెలుస్తాయి
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు
- అతిసార, కల్తీ పాల ఘటనలపై సమీక్ష

3

శ్రీకాకుళం పట్టణంలో నీటి కలుషితం కారణంగా ప్రబలిన డయేరియా, రాజమండ్రిలో కల్తీ పాల కారణంగా పలువురు చని పోయిన ఘటనలపై సీఎం చంద్రబాబు గురువారం సమీక్షించారు. బాధితులకు వైద్య సాయం అందించి..బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల్లోని జిల్లా స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.

## మీ ద్రోహం..

# సీమ ప్రజలు మరువరు



- అప్పుడు లిఫ్ట్ నిలిపేసి.. ఇప్పుడు నాటకాలు దేనికి?
- రాయలసీమ రైతాంగానికి వెన్నుపోటు పొడిచారు
- ఒక్క సంతకంతో 102 ప్రాజెక్టుల పనులు రద్దు చేశారు
- ఏం చేయలేదని వైసీపీ సభ్యులే మండలిలో ఒప్పుకున్నారు
- మీరు అన్యాయం చేస్తే..చంద్రబాబు న్యాయం చేస్తున్నారు
- మహా యజ్ఞానికి రాక్షసుల్లా అడ్డుపడకండి
- మండలిలో మంత్రులు నిమ్మల, పయ్యావుల, అచ్చెన్న

6



మండలిలో వైసీపీ సభ్యుల హడావుడికి మంత్రులు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. రాయలసీమ ఎత్తిపోతలపై స్పందిస్తూ జగన్ హయాంలో రాయలసీమ లిఫ్ట్ పనులు ఆగిపోతే కూటమి ప్రభుత్వంపై వైసీపీ సభ్యులు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మంత్రులు నిమ్మల, పయ్యావుల, అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. అప్పుడు లిఫ్ట్ నిలిపేసి..ఇప్పుడు నాటకాలు ఆడుతున్నారని మండి పడ్డారు. జీఓ 365 తెచ్చి జగన్‌రెడ్డి 102 సాగునీటి ప్రాజెక్టుల పనులు రద్దు చేశాడని మండిపడ్డారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే ఒక యజ్ఞానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పూనుకు న్నారు. దానికి రాక్షసుల్లా వైసీపీ నాయకులు అడ్డుపడరాదని హితవుపలికారు.

# కల్తీ నెయ్యిపై చర్చకు భయమెందుకు?

- వైసీపీ సభ్యులు ఎందుకు పారిపోతున్నారు
- మార్చి 4న మేము చర్చకు సిద్ధం..
- వాస్తవాలు ప్రజలకు చెప్పాలనేదే ఉద్దేశం
- మండలిలో ఆర్థిక మంత్రి పయ్యావుల

2



## ● ఆత్మీయ విందు



కర్నూలు, నరసరావుపేట పార్లమెంటు కూటమి ప్రజాప్రతి నిధులు, కుటుంబసభ్యులకు గురువారం ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ విందు ఏర్పాటు చేశారు. ఆత్మీయ కలయిక ఫ్యామిలీ గెట్ టుగెదర్‌ని తలపించింది.

4

## స్వర్ణ గ్రామ, వార్డులకు ఆమోదం

- సచివాలయాల పేరు మారుస్తూ బిల్లు
- మంత్రి డోలా



- వివరాలు 5 లో..

## అసైన్డ్ భూముల చట్టం సవరణకు ఆమోదం

- క్లీన్ ఎనర్జీ కంపెనీలకు లీజుతో కేటాయింపు
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



- వివరాలు 6 లో..

## ● సభలోనూ.. ఆటలోనూ తగ్గేదే లే...




నిత్యం ఉరుకుల పరుగుల జీవితంలో తలమునకలై ఉండే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆటవిడుపుతో సంతోషంగా గడిపారు. విజయవాడలో మూడు రోజులు జరిగిన క్రీడా పోటీలు గురువారం ముగిసాయి.

9

# నదుల అనుసంధానంతో
# తెలుగు తల్లికి జలహారతి

- ప్రతీ ఎకరాకు నీరందించడమే తన లక్ష్యం
- మే 15 నాటికే నారుమళ్లకు నీళ్లిచ్చేలా ప్రణాళిక
- గంగా-కావేరి అనుసంధానం నా ఆకాంక్ష
- రాష్ట్రంలో ప్రాజెక్టులపై త్వరలో బ్లూప్రింట్
- నీటి భద్రతపై ప్రభుత్వానికి దీర్ఘకాలిక విజన్
- వెలిగొండ కాకుండానే నాడు రిబ్బన్ కట్ చేశారు
- పోలవరాన్ని విధ్వంసం చేసి.. గోదాట్లో కలిపేశారు
- రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ టీడీపీ హయాంలోవే
- ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ దశలవారీగా పూర్తి చేస్తాం
- నల్లమల సాగర్‌తో రెండు రాష్ట్రాలకూ లాభమే
- అసెంబ్లీలో సాగునీటి రంగంపై చర్చలో చంద్రబాబు




అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ప్రతీ ఎకరాకూ నీరందిం చి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వటమే తన లక్ష్యమని ముఖ్యమం త్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టులను పూర్తి చేసే అంశంపై త్వరలోనే బ్లూ ప్రింట్ తయారు చేస్తామని శాసనసభలో వెల్లడించారు. సాగునీటి రంగానికి బడ్జెట్ కేటాయింపులపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగించారు.

2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రా లను రూపొందించుకుని నీటి భద్రతపై కూటమి ప్రభుత్వం ప్రధా నంగా దృష్టి సారించిందని తెలిపారు. పరిశ్రమలు, పెట్టుబడులు రావాలన్నా నీటి భద్రత అత్యంత కీలకమని వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది గోదావరి, మరుసటి ఏడాదిలో కృష్ణా పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించే బాధ్యత కూటమి ప్రభుత్వానికి వచ్చిందని పేర్కొన్నారు. ప్రకృతిని, నదులు, నీటి వనరులను ఆరాధించే సంస్కృతి ఉన్న నేపథ్యంలో గోదావరి నదికి అఖండ హారతిని, కృష్ణా నదికి పవిత్ర హారతిఇచ్చి జలాలను అత్యంత విలువైన వనరులుగా భావించి బాధ్యతగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. ప్రతీ ఏటా గోదావరి నది నుంచి సగటున 3 వేల టీఎంసీల వరద నీరు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయి.. అందుకే రాష్ట్రంలోని వంశధార నుంచి పెన్నా వరకూ రాష్ట్రంలోని నదులను అను సంధా నిస్తే నీటి సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. దేశం లోనూ గంగా- కావేరి నదుల అనుసంధానం జరగాలన్నది తన బలమైన ఆకాంక్ష అని వ్యాఖ్యానించారు.

గతంలో వాజ్‌పేయి ప్రభుత్వంలో గంగా- కావేరీ నదుల అనుసంధాన సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిగాయన్నారు. అందుకే రాష్ట్రంలో నదులు అను సంధానం చేసి తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## ప్రాజెక్టులన్నీ మా హయాంలో కట్టినవే

2014-19 మధ్య సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్ల వ్యయం చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. గడచిన 20నెలల్లో రూ.20వేల కోట్లను ఈరంగానికి వెచ్చించినట్టు తెలిపారు. 738కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువను విస్తరించి కుప్పంలో పరమసముద్రం చెరువు వరకూ నీటిని తీసుకెళ్లామని వివరించా రు. మడకశిర వరకూ నీటిని తీసుకెళ్లి ఆ ప్రాంత వాసుల దాహార్తిని తీర్చామని తెలిపారు. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ టీడీపీ, కూటమి హయాంలో నిర్మించినవేనని సీఎం స్పష్టం చేశారు. ధవళేశ్వరం బ్యారేజీ కట్టిన కాటన్ దొరను ఇప్పటికీ గుర్తుంచుకుంటు న్నామని పేర్కొన్నారు.

## సీమకు ప్రాజెక్టులు తెచ్చింది ఎన్టీఆర్

ఆనాడు రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా లాంటి ప్రాజెక్టులు చేపట్టింది ఎన్టీఆర్ అని సీఎం స్పష్టం చేశారు. పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు నీరిచ్చి శ్రీశైలంలో 100 టీఎంసీలను రాయలసీమకు తరలించాం. అందుకే ఆ ప్రాంతం రతనాల సీమగా మారింది. వెలిగొండ పూర్తి చేసి మార్కాపురం, ప్రకాశంజిల్లా సహా వివిధ ప్రాంతాలకు న్యాయం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 30 ఏళ్లకు ముందు ఆప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని..ఇప్పుడు ఈఏడాది జూలైలోనే మొదటి దశ పూర్తిచేసి నీళ్లు ఇస్తామని వివరించారు. ప్రాజెక్టును పూర్తి చేయాలంటే ఇంకా రూ.2500 కోట్ల మేర వ్యయం చేయాల్సి ఉందని.. బుధవారమే రూ.456కోట్ల వ్యయంతో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేసినట్టు వివరించారు. వెలిగొండకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి క్రెడిట్ చోరీ చేసే ప్రయత్నం గత పాలకులు చేశారని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. కుప్పంలోనూ ట్యాంకర్లు తీసుకువచ్చి కాలువలో నీళ్లు పోశారని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపైనా గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని సీఎం ఆక్షేపించారు. రూ.2వేల కోట్లతో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ దశలవారీ గా పూర్తి చేస్తామని వివరించారు. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసి.. డయాఫ్రాం వాల్‌ను గోదాట్లో కలిపేశారని సీఎం వ్యాఖ్యానించారు. మళ్లీ ఆ ప్రాజెక్టును పరుగులు పెట్టించి పుష్కరాల కంటే ముందే పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామన్నారు. అలాగే చింతలపూడి ఎత్తిపోతలను పూర్తి చేసి ఏలూరు, కృష్ణా జిల్లాల్లోని ఎగువ భూము లకు నీరందేలా చర్యలు చేపడతామని వివరించారు.

## ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరు

రాష్ట్రంలోని అన్ని చిన్నా పెద్ద రిజర్వాయర్లలో 1312 టీఎంసీల మేర నిల్వ చేసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం 793 టీఎంసీల మేర నీటితో రిజర్వాయర్లు కళకళ లాడుతున్నాయి. అందుకే పంట సీజన్‌ను ముందుకు జరిపేలా మే 15నాటికే నారు మళ్లకు నీరు ఇచ్చేలా ప్రణాళిక చేస్తున్నామన్నారు. దీనికి అనుగుణంగా స్థానిక ప్రజాప్రతినిధులంతా రైతులను చైతన్యవంతులను చేయాలని స్పష్టం చేశారు.

16 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్‌తో దేశం లోనే అగ్రస్థానంలో ఏపీ ఉందని వివరించారు. నీటి నిర్వహణ నుంచి పొదుపుచేసే వరకూ వివిధ కార్య క్రమాలను రైతులతో కూడిన నీటి వినియోగదారుల సంఘాలకు అప్పగిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల పెంపునకు కూడా పటిష్టమైన చర్యలు చేపడుతున్నాం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సగటున 7.3మీటర్ల లోతున భూగర్భ జలాలు ఉన్నాయి. జల సంరక్షణా చర్యల కారణంగా సగటున 6 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయి. తద్వారా చాలా ప్రాంతాల్లో విద్యుత్ మోటార్ల ద్వారా విద్యుత్ వినియోగం కూడా తగ్గిందని.. రూ 91కోట్ల మేర విద్యుత్ కూడా ఆదా అయిందని వివరించారు. నదులు పారే చివరి రాష్ట్రంగా ఏపీకి ఉండే నీటి భద్రత మరే రాష్ట్రానికీ లేదన్నారు. భూమినే జలా శయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో 50శాతం గ్రీన్ కవర్ పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని.. తిరుమలలో 89 శాతం మేర పచ్చదనం ఉందని తెలిపారు.

## పోలవరం-నల్లమల సాగర్‌తో లాభమే

పోలవరం - నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని.. పొరుగు రాష్ట్రం దీనిపై అభ్యంతరాలను తెలియచేయాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి శాసనసభలో వ్యాఖ్యానించారు. గోదావరి నుంచి వృథాగా సముద్రంలోకి వెళ్లే వరద జలాలను మాత్రమే తరలించేలా ఈ ప్రాజెక్టు చేపట్టామని అన్నారు. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా.. దీనికి తాము ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుతో రెండు తెలుగు రాష్ట్రాలకూ మేలు జరుగుతుందన్నారు. గత పాలనలో గుండ్లకమ్మ గేట్లు కొట్టుకు పోతే వాటిని పెట్టేందుకు కూడా కాంట్రాక్టర్లు ముందుకు రాలే దని.. పోలవరం డయాఫ్రాం వాల్ కొట్టుకుపోయినా దానిని గుర్తించలేని పరిస్థితి సీఎం ఎద్దేవా చేశారు. తాను చేయని తప్పు కు అరెస్టు చేసిన తనను 53 రోజుల పాటు జైల్లో పెట్టారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకూ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతోనే పనిచేస్తున్నామని వివరించారు. నీటి భద్రతను ప్రతీఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. కొందరు రాజకీ యం కోసమే నీటి సమస్యలు తీసుకువస్తున్నారని వ్యాఖ్యానించా రు. ప్రతీ ఎకరాకు సాగునీరు, ప్రతీ ఇంటికీ సాగునీరు, పరిశ్ర మలకు నీరు ఇచ్చేలా సంకల్పంతో పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.

# కల్తీ నెయ్యిపై చర్చకు భయమెందుకు?

- వైసీపీ సభ్యులు ఎందుకు పారిపోతున్నారు
- మార్చి 4న మేము చర్చకు సిద్ధం..
- వాస్తవాలు ప్రజలకు చెప్పాలనేదే ఉద్దేశం
- మండలిలో ఆర్థిక మంత్రి పయ్యావుల

అమరావతి(చైతన్యరథం): కల్తీ నెయ్యిపై చర్చకు వైకాపా సభ్యులు ఎందుకు భయపడుతున్నారని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. కల్తీ నెయ్యి అంశంపై శాసన మండలిలో గురువారం గందరగోళం నెలకొంది. చర్చకు ప్రతిపక్షానికి ముందుగా అవకా శం ఇస్తామని మండలి చైర్మన్ మోషేనురాజు చెప్పారు. దీనికి పయ్యావుల స్పందిస్తూ స్టేట్‌మెంట్ ఇస్తామని మేము ముందే చెప్పాం..లఘు చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎంత సమయ మైనా చర్చకు అనుమతించండి. అర్ధరాత్రి వరకు చర్చ కొనసాగిం చినా మాకు ఇబ్బంది లేదు. వినేందుకు కూడా ఓపిక లేనప్పుడు ప్రశ్నలు ఎందుకు అడగాలి. కల్తీ నెయ్యిపై చర్చకు వైకాపా సభ్య లు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. సభ్యుల నినాదాల మధ్యే సభను శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు.

## మార్చి 4న లఘు చర్చకు సిద్ధం: పయ్యావుల

రాష్ట్ర శాసన మండలిలో మార్చి 4న తిరుపతి లడ్డు అంశంపై లఘు చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పయ్యావుల కేశవ్ వెల్లడించారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన



మీడియాతో మాట్లాడుతూ వైకాపా సభ్యులకు చర్చపై ఎలాంటి ఆసక్తి లేదు. చర్చ చేపట్టాలని శాసనసభకు ఎలాంటి నోటీసు ఇవ్వలేదు. ప్రభుత్వం ముందుకు వచ్చి వైకాపా సభ్యుల నోటీసుపై చర్చ చేపట్టింది. బీఏసీలో వైకాపా లేవనెత్తిన అంశాల పైనే చర్చ పెడతామని చెప్పాం. శాంతిభద్రతలు, వ్యవసాయం, నీటిపారుదల,తిరుమల లడ్డుపై చర్చకు సిద్ధమయ్యాం. శాసన సభలో ప్రతిపక్షం లేకపోయినా బీఏసీలో లేవ నెత్తిన అంశాలపై చర్చించాం. తిరుమల లడ్డూ అం శంపై వాస్తవాలు ప్రజలకు చెప్పాలనేది మా ఉద్దేశం. లడ్డూ అంశంపై స్వల్పకాలిక చర్చకు అవకాశం ఇవ్వాలని దూళిపాళ్ల లేఖ రాశారు. ప్రతిపక్షం లేక పోయినా సంప్రదాయాలను కచ్చితంగా పాటిస్తున్నాం. తిరుమల లడ్డూ అంశంపై వైకాపా ఎలాంటి నోటీసు ఇవ్వలేదు.వైకాపా సభ్యులకు అల్లరి కావాలి.. అందుకే సభలో చర్చ జరగలేదని దుష్ప్రచారం చేస్తున్నారు" అని మీడియా పాయింట్ వద్ద మంత్రి పయ్యావుల తెలిపారు. ప్రభుత్వం ముందుకు వచ్చి స్టేట్‌మెంట్ ఇస్తున్నామని చెప్పినా..వారు ఎందుకు పారిపోతున్నా రని దెప్పిపొడిచారు. వైసీపీ వాకౌట్.. టాకౌట్ పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు.

# బాధితులకు వైద్యం..

# బాధ్యులపై చర్యలు



- జిల్లా కలెక్టర్లు, అధికారులు తనిఖీలు చేపట్టాలి
- ఘటన జరిగాక కాదు..ముందే మేల్కోనాలి
- ప్రజల్లో ఉంటేనే కదా సమస్యలు తెలుస్తాయి
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు
- అతిసార, కల్తీ పాల ఘటనలపై సమీక్ష

అమరావతి(చైతన్యరథం): శ్రీకాకుళం పట్టణంలో నీటి కలుషి తం కారణంగా ప్రబలిన డయేరియా, రాజమండ్రిలో కల్తీ పాల కారణంగా పలువురు చనిపోయిన ఘటనలపై సీఎం చంద్రబాబు గురువారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో సమీక్షించారు. మున్సిప ల్, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. రెండు ఘటనల్లో బాధితులకు అందుతున్న వైద్య సాయంపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రజల ప్రాణాలు పోవడానికి కారణమె న ఘటనల్లో బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశించారు. రెండు ఘటనలకు దారి తీసిన పరిస్థితులపై కారణాలను విశ్లేషించాలని సూచించారు. ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాల న్నారు. ఘటన జరిగాక స్పందించడం వల్ల పెద్దగా ఉపయోగం ఉండదని, ముందస్తు పర్యవేక్షణ, అప్రమత్తత ద్వారా ఈ తరహా ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల్లోని జిల్లా స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడితే నివారించవచ్చని సూచించారు. ప్రతి ప్రభుత్వ విభాగంలో కింది స్థాయి యంత్రాంగాన్ని యాక్టివేట్ చేసేందుకు, ఆయా విభా గాల్లో పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రతి అధికారి క్షేత్ర స్థాయి లో పర్యటించాలని ఆదేశించారు. ఒక్కో సందర్భంలో ఒక్కో శాఖపై ఆకస్మిక తనిఖీకి వెళ్లడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. కిందిస్థాయి అధికారులతో పాటు సంబంధిత శాఖల్లో జవాబు దారీ తనం పెరుగుతుందని.. అప్పుడు ఇలాంటి ఘటనలు నివారించవచ్చని స్పష్టం చేశారు. కలెక్టర్లు అంటే నిత్యం ప్రజల్లో ఉండాలని...అప్పుడే అనుకున్న మార్పు రాష్ట్ర స్థాయిలో చూపించ గలమని పేర్కొన్నారు. శ్రీకాకుళంలో తాగునీరు కలుషితం అయిన ఘటనలో ముందస్తు పర్యవేక్షణ, తనిఖీలు జరిగి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని అభిప్రాయపడ్డారు.

### జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులు వివరించిన కలెక్టర్లు

సీఎంతో సమీక్ష సందర్భంగా శ్రీకాకుళం జిల్లా, తూర్పు గోదావ రి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ శాఖ అధికారులు రెండు ఘటనల్లోని ప్రస్తుత పరిస్థితులను వివరించా రు. డయేరియా ఘటనపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకూ 129 డయేరియా కేసులు నమోదు అయ్యాయి. ప్రస్తుతం 107 మందికి వివిధ ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నాం. ఆరోగ్యం మెరుగువ్వటంతో 20 మందిని ఆస్పత్రుల నుంచి డిశ్చార్జి అయ్యారు. డయేరియా పరిస్థితిని ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. పైపుల ద్వారా జరుగుతున్న నీటి సరఫరాను నిలుపుదల చేసి ట్యాంకర్ల ద్వారా అందిస్తున్నాం. నాలుగు ఇంజనీరింగ్ బృందాలు వివిధ ప్రాంతాల్లో 40 లీకులను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. 150 మంది సిబ్బంది, 7 జేసీబీలు, 2 బాబ్ కాట్ యంత్రాలు, 10 ట్రాక్టర్ల సాయంతో పారిశుధ్య నిర్వహణ చేపట్టాం. ఇవాళ రాత్రిలోగా విశాఖ నుంచి మొబైల్ టెస్టింగ్ ల్యాబ్‌ను శ్రీకాకుళానికి తరలిస్తున్నాం. ప్రభావిత ప్రాంతాల్లో 24 గంటలూ అందుబాటులో ఉండేలా మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నాం. పారామెడిక్స్‌ను అందుబాటులో ఉంచాం. రిమ్స్, కిమ్స్, శ్రీకాకుళం జెమ్స్‌లో ప్రత్యే క వార్డుల ద్వారా డయేరియా రోగులకు చికిత్స అందిస్తున్నాం. నెఫ్రాలజీ నిపుణులు, ఇతర వైద్య నిపుణులను కూడా ఈ ఆస్పత్రు ల్లో అందుబాటులో ఉంచాం. డయేరియా వ్యాప్తికి కారణం ఏమిట న్న దానిపై విచారణ చేస్తున్నాం. డోర్ టూ డోర్ సర్వే చేసి శానిటేషన్ కిట్‌ను అందజేస్తున్నాం. స్థానికులు వాటర్ ట్యాంకులు క్లీన్ చేయకపోవడం, పైప్ లైన్ల డ్రైన్లు క్రాస్ అవ్వడంతో పాటు వాటర్ ప్రెజర్ లేదని మోటార్లు పెట్టి నీటిని తీసుకోవడం వల్ల కలుషిత నీరు ఇళ్లకు చేరిందని తెలిపారు.

### మెరుగైన చికిత్సకు వైద్య నిపుణులు

కల్తీ పాల ఘటన, బాధితులకు అందుతున్న వైద్య సాయంపై సీఎంకు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వివరించారు. ఈ నెల 22 తేదీ జరిగిన కల్తీ పాల ఘటన వెలుగులోకి వచ్చింది. 20 మంది కల్తీ పాల కారణంగా అనారోగ్యం పాలయ్యారు. ఈ వ్యవహారంలో ఐదుగురు మృతిచెందారు. 15 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కల్తీ పాల సరఫరా జరిగిన చౌడేశ్వరీ నగర్, స్వరూప్ నగర్‌లో 9 వైద్య బృందాలను నియమించాం. 110 ఇళ్లను సందర్శించి 315 మంది నుంచి రక్త నమూనాలు కూడా సేకరించి విశ్లేషిస్తున్నాం. కల్తీ పాలను సేవించిన 957 మందిని ప్రతీ రోజూ పరీక్షిస్తున్నాం. ఈ ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం కూడా అందించాం.

ఈ ప్రాంతాల్లో ఎమర్జెన్సీ వైద్య బృందాలను కూడా అందుబాటులో ఉంచాం. ఈ ఘటనలో నిందితుడైన పాల సరఫరాదారు అడ్డాల గణేశ్వరరావుపై క్రిమినల్ కేసు నమోదు చేసి కస్టడీకి తీసుకుని విచారణ చేస్తున్నాం. అసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో 8 మంది పరిస్థితి ఇప్పటికీ క్రిటికల్‌గా ఉందని.. ఇతర ప్రాంతల నుంచి వైద్య పరికరాలు తెప్పించి నిపుణులైన డాక్టర్లను తీసుకొచ్చి వైద్యం అందిస్తున్నామని తెలిపారు. మిగిలిన వారి ప్రాణాలు కాపాడేందుకు అన్ని రకాలుగా ప్రయ త్నాలు చేస్తున్నామని వివరించారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు కూడా తనిఖీ చేస్తున్నారని అధికారులు వివరించారు. సమీక్షలో మంత్రులు నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, నిమ్మల రామనాయుడుతోపాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లా నుంచి ఆన్‌లైన్ విధానంలో రెండు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, శ్రీకాకుళం, రాజమండ్రి ఎమ్మెల్యేలతోపాటు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కూడా పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలపై క్యాబినెట్ సబ్‌కమిటీ భేటీ

- పాల్గొన్న ఎనిమిది మంది మంత్రులు
- ఐదు అంశాలపై సమావేశంలో చర్చ
- మహా కుంభమేళా తరహాలో ఏర్పాట్లు
- ఆరు జిల్లాలో నిర్వహణకు నిర్ణయం
- 373 ఘాట్లు ఏర్పాటు చేయాలని సూచనలు



అమరావతి(చైతన్యరథం): సచివాలయం 5వ బ్లాక్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో 2027 గోదావరి పుష్కరాలపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయింది. సమీక్షకు మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, కందుల దుర్గేష్, బి.సి.జనార్దన్‌రెడ్డి, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, నిమ్మల రామా నాయుడు, నారాయణ, ఉన్నతాధికారులు హాజరయ్యారు. 5 అంశాలపై భేటీలో సుదీర్ఘ చర్చ జరిగింది. గత భేటీలోని అంశా లు, గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఏవీ, జిల్లా కలెక్టర్లు, శాఖలు రూపొందించిన పీపీటీలు, మంత్రుల సలహాలు, సూచనలు తదిత ర అంశాలపై చర్చించారు. మహా కుంభమేళ తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహించాలని, 8-10 కోట్ల మంది పుష్కరాలకు వస్తారని అంచనా వేశారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరిగే గోదావరి పుష్కరాలు 6 జిల్లాలో ఘనంగా నిర్వహిం చాలని నిర్ణయించారు. 4516 మీటర్ల మేర 373 ఘాట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. గతంలో ఉన్న 234 ఘాట్ల సంఖ్య పెంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. పుష్కరాల ప్రధాన రోజు ల్లో(తొలి, వీకెండ్, అమావాస్య) దాదాపు కోటి మంది వస్తారని అంచనా.. పవిత్ర స్నానానికి 2.25 కోట్లు వస్తారని అంచనా వేశారు. భక్తుల సౌకర్యార్థం పిండ ప్రదానం ఘాట్లు, శానిటేషన్ ప్రక్రియ, రోడ్లు, వాటర్ తదితర విషయాల్లో పక్కా ప్రణాళిక ఉండాలని సూచించారు. సాధారణ ధరలకే టెంట్ సిటీలు, హోమ్ స్టేలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందుకు పర్యాటక మంత్రి కందుల దుర్గేష్‌తో చర్చించారు. ఈస్ట్ గోదావరిలో 102 ఘాట్లు, వెస్ట్ గోదావరి 40, కోనసీమ 175, ఏలూరు 36, కాకినాడ 5, పోలవరం జిల్లాలో 11 ఘాట్లు మొత్తంగా 369 ఘాట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. పుష్కరాలు జరిగే ప్రాంతాల్లో 4800 రూమ్‌లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. టూరిస్ట్‌ల వసతికి ఇబ్బంది కలగకుండా పక్కా ప్రణాళిక.. ఖాళీ ప్రదేశాలు, గ్రౌండ్లు, ఫంక్షన్ హాల్‌లు పరిశీలించాలని ఆదేశించారు. రద్దీ నియంత్రణకు ఏఐ టెక్నాలజీని వినియోగించాలని సూచించారు.

70 పిండ ప్రదాన ఘాట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇది తొలి సమా వేశం.. సీఎం చంద్రబాబుతో జరిగే సమావేశం నాటికి స్పష్టత రావాలని మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి సూచించారు. గతం కన్నా మెరుగ్గా గోదావరి పుష్కరాలని నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి జిల్లాకు ఒక బడ్జెట్ ప్రతిపాదన చేయాలని నిర్ణయించారు. నెలకో దఫా మీటింగ్ నిర్వహించు కుంటే బాగుంటుందన్న అధికారులు తెలపగా సబ్ గ్రూప్స్ ఏర్పాటు చేయాలని మంత్రులు సూచించారు.



కుటుంబాల అనుబంధం..

# ఆత్మీయ సమ్మేళనం

- కర్నూలు, నరసరావుపేట పార్లమెంటు
- ప్రజాప్రతినిధులకు లోకేష్ విందు





అమరావతి(చైతన్యరథం): ప్రజాప్రతినిధుల మధ్య బంధం.. వారి కుటుంబాల మధ్య కూడా అనుబంధంగా ఏర్పడటానికి ఆత్మీయ సమ్మేళనం వేదికైంది. కర్నూలు, నరసరావుపేట పార్లమెంటు కూటమి ప్రజాప్రతినిధులు, కుటుంబసభ్యులకు గురువారం ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ విందు ఏర్పాటు చేశారు. ఆత్మీయ కలయిక ఫ్యామిలీ గెట్ టుగెదర్‌ని తలపించింది. నేతల కుటుంబ సభ్యులు పరస్పరం పరిచయం చేసుకున్నారు. సరదా సంభాషణలతో ఆహ్లాదకర వాతావరణం లో గడిపారు. పొలిటికల్ లైఫ్ నుంచి కాస్త రిలీఫ్‌గా డిన్నర్ మీటింగ్ సాగింది. పిల్లలు ఏం చేస్తున్నారు? ఎక్కడ సెటిల్ అయ్యారంటూ లోకేష్ అడిగి తెలుసుకున్నారు. 25 ఏళ్లకు అబ్బాయిలకు పెళ్లి చేయాలని, తనకు 24 ఏళ్లకే పెళ్లయిందని లోకేష్ చెప్పారు. 25 ఏళ్లకు పెళ్లి చేసుకోవాలని దేవాన్ష్‌ను కూడా ఇప్పటినుంచే ట్యూన్ చేస్తున్నానని సరదాగా అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం నేతలు తనకు ఇచ్చిన దరఖాస్తుల్లో ఎన్ని పరిష్కారం అయ్యాయి? పరిశీలనలో ఏం ఉన్నాయి? ఏవి కాలేదు అనేవి తెలియజేసే నివే దికను ఆయా నేతలకు అందజేశారు. మహిళామణులకు మంగళ గిరి పట్టుచీరలు పెట్టారు. విందు ముగిశాక గేటు వరకూ వెళ్లి అందరికీ ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు మంత్రి టీజీ భరత్ (కర్నూలు), పి.వి.పార్థసారథి (ఆదోని), కేఈ శ్యాంబాబు(పత్తికొండ), బొగ్గుల దస్తగిరి (కోడుమూరు), బి.వి.జయనాగేశ్వరరెడ్డి (ఎమ్మిగనూరు),ఎమ్మెల్సీ బీటీ నాయుడు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు చీఫ్ విప్ జీవీ ఆంజ నేయులు (వినుకొండ), భాష్యం ప్రవీణ్ (పెదకూరపాడు), పత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట), చదలవాడ అరవింద్‌బాబు (నరసరావుపేట), కన్నా లక్ష్మీనారాయణ (సత్తెనపల్లి), యరపతినేని శ్రీనివాసరావు (గురజాల), జూలకంటి బ్రహ్మారెడ్డి (మాచర్ల), ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ కుటుంబసభ్యులతో హాజరయ్యారు.





















# రాయలసీమ ద్రోహి జగనే..

- ఎత్తిపోతలపై వైసీపీ దుష్ప్రచారం
- ఆగిపోవడానికి జగన్‌రెడ్డే కారణం
- లిఫ్ట్ పేరు చెప్పి చుక్క నీరూ ఇవ్వలేదు
- జేబులు నింపుకోవడానికే పనులు చేశారు
- సీమ ప్రాజెక్టులకు బడ్జెట్లో రూ.14 వేల కోట్లు
- మండలిలో మంత్రి నిమ్మల రామానాయుడు
- ఆధారాలు, తేదీలతో సమగ్ర వివరణ
- ఎదురు ప్రశ్నలతో వైసీపీ సభ్యులకు కౌంటర్

అమరావతి(చైతన్యరథం): రాయలసీమ ఎత్తిపోతల పథకం మధ్యలో ఆగిపోవడానికి ముమ్మాటికీ జగన్‌రెడ్డే కారణమని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. ఈ ఎత్తిపోతల పథకం వెనుకున్న ఆంతర్యాన్ని ఎండగట్టారు. తేదీలు, జీవో నెంబర్లు, ఎన్జీటీ ఉత్తర్వులు సహా చూపించి నిజాలు నిగ్గు తేల్చారు. గురువారం శాసనమండలిలో వైకాపా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి రామానాయుడు సుదీర్ఘ సమాధానం ఇచ్చారు. సీమ ఎత్తిపోతల పథకాన్ని నాటి సీఎం జగన్ సీమ ప్రజల కోసం కాకుండా స్వీయ ప్రయోజనాల కోసం రూపకల్పన చేసి అవసర మైన అనుమతులు లేకుండా వడివడిగా ప్రారంభించినట్టు చెప్పా రు. రాయలసీమ లిఫ్ట్ పేరుచెప్పి గుంతలు, మట్టి వంటి పనులు చేసి ఐదేళ్లలో ఒక్క చుక్క నీరు కూడా తీసుకురాలేదు. గాలేరు-నగరికి హంద్రీనీవా లింక్ పేరు చెప్పి పైపులు తెచ్చి ప్రాజెక్టు సైట్ లో పెట్టారు..తరువాత మట్టి పనులు చేసి రూ.900 కోట్ల బిల్లులు చేసుకున్నారు. ఇక్కడ కూడా ఒక్క చుక్కనీరు ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. ఆవులపల్లి, బుదివేడు, నేతిగుంటపల్లి రిజర్వాయర్ల పేరు చెప్పి మట్టి పనులు చేశారు. ఈ పనులకు పర్యావరణ అనుమతులు లేకపోవడంతో రూ.100 కోట్ల జరిమానా విధించిం ది. ఇలా కేవలం జేబులు నింపుకోవడానికే చేసిన పనులు తప్ప, రాయలసీమపై



ప్రేమతో కాదని తేల్చి చెప్పారు. రాయలసీమకు ద్రోహం చేసింది ఎవరో ప్రజలే తేల్చి చెబుతున్నారని స్పష్టం చేశారు. పోతిరెడ్డిపాడు నుంచి ఈ ఏడాది 203 టీఎంసీల నీటిని తీసుకుని రాయలసీమకు తరలించాం. రాయలసీమకు ఎంతో కీలకమైన గోరకల్లు రిజర్వాయర్ ప్రమాదంలో ఉంటే, కడప జిల్లా కు, పులివెందులకు నీళ్లు రావని తెలిసినా కూడా మరమ్మతులకు రూ.60 కోట్ల నిధులు కావాలని అధికారులు కోరినా గత ముఖ్య మంత్రి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు.

### బురద చల్లాలని అనుకోవటం మీ అవివేకం

పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ఆధారంగా ముఖ్యమంత్రి చంద్రబాబుపై బురద చల్లాలని అనుకోవటం మీ అవివేకమని ఖండించారు. ఆ మాటకొస్తే అప్పటి టీఆర్ఎస్ మంత్రి హరీష్‌రావు, అప్పటి ముఖ్యమంత్రి జగన్‌తో మాట్లాడి మేమే సీమ ఎత్తిపోతల పథకం ఆపించామని చెప్పారు. నీళ్ల కావా లా, రాజకీయ ప్రయోజనాలు కావాలా అని అడిగితే నాడు జగన్‌రె డ్డి నీళ్లకు, నీళ్లు వదిలేశారని వార్తలు వచ్చాయని చెప్పారు. దీనికి మీరేం సమాధానం చెబుతారని వైసీపీ సభ్యులను నిలదీశారు. పొరుగు రాష్ట్ర నేతలు వారి రాజకీయ లబ్ధి కోసం ఏవేవో అంటా రు.. మాట్లాడుతారు. కానీ ఇక్కడున్న మీరు వాస్తవాలు ఆధారంగా మాట్లాడాలి కదా ప్రశ్నించారు.

### ఎన్జీటీ ఉత్తర్వులు ఇచ్చిన సంగతి వాస్తవం కాదా?

అసలు సీమ ఎత్తిపోతల పథకం ఎందుకు ఆగింది, ఎవరి హయాంలో ఆగింది? తెలిసే మాట్లాడుతున్నారా అంటూ సూటిగా ప్రశ్నించారు. 2020 ఫిబ్రవరి 20న అధికారంలో ఉన్నది. జగన్‌రె డ్డా, చంద్రబాబా అని ప్రశ్నించారు. అదే ఏడాది అక్టోబర్ 29న ఈ ప్రాజెక్టుకి అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టవద్దని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఉత్తర్వులు ఇచ్చిన సంగతి వాస్తవమా? కాదా? అంటూ ఆ ఉత్తర్వులు ప్రతుల్ని చూపించారు. అయినా వైకాపా ప్రభుత్వం స్వార్థ చింతనతో ఎన్జీటీ ఉత్తర్వులను ఉల్లంఘిం చి పనులు ప్రారంభించిందన్నారు. దీంతో 2021 జూలై 7వ తేదీన ఎన్జీటీ స్పందించి డీపీఆర్‌కి విరుద్ధంగా జరిగిన అన్ని పనులను నిలిపివేయమని స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చిన సంగతి శాసన మం డలి దృష్టికి తీసుకువచ్చారు.

### అధికారంలో ఉంది మీరే.. నిద్రపోయారా?

అప్పుడు వైకాపా ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా, మరి నిద్రపోయారా అంటూ నిలదీశారు. చేసిన తప్పు సరిదిద్దుకోవటా నికి రాయలసీమ ఎత్తిపోతల పథకం ఉద్దేశం సాగునీటికి కాదు, కేవలం తాగునీటి కోసం మాత్రమే అని 2023 ఆగస్టు 11వ తేదీన 364 జీవో ద్వారా అఫిడవిట్ ఇచ్చి లిఖితపూర్వక అబద్ధం ఆడింది మీరు కదా అని రామానాయుడు వాస్తవాలను సభ ముందు ఉంచారు.

ఆ తదనంతరం 2024 మార్చి 22వ తేదీ తమ ఉత్తర్వులు కాదని పనులు చేపట్టినందుకు ఎన్జీటీ 2.65 కోట్లు జరిమానా విధించిందని చెప్పారు. అప్పుడు ఉన్నది వైకాపా ప్రభుత్వమే కదా..చంద్రబాబుకు ఏ రకంగా ఈ ప్రాజెక్టు సంబం ధం ఉంది? అని ధ్వజమెత్తారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం 2020లో మొదలెట్టి ఆ తరువాత నాలుగేళ్లపాటు అధికారంలో ఉండి కూడా పూర్తి చేయలేని చేతకాని ప్రభుత్వం, చేతకాని ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి కాదా అంటూ ధ్వజమెత్తారు. కాబట్టి రాయల సీమ ద్రోహి జగనే అంటూ స్పష్టం చేశారు. 2014 -19 మధ్య అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రాయలసీమ జల వనరులకు గాను బడ్జెట్లో రూ.14 వేల కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే 2019- 24 మధ్య వైకాపా ప్రభుత్వం కేవలం రూ.2000 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని ధ్వజమెత్తారు.

### సీమ ప్రాజెక్టులు కళకళ

రాయలసీమలోని 17 లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులను కంటిన్యూ చేస్తున్నామని, రూ.3,850 కోట్ల వ్యయంతో హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలని 730 కిలోమీటర్లు తీసుకెళ్లి శివారు భూములను సైతం సస్యశ్యామలం చేస్తున్నామని వివరించారు. నేడు సీమలోని జలాశయాలన్నీ నిండుకుండల్లా జలకళతో చూడముచ్చటగా ఉన్నా యన్నారు. నాటి కృష్ణదేవరాయల కాలంలో తటాకాలన్నీ ఏ మాదిరిగా ఉన్నాయో నేడు చంద్రబాబు హయాంలో కూడా రిజర్వాయర్లన్నీ అదే మాదిరిగా ఉన్నాయని పేర్కొన్నారు.

# 7926 గ్రామాల్లో రీ సర్వే పూర్తి

- మరో 2998 గ్రామాల్లో కొనసాగుతున్న ప్రక్రియ
- ఆలస్యమైనా..తప్పులకు ఆస్కారం లేకుండా నిర్వహణ
- ఇప్పటివరకు 19 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు
- గత ప్రభుత్వంలో రూ.660 కోట్ల ప్రజాధనం వృథా
- శాసనసభలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి(చైతన్యరథం): శాసనసభలో గురువారం టీడీపీ ఎమ్మెల్యేలు రీ సర్వేపై అడిగిన ప్రశ్నకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానమిచ్చా రు. గత ప్రభుత్వంలో తొందరపాటు కారణంగా తప్పుల తడక గా రీ సర్వే సాగిందని అన్నారు. రీ సర్వే 1.0పై గ్రామ సభలు నిర్వహిస్తే 2.79 లక్షల ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. వీటిల్లో విస్తీర్ణం తేడాలకు సంబంధించి ఇప్పటికే 98 శాతం సమస్యల ను పరిష్కరించామని చెప్పారు. దాదాపు 7.5 లక్షల జాయింట్ జాయింట్ ఎల్పీఎమ్‌ల సమస్యలు వచ్చాయని, వాటిల్లో 2.98 లక్షలు పరిష్కరించామన్నారు. మిగిలిన వాటిని మార్చి నెలాఖరు లోపు పరిష్కరిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం రీసర్వే 1.0 లో ప్రభుత్వ భూముల



రీసర్వేకు మాత్రమే రోవర్స్‌ను ఉపయోగిం చిందని, ప్రైవేట్ భూముల రీసర్వేలో రోవర్లను ఉపయోగించ కుండా కేవలం డ్రోన్ల ద్వారా తీసిన డిజిటల్ ఇమేజస్ (ఓఆర్ఐ) ల ఆధారంగా మాత్రమే రీ సర్వే చేసిందని, దీంతో చాలా చోట్ల ప్రయివేట్ భూముల విస్తీర్ణంలో తేడాలు వచ్చాయని తెలిపారు. దీనికి తోడు రీసర్వేలో భాగంగా గ్రౌండ్ ట్రూటింగ్(భూమిపై సర్వే) నిర్వహించే ముందు, నిర్వహించిన తర్వాత భూ యజమా నులకు సరైన సమాచారం ఇవ్వలేదన్నారు. రీసర్వే కాలం మొత్తాన్ని కేవలం 90 రోజుల్లోనే పూర్తి చేశారని, దీంతో సరైన ప్రమాణాలు పాటించకుండా హడావిడిగా రీసర్వే చేశారని తెలిపారు. రీసర్వే చేసే సమయంలో భూ యజమానులు లేకపోవడం, వారి భూమి హద్దులు స్పష్టంగా చెప్పేవారు లేక పోవడంతో అధిక సంఖ్యలో జాయింట్ ఎల్పీఎం (శ్రీఖఅస జూఖతీఎవశ్రీ ఖుజూం) లు ఏర్పడ్డాయన్నారు. రీసర్వే పూర్తయిన ప్పటికీ జాయింట్ ఎల్పీఎం కారణంగా రైతులు ప్రభుత్వం నుంచి పొందాల్సిన రుణాలు, రాయితీలను పొందలేకపోయారు. దీంతో రీసర్వే 1.0 పట్ల రైతులు ఆందోళన చెందిన విషయాన్ని గుర్తుచేశారు.

### జగన్‌రెడ్డి ప్రచార పిచ్చితో ప్రజాధనం దుర్వినియోగం

తన ప్రచార పిచ్చి కోసం జగన్‌రెడ్డి రీసర్వేలో భూముల సరిహద్దు రాళ్లపై తన పేరు, బొమ్మను ముద్రించుకున్నారని, దీనివల్ల రూ.660 కోట్ల ప్రజాధనాన్ని మట్టిపాలు చేశారని మండిపడ్డారు. దాదాపు 77,98,516 సర్వే రాళ్లను సేకరించి ఒక్కొరాయికి దాదాపు 846 రూపాయలు ఖర్చు చేశారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం రీ సర్వే 2.0ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 19 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాల పంపణీ చేశామని, రీ సర్వే పూర్తయిన వరకు మరో 14 లక్షల పాస్ పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. కొత్త పాస్ పుస్తకంపై రాజముద్రతో పాటు డైనమిక్ క్యూర్ కోడ్‌ను ముద్రించినట్లు చెప్పారు. మొత్తం 15 రకాల రక్షణ అంశాలను పాస్ పుస్తకాల్లో చేర్చినట్లు చెప్పారు. రీ సర్వే చేసిన గ్రామాల్లో తప్పులు సరిదిద్దేందుకు, రీ సర్వే చేయబోయే గ్రామాల్లో పకడ్బందీగా నిర్వహించేందుకు ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపారు.

# స్వర్ణ గ్రామ, వార్డులకు ఆమోదం

- సచివాలయాల పేరు మారుస్తూ బిల్లు
- అసెంబ్లీలో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



అమరావతి(చైతన్యరథం): ఏపీ శాసనసభలో గ్రామ, వార్డు సచివాలయాల చట్ట సవరణ బిల్లుకు ఆమోదం లభించింది. ఈ బిల్లు ద్వారా రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయాలను ఇకపై స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా పిలుస్తారు. గురువారం మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపె ట్టారు. కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంతో పనిచేస్తోందని, ఈ విజన్‌కు అనుగుణంగా సచివాలయాల విధుల్లో మార్పులు చేశామని మంత్రి వివరించారు. అందుకు తగినట్లుగా సచివాలయాల పేర్లను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా మారుస్తూ చట్ట సవరణను ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనిపై ఈ ఏడాది జనవరిలో గవర్నర్ గెజిట్ ద్వారా ఆర్డినెన్స్ జారీ చేశారని తెలిపిన మంత్రి..సచివాలయాలు చాలా చోట్ల అద్దె భవనాల్లో నడుస్తున్నా యని, ప్రభుత్వ భవనాలున్న చోటికి వాటిని మారుస్తున్నామని తెలిపారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బందికి పదోన్నతులు కల్పిస్తామని, అన్ని విభాగాల్లో సిబ్బందికి పదోన్నతులు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారిని గవర్నింగ్ బాడీగా నియమిం చామని పేర్కొన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు ఈ చట్ట సవరణ ఉపయో గపడుతుం దని తెలిపారు. స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డుల పేర్లు ప్రజలను మానసికంగా సిద్ధం చేస్తాయని చెకప్పారు. రాయలసీమలో ఉద్యా న పంటలు ఎక్కువగా ఉండటంతో అక్కడి సిబ్బందిలో హార్టికల్చర్ నిపుణులను నియమించవచ్చని సూచించారు. విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ సచివాలయ సిబ్బందికి గవర్నింగ్ బాడీ ఎవరనే విషయంలో స్పష్టత లేదని.. దీనిపై చట్ట సవరణ ద్వారా స్పష్టత ఇవ్వాలని కోరారు.

చైతన్యరథం

# అసైన్డ్ భూముల చట్ట సవరణకు ఆమోదం

- క్లీన్ ఎనర్జీ కంపెనీలకు లీజుతో కేటాయింపు
- ఏడాదికి రూ.31 వేలు..ప్రతి రెండేళ్లకు పెంపు
- 7.5 లక్షల మంది యువతకు ఉపాధి
- అసైనీలకు నికరమైన, అదనపు ఆదాయం
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధి, యువతకు ఉపాధి తో పాటు అసైనీదారులకు స్థిరమైన, అదనపు ఆదాయం కల్పించడం కోసం అసైన్డ్ భూముల చట్టానికి సవరణ తీసుకొస్తున్నట్టు రెవె న్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన చట్ట సవరణ ప్రతిపాదనను శాసన సభలో ప్రవేశ పెట్టగా సభ్యులు ఆమోదించారు. రాష్ట్రంలో పరిశ్ర మల ఏర్పాటుకు, విశాఖలో డేటా సెంటర్ల ఏర్పాటుకు పునరు త్పాదక విద్యుత్ పరిశ్రమల(గ్రీన్ ఎనర్జీ) ఏర్పాటు చాలా కీలక మన్నారు. దేశంలోనే మొదటిసారిగా అనకాపల్లిలో గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీని ప్రారంభించామని, అదేవిధంగా కాకినాడలో గ్రీన్ అమ్మోని యా ప్లాంటును కూడా ప్రారంభించామని చెప్పారు. పునరుత్పాదక విద్యుత్(క్లీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల ఏర్పాటుకు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ఈ పెట్టుబడులన్నీ గ్రౌండ్ అయితే దాదాపు 7.5 లక్షల మందికి ఉపాధి దొరుకుతుందని, దీంతో మొత్తం రాష్ట్ర ఆర్థికాభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలంటే కొన్ని చోట్ల అసైన్డ్ భూము లు అవసరమని, అందుకే లీజు ప్రాతిపదికన ఆ భూములు తీసు కునేందుకు చట్ట సవరణ చేస్తున్నట్లు చెప్పారు. 20 లక్షల మంది ఉపాధి కల్పించాలన్న కూటమి ప్రభుత్వ లక్ష్యం నేరవేరడంలో ఈ చట్ట సవరణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలపై ఉన్న విద్యుత్ ఛార్జీల భారాన్ని మరింత తగ్గించడానికి కూడా ఈ చట్ట సవరణ ఉపయోగపడుతుంది. ఇప్పటికే యూనిట్‌పై 13 పైసలు తగ్గించాం. భవిష్యత్తులో మరింత తగ్గిస్తామన్నారు. క్లీన్ ఎనర్జీ ఉత్పాదన ఎంత ఎక్కువ పెరిగితే విద్యుత్ ఉత్పత్తిపై పెట్టే ఖర్చు అంత తక్కువ అవుతుందన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా నెట్ జీరో కార్బన్ స్థాయికి చేరుకోవాలన్న లక్ష్య సాధనకు ఈ చట్ట సవరణ దోహద బడుతుందని తెలిపారు.

### సమ్మతితోనే భూములు లీజుకు తీసుకుంటాం

అసైనీదారుల పూర్తి సమ్మతితో వారి అంగీకరించిన తర్వాతే వారి వద్ద నుంచి భూములు లీజుకు తీసుకుంటామని తెలిపారు. ఈ భూములు లీజుకు ఇవ్వడం ద్వారా ఎకరానికి 31 వేల రూపాయల నికర ఆదాయం అసైనీదారులకు లభిస్తుందని, ఏడాదంతా వారి పోలంలో కష్టపడి పని చేసినా కచ్చితంగా ఆదాయం వస్తుం దో రాదో తెలియని పరిస్థితని, ఒకవేళ ఏదైనా కారణం రీత్యా పంట నష్టపోతే పెట్టుబడి నష్టమే కాకుండా వారి శ్రమ విలువ కూడా కొల్పొతారని పేర్కొన్నారు. అయితే వారి భూములను లీజుకు ఇవ్వడం ద్వారా లీజు ద్వారా నికరమైన ఆదాయం తో పాటు వారు ఏడాది పాటు శ్రమ చేసుకోవడం ద్వారా కూడా నికరమైన ఆదాయం లభిస్తుందన్నారు. మరోవైపు ప్రతి రెండేళ్ల ఒకసారి ఐదు శాతం లీజు పెంచడం జరుగుతుందన్నరు. అసైన్డ్ భూముల్లో చాలా చోట్ల బంజరు భూములు ఉన్నాయని, వీటిని లీజుకు ఇవ్వడం ద్వారా అసైనీలకు అదనపు ఆదాయం వస్తుందని తెలిపారు.

# త్వరలోనే విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ



- ఆర్డీఎస్ఎస్ పనులతో నాణ్యమైన విద్యుత్
- ఎనర్జీ అసిస్టెంట్ల సేవలు వినియోగించుకుంటాం
- తుఫాన్‌ను తట్టుకునేలా విశాఖ అండర్ గ్రౌండ్ కేబులింగ్
- శాసనమండలిలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి(చైతన్యరథం): విద్యుత్ శాఖలో సిబ్బందికొరతను భర్తీ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అనుమతితో త్వరలోనే నియామక ప్రక్రియ చేపడతా మని ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. గురువారం మండలిలో సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి సమాధానం చెప్పారు. క్షేత్ర స్థాయిలో నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సిబ్బంది అవసరం ఉందని మంత్రి తెలిపారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా, రీస్టోరేషన్ పనుల కోసం అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ వంటి వివిధ పద్ధతుల ద్వారా నియామక మైన 18,000 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తు న్నారని వెల్లడించారు. రెగ్యుల ర్ మెయింటినెన్స్, విద్యుత్ అంతరా యాలు తగ్గించడంతో పాటు ఓల్టేజ్ స్టెబిలిటీని పెంచడానికి ప్రయత్నిస్తున్నా మన్నారు.వినియోగదారులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించే లక్ష్యంతో విద్యుత్ శాఖ ముందుకు వెళ్తుందని మంత్రి స్పష్టం చేశారు.

### వార్డు ఎనర్జీ అసిస్టెంట్లకు శిక్షణ

రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉన్న 5,580 మంది స్వర్ణ వార్డు కార్యాలయ ఎనర్జీ అసిస్టెంట్‌లకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నామని పేర్కొ న్నారు. విశాఖపట్నంలోని సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చి వారి సేవలను వినియోగించేకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. స్వర్ణ వార్డు కార్యాల యాల ఎనర్జీ అసిస్టెంట్లు విద్యుత్ శాఖకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే 77 శాతం పైగా ఖాళీలు భర్తీ అయ్యే అవ కాశం ఉందని చెప్పారు. అదేవిధంగా ఏఈల నియామక ప్రక్రియ కూడా త్వరలోనే ప్రారం భిస్తామని ఆయన స్పష్టం చేశారు. లైన్‌మెన్‌ల నియామకం పైనా ప్రభుత్వం సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని సభ్యులకు వివరించారు. అదేవిధంగా క్షేత్రస్థాయి విద్యుత్ అవసరాలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అందుబాటులో ఉన్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించు కుంటున్నామని వివరించారు.

### రూ.8 వేల కోట్లతో ఆర్డీఎస్ఎస్ పనులు

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయం విద్యుత్ సరఫరా చేయడం కోసం రూ.8 వేల కోట్లతో ఆర్డీఎస్ఎస్ పను లు చేపట్టినట్టు పేర్కొన్నారు. ఫీడర్ లెవల్ బైఫర్కేషన్ ద్వారా అగ్రికల్చర్ ఫీడర్లను వేరు చేస్తున్నామని చెప్పారు. దీని ద్వారా గ్రామాల్లో ఎటువంటి అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫ రా జరుగుతుందన్నారు. ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయ్యా యని, వచ్చే ఏప్రిల్ నాటికి 100 శాతం పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా విశాఖపట్నం వంటి తుపాను ప్రభావిత ప్రాంతాల్లో నష్టం కల గకుండా అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. తుపానులు, వరదలు వచ్చినప్పుడు విద్యుత్ శాఖ ఉద్యోగులు ప్రాంతాలు, డిస్కంలతో సంబంధం లేకుండా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాలు వరద ప్రభావానికి గురైనప్పుడు ఉద్యోగులందరూ రాత్రి, పగలూ కష్టపడి 24 గంటల్లోనే ప్రజల కు విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ పనురుద్ధరణ చేపట్టినట్లు తెలిపారు.

# మీ ద్రోహం.. సీమ ప్రజలు మరువరు

- అప్పుడు లిఫ్ట్ నిలిపేసి.. ఇప్పుడు నాటకాలు దేనికి?
- ఒక్క సంతకంతో 102 ప్రాజెక్టుల పనులు రద్దు చేశాడు
- ఏం చేయలేదని వైసీపీ సభ్యులే మండలిలో ఒప్పుకున్నారు
- మీరు అన్యాయం చేస్తే.. చంద్రబాబు న్యాయం చేస్తున్నారు
- మహా యజ్ఞానికి రాక్షసుల్లా అడ్డుపడకండి
- మండలిలో మంత్రులు నిమ్మల, పయ్యావుల, అచ్చెన్న







అమరావతి(చైతన్యరథం): జగన్ హయాంలో రాయలసీమ లిఫ్ట్ పనులు ఆగిపోతే కూటమి ప్రభుత్వంపై వైసీపీ సభ్యులు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండలిలో మంత్రులు నిమ్మ ల, పయ్యావుల, అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. 2020లోనే ఎన్జీటీ క్లియర్‌గా రిపోర్ట్‌లో చెప్పింది.. మేమే ఆపింది..ఆ ఘనత మాదే అని మాజీ మంత్రి హరీష్‌రావు స్వయంగా ప్రకటించాడు. ఇంకా ఎందుకు వైసీపీ సభ్యులు ఈ డొంకతిరుగుడు వాదనలు చేస్తున్నా రు? రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను ఐదేళ్ల పాటు నిర్వీర్యం చేసి.. ప్రాజెక్టులు కొట్టుకుపోయి ప్రజల మరణానికి కారణమైన జగన్‌రెడ్డి రాయలసీమ ద్రోహి. ఐదేళ్ల పాలనలో రాయలసీమకు చేసింది శూన్యం. రూ.12లక్షల కోట్ల బడ్జెట్‌లో రాయల సీమకు ఖర్చు చేసింది 1 శాతం కూడా లేదని ఘాటుగా సమాధానమి చ్చారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌తో పాటు రాయలసీమ లిఫ్ట్‌కు సంబంధించి మంత్రి నిమ్మల రామానాయుడు సరైన సమా ధానం ఇచ్చారు. అయినా వైసీపీ సభ్యులు సభను తప్పుదారి పట్టిం చే విధంగా వ్యవహరించారు. దీనికి మంత్రులు ఘాటుగా సమాధా నమిచ్చారు. రాయలసీమలో ఇంకే ఇతర ప్రాజెక్టులు లేవా? వైసీపీ సభ్యులు కేవలం రాయలసీమ లిఫ్ట్ డ్రామా దేనికి ఆడుతున్నట్టు? అని ప్రశ్నించారు.

### చంద్రబాబు సమర్థతకు నిదర్శనం

హంద్రీనీవా పూర్తిచేసి 190రోజుల్లోనే 44 టీఎంసీల నీటిని రాయలసీమ ప్రాంతాలకు తరలించాం. ఇది రాయలసీమ కోసం కాదా? రాయలసీమ ప్రాజెక్టులు, చెరువుల్లో ప్రస్తుతం 366 టీఎంసీల నీటిని నీల్వ చేశాం. ఇది మా నాయకుడు చంద్రబాబు సమర్థతకు నిదర్శనం. కేవలం 22 టీఎంసీల రాయలసీమ లిఫ్ట్‌పై ఎందుకు ఇంత డ్రామా ఆడుతున్నారు. ఎన్జీటీ ఆదేశాల తో పనులు మీరు ఆపేసి.. దాన్ని మేం చేశామని బుకాయించడం సిగ్గుచేటు. రాయలసీమ లిఫ్ట్ పథకం 2020లో ఆగిపోతే జగన్ రెడ్డి నాలుగేళ్ల కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. రాయల సీమకు చెందిన ఏ ఒక్క ప్రాజెక్టుకు కనీసం నిధులు కేటాయించి పనులు పూర్తి చేయలేదు, హంద్రీనీవా పనులు వెడల్పు పేరుతో నిలిపివేశాడు. జీఓ 365 తెచ్చి 102 సాగునీటి ప్రాజెక్టుల పనులు రద్దుచేశాడు..గోరుకల్లు, గాలేరు నగరి, ఇలా అనేక ప్రాజెక్టులను పట్టిం చుకోలేదు. ఇవన్ని వైసీపీ సభ్యులకు ఎందుకు కనిపించడం లేదు.. రాయ లసీమకు ఐదేళ్ల పాటు ద్రోహం చేసి.. నేడు నీతులు మాట్లాడితే ఎలా? మీ హయాంలో నిలిచిపోయిన పనులను మాపై రుద్దే ప్రయత్నం చేయొద్దని హితవుపలికారు. మీ దరిద్రపు పాలనలో మీ అసమర్థ నాయకుడైన జగన్ చేతకా నితనం వల్లే రాయలసీమ లిఫ్ట్ ఆగి పోయింది.వైసీపీ ఐదేళ్ల పాలనలో రూ.2 వేల కోట్లు కూడా సక్రమంగా రాయల సీమ ప్రాజెక్టులకోసం ఖర్చు చేయలేదు. కూటమి ప్రభుత్వంలో రాయలసీమ సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తూ... 20 నెలల్లో రూ.8వేల కోట్లు ఇప్పటికే ఖర్చే చేశాం.మరో రూ.10,014కోట్లు తాజా గా బడ్జెట్‌లో పెట్టాం. మరో రూ.30వేల కోట్లతో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నాం. రాయలసీమను రతనాల సీమగా మార్చే ఒకయజ్ఞానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పూనుకు న్నారు. దానికి రాక్షసుల్లా వైసీపీ నాయ కులు అడ్డుపడరాదని హితవుపలికారు.

### సోము వీర్రాజుపై దాడికి యత్నం

శాసన మండలిలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భాజపా ఎమ్మెల్సీ సోము వీర్రాజు పైకి వైకాపా సభ్యులు ఇజ్రా యెల్, విక్రాంత్, రమేశ్ యాదవ్ దూసుకెళ్లారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం పూర్తయిన తర్వాత చర్చకు వైకాపా సభ్యులు పట్టుబట్టారు. మంత్రి సమాధానం పూర్తవడంతో తర్వాత ప్రశ్నకు మండలి చైర్మన్ అవకా శం కల్పించారు. దీంతో ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడేందుకు యత్నించారు. ఈ క్రమంలో ఆయన పైకి ఎమ్మెల్సీ ఇజ్రాయెల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన కొందరు సభ్యులు దూసుకెళ్లారు. తాము నిరసన తెలుపు తుంటే మైక్ ఎందుకు తీసుకున్నారంటూ వీర్రాజుపై దాడికి యత్నించారు. సోము వీర్రాజుకు మద్దతుగా మంత్రులు అనిత, గొట్టిపాటి రవికుమార్ వెళ్లి అడ్డుకు న్నారు. ఉద్రిక్త వాతావరణం మధ్య సభను మండలి చైర్మన్ మోషేనురాజు కాసేపు వాయిదా వేశారు.

# రాయలసీమ ద్రోహి జగనే



## 102 ప్రాజెక్టు పనులు రద్దు చేశాడు

రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే జగన్ రెడ్డి 2019లో అధికారంలోకి వచ్చిక ఏడాదిలోపే జీవో నెం.365 తెచ్చి ఈ 102 ప్రాజెక్టులకూ సంబంధించిన పనులను ప్రీ క్లోజ్ చేశాడు. రాయలసీమ రైతులకు ఎంతో ఉపయోగకరమైన ఈ పనులన్నీ రద్దు చేశాడు. ఐదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో కనీసం 2వేల కోట్లు కూడా రాయలసీమ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయాలని జగన్‌కు అనిపించలేదు. చంద్రబాబుకు పేరు వస్తుందని హంద్రీనీవా పనులను నిలిపివేశాడు. ముచ్చుమర్రి వద్ద 798 అడుగుల వద్ద నీటిని తీసుకునే వెసులుబాటు ఉన్నా చంద్రబాబుకు మంచిపేరు వస్తుందని... దాన్ని కాదని రూ.3,850 కోట్లతో రాయలసీమ లిఫ్ట్ పేరుతో మరో పథకాన్ని చేపట్టి... వెయ్యి కోట్ల మట్టి పనులు చేసుకున్నాడు. జగన్ పాలనలోనే 2020లో ఎన్జీటీ మొట్టికాయలు వేసి ఆ ప్రాజెక్టును నిలిపివేసింది.

కృష్ణా నదిలో మిగులు జలాలు కోరబోమని బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్‌కు వైఎస్సార్ లేఖ రాసి రాయలసీమ రైతుల గొంతు కోస్తే.. అప్పర్ భద్ర నిర్మిస్తున్నా జగన్ పట్టించుకోలేదు. కృష్ణా జలాల్లో 512 టీఎంసీల నీటిని కేసీఆర్‌తో ఒప్పించి సంతకం చేయించి చంద్రబాబు సాధిస్తే... సెక్షన్ 3పై చర్చించేలా జగన్ రెడ్డి ఎపెక్స్ కౌన్సిల్‌లో వాదనలు వినిపించకుండా రాయలసీమకు ద్రోహం చేశాడు. నేడు తెలంగాణ ప్రభుత్వం నీటి కేటాయింపులకు డిమాండ్ చేస్తోందంటే దానికి జగన్ నిర్లక్ష్యపు ధోరణే కారణం. జగన్ ఇసుక దోపిడీతో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 42 మంది ప్రాణాలు కోల్పోయారు. ఫించా డ్యామ్ దెబ్బతింది. అలగనూరు బ్యారేజీ జలాశయం గట్టు కిందికి కుంగి పోయింది. 2021 సెప్టెంబరు నుంచి నీటి విడుదల ఆపేశారు. గాలేరు-నగరి ప్రాజెక్టుకు కీలకమైన గోరుకల్లు జలాశయం నిర్వహణ పట్టించుకోలేదు. అవుకు జలాశయం నిర్వహణను గాలికొదిలేశారు. ప్రాజెక్టు మరమ్మతులకు నిధులు ఇవ్వకపోవడంతో తుంగభద్ర డ్యామ్ 19వ క్రస్ట్ గేట్ తెగిపోయి వేల క్యూసెక్కులు వృథాగా పోయాయి.



2017లో ముచ్చుమర్రి ద్వారా నీటిని విడుదల చేస్తున్న అప్పటి సీఎం చంద్రబాబు

> అయిదేళ్ల పాటు రాయలసీమను ఎడారిగా మార్చిన జగన్ రెడ్డి ప్రస్తుతం మొసలి కన్నీరు కారుస్తూ కపటప్రేమ ఒలకబోస్తున్నాడు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో తప్పుడు ప్రచారానికి దిగుతున్నాడు. రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి వైఖరి దొంగే దొంగా దొంగా అని అరిచినట్లుగా ఉంది.

## కూటమి ప్రభుత్వంలో జలకళ...

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి సీమ రైతులను రాజులు చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నవ్యాంధ్రలో సాగునీటి రంగానికి రూ.68వేల కోట్లు ఖర్చు చేశారు. అందులో కీలకంగా రూ.12,011 కోట్లను ఒక్క రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికే ఖర్చు చేశారు. దాదాపు 102 పనులకు టెండర్లు అప్పగించి... గాలేరు-నగరి, హంద్రీనీవా, తెలుగు గంగ, కేసీ కెనాల్, తుంగభద్ర ఎల్‌ఎల్సీ, హెచ్‌ఎల్సీ, వెలుగోడు రిజర్వాయర్, గోరుకల్లు, అలగనూరు, గండికోట రిజర్వాయర్, సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్, ఎస్‌ఆర్బీసీ, పుంగనూరు బ్రాంచ్ కెనాల్... ఇలా రాయలసీమకు సంబంధించిన అనేక ప్రాజెక్టులకు చెందిన 102 పనులను చంద్రబాబు హయాంలో ప్రారంభించారు.

### రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికే తొలి ప్రాధాన్యత

వెనకబడిన రాయలసీమ ప్రాంత సాగునీటి ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం 2024-25లో రూ.5,186 కోట్లు, 2025-26లో రూ.6,618 కోట్లు, 2026-27లో రూ.10,014 కోట్లు సీమ ప్రాజెక్టులకు కేటాయింపులు చేశారు. ఈ 18 నెలల్లో దాదాపు రూ.8వేల కోట్లు ఖర్చు చేశాం. తాజా బడ్జెట్‌లో రూ.18,224 కోట్లల్లో రూ.10,014 కోట్లు రాయలసీమ ప్రాజెక్టులకే కేటాయించారు. రికార్డ్ టైంలో హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేసి 40 టీఎంసీల నీటిని 190 రోజుల్లో తరలించారు. 738 కి.మీ. దూరంలో ఉన్న కుప్పానికి కృష్ణా జలాలను తరలించారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు ఖర్చు చేయబోతున్నారు. రాయలసీమను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు.

తుంగభద్ర క్రాష్ ప్రోగ్రామ్ లాగా పనులు చేసి కేవలం ఐదు రోజుల్లో గేట్లకు మరమ్మతులు చేయించారు. తద్వారా దాదాపు సుమారు 30 టీఎంసీల నీటిని కాపాడాగలిగాము. తుంగభద్ర క్రస్ట్ గేట్ల రిమోట్ కంట్రోల్ సిస్టమ్ పనులకు రూ.54.42 కోట్లు ఇచ్చాం. శ్రీశైలం, గోరుకల్లు, అలగనూరు వంటి ఇతర ప్రాజెక్టుల మరమ్మతులకు రూ.610 కోట్లు ఖర్చు చేసి పనులు చేయిస్తున్నాం.

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసి సీమ రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనులు చేస్తోందనేందుకు బడ్జెట్‌లో చేసిన కేటాయింపులే నిదర్శనం.

ప్రవీణ్ బోయ
ఎనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్




2025 ఆగస్టులో హంద్రీనీవా కాలువల ద్వారా కుప్పానికి కృష్ణా జలాలను విడుదల చేస్తున్న సీఎం చంద్రబాబు

1. GNSS దశ-II: ప్యాకేజీ-8 (బాలాజీ టన్నెల్ కి.మీ 240.000 - 254.000)
2. GNSS దశ-II: ప్యాకేజీ-10 (మల్లెమడుగు రిజర్వాయర్ & కైలాసగిరి కాలువ పనులు)
3. GNSS దశ-II: ప్యాకేజీ-12 (పద్మసాగర్, శ్రీనివాస సాగర్ రిజర్వాయర్లు & కాలువలు)
4. GNSS దశ-II: ప్యాకేజీ-13 & 13A (వేణుగోపాలసాగర్ రిజర్వాయర్ & పంపిణీ వ్యవస్థ)
5. HNSS దశ-II: ప్యాకేజీ-20 (ప్రధాన కాలువ కి.మీ 506.000-511.100)

# జగన్ జమానాలో...

# 102 ప్రాజెక్టు పనులు రద్దు



2020లో పుంగనూరు వద్ద ఒట్టిపోయిన హంద్రీ-నీవా కాలువ




6. HNSS దశ-II: ప్యాకేజీ-20A (ప్రధాన కాలువ పనులు)
7. HNSS దశ-II: ప్యాకేజీ-23 (అడవిపల్లి రిజర్వాయర్ & కాలువ పనులు)
8. HNSS దశ-II: ప్యాకేజీ-59A (పుంగనూర్ బ్రాంచ్ కాలువ & ఎస్ఎస్ ట్యాంకులు)
9. HNSS దశ-II: ప్యాకేజీ-60 (పుంగనూర్ బ్రాంచ్ కాలువ కి.మీ. 173 - 200)
10. HNSS దశ-II: ప్యాకేజీ-61 (పుంగనూర్ కాలువ కి.మీ 200-224.500)
11. HNSS దశ-II: ప్యాకేజీ-62 (పుంగనూర్ బ్రాంచ్ కాలువ కి.మీ 74 -114.677)
12. HNSS దశ-II: ప్యాకేజీ-65 (ఎల్లుట్ల డిస్ట్రిబ్యూటరీ కాలువ)
13. TGP: ప్యాకేజీ-10 (సత్యసాయి గంగా కాలువ లైనింగ్ & బ్రాంచ్ కెనాల్స్)
14. ప్యాకేజీ-1: తల్లకల్వ నది ఎడమ గట్టు అభివృద్ధి పనులు
15. ప్యాకేజీ-2: తల్లకల్వ నది కుడి గట్టు అభివృద్ధి పనులు
16. ప్యాకేజీ-SW1: స్వర్ణముఖి నది కుడివైపు వరద గట్టు నిర్మాణం
17. కొమ్మలేరు మీడియం డ్రెయిన్ పునరుద్ధరణ (ఆత్మకూర్)
18. GNSS దశ-II: ప్యాకేజీ-10A (కైలాసగిరి కెనాల్)
19. GNSS దశ-II: ప్యాకేజీ-11 (బాలాజీ రిజర్వాయర్ నిర్మాణం)
20. HNSS ప్యాకేజీ-23 & 23A (ప్రధాన కాలువ తవ్వకం)
21. HNSS ప్యాకేజీ-25 (చెర్లోపల్లి రిజర్వాయర్ & పుంగనూర్ కాలువ)
22. HNSS దశ-II: ప్యాకేజీ-25B (పుంగనూరు బ్రాంచ్ కాలువ తవ్వకం)
23. HNSS ప్యాకేజీ-26 (పుంగనూరు కాలువ కి.మీ.30-74)
24. HNSS ప్యాకేజీ-27 & 27A (ప్రధాన కాలువ కి.మీ. 77-100)
25. HNSS ప్యాకేజీ-28 & 28A (ప్రధాన కాలువ కి.మీ.100-114)
26. HNSS ప్యాకేజీ-29 (పత్తికొండ రిజర్వాయర్ & పంపిణీ వ్యవస్థ)
27. HNSS ప్యాకేజీ-1 (ముచ్చుమర్రి పంప్ హౌస్ & అప్రోచ్ ఛానల్)
28. HNSS దశ-I: ప్యాకేజీ-1 (ప్రధాన కాలువ విస్తరణ కి.మీ 78.670 వరకు)
29. HNSS దశ-I: ప్యాకేజీ-30 (ప్రధాన కాలువ పనులు కి.మీ.114-134)
30. HNSS దశ-I: ప్యాకేజీ-3 (జీడిపల్లి రిజర్వాయర్ వరకు కాలువ విస్తరణ)
31. HNSS దశ-II: ప్యాకేజీ-16 (టన్నెల్ నిర్మాణం కి.మీ. 421-426)
32. మడకశిర బ్రాంచ్ కెనాల్ పనులు (ప్యాకేజీ 55B, 56B)
33. TBP HLC ఆధునీకరణ (HLMC 1 నుంచి 6 వరకు)
34. గండికోట-CBR LI పథకం (ప్యాకేజీ LI-01, 02, 03)
35. HNSS దశ-I: ప్యాకేజీ-2 (ప్రధాన కాలువ విస్తరణ కి.మీ. 79-134)
36. HNSS దశ-I: ప్యాకేజీ-31 (ప్రధాన కాలువ కి.మీ.134-155)
37. HNSS దశ-I: ప్యాకేజీ-32 (AV=ప్రధాన కాలువ కి.మీ.155-176)
38. HNSS దశ-II: ప్యాకేజీ-1 (జీడిపల్లి రిజర్వాయర్ సమీప పనులు)
39. HNSS దశ-II: ప్యాకేజీ-2(బి) (ప్రధాన కాలువ కి.మీ.230-245)
40. HNSS దశ-II: ప్యాకేజీ-3(బి) (ప్రధాన కాలువ కి.మీ. 245-260)
41. HNSS దశ-II: ప్యాకేజీ-4 & 4(B) (ప్రధాన కాలువ కి.మీ. 260-280)
42. HNSS దశ-II: ప్యాకేజీ-5B (ప్రధాన కాలువ కి.మీ. 280-299)
43. HNSS దశ-II: ప్యాకేజీ-9బి (కాలువ పనులు కి.మీ. 340-342)
44. HNSS దశ-II: ప్యాకేజీ-10B (టన్నెల్ నిర్మాణం కి.మీ. 358-360)
45. HNSS దశ-II: ప్యాకేజీ-6 & 6(B) (లైనింగ్ & సొరంగం పనులు)
46. HNSS దశ-II: ప్యాకేజీ-12 (మారాల రిజర్వాయర్ నిర్మాణం)
47. HNSS దశ-II: ప్యాకేజీ-13 (ప్రధాన కాలువ కి.మీ. 380-400)
48. HNSS దశ-II: ప్యాకేజీ-13 (B) (కాలువ పనులు కి.మీ. 380-396)
49. HNSS దశ-II: ప్యాకేజీ-57 (మడకశిర బ్రాంచ్ కాలువ తవ్వకం)
50. HNSS దశ-II: ప్యాకేజీ-57(B) (మడకశిర కాలువ పనులు)
51. PABR-II (యాడికి సిస్టమ్): ప్యాకేజీ-32 (పెండేకల్లు రిజర్వాయర్)
52. పెరుమాళ్లచెరువు నుంచి నేరడిచెరువు వరకు లింక్ ఛానల్ పునరుద్ధరణ (ఐరాల మండలం, చిత్తూరు జిల్లా)
53. పాత దేశిరెడ్డిగుంట పునరుద్ధరణ (మన్నవరం గ్రామం, శ్రీకాళహస్తి మండలం)
54. ఉబ్బలమడుగు నదిపై రిజర్వాయర్ నిర్మాణం (బీఎన్ కండ్రిగ మండలం)
55. ఆదవరం గ్రామం వద్ద వాగుపై కొత్త ట్యాంక్ నిర్మాణం (కేవీబీ పురం మండలం)
56. బుగ్గ ఆనకట్ట ఉత్తర సరఫరా కాలువ మెరుగుదల, లైనింగ్ (నగరి మండలం)
57. అరణియార్ నదిపై కొత్త ట్యాంక్ నిర్మాణం (తిరువట్టం గ్రామం, నారాయణవరం మండలం)
58. బుగ్గవంకపై కొత్త ట్యాంక్ నిర్మాణం (ఎర్రంరాజుపల్లి, కార్వేటినగరం మండలం)
59. కొప్పెడు ట్యాంక్ కోసం అరణియార్ నదిపై డైవర్షన్ వీర్ నిర్మాణం (నింద్ర మండలం)
60. బుగ్గ అగ్రహారం వద్ద బుగ్గ ఆనకట్ట పునర్నిర్మాణం, మెరుగుదల (నగరి మండలం)
61. గంగమ్మ సిరస్సు వంకపై రిజర్వాయర్ నిర్మాణం (పలమనేరు పట్టణ తాగునీటి సరఫరా కోసం)
62. నిడమూరు కొత్తచెరువు నుంచి సెట్టిచెరువు వరకు లింక్ ఛానల్ తవ్వకం (కుప్పం మండలం)
63. PBC ఆధునీకరణ (ప్యాకేజీ 91, 92A, 93, 93A&B)
64. TGP ప్యాకేజీ-II: SPVB= ఎడమ & కుడి కాలువలు, పంపిణీ వ్యవస్థ
65. GNSS దశ-I: ప్యాకేజీ-II & II(A) (వామికొండసాగర్ & సర్వరాజసాగర్)
66. GNSS దశ-I: ప్యాకేజీ-24, 25, 26
67. GNSS దశ-I: ప్యాకేజీ-27 (గోరకల్లు-ఓక్ వరద కాలువ)
68. GNSS దశ-I: ప్యాకేజీ-30 (ఓక్ ట్విన్ టన్నెల్స్)
69. SRBC OC-50: శ్రీనరసింహరాయసాగర్ (GBR) ప్రాజెక్ట్
70. సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం (కర్నూలు జిల్లా)
71. SRBC-GNSS దశ-I: ప్యాకేజీ-25 (SRBC కాలువ వెడల్పు పనులు)
72. బుగ్గఅగ్రహారం బుగ్గ ఆనకట్ట పునర్నిర్మాణం (నగరి మండలం)
73. నిడమూరు కొత్తచెరువు నుంచి సెట్టిచెరువు వరకు లింక్ ఛానల్ (కుప్పం)
74. PBC ప్యాకేజీ-91: కాలువ తవ్వకం, లైనింగ్ & మరమ్మతులు
75. PBC ఆధునీకరణ: ప్యాకేజీ నెం.92A
76. PBC ఆధునీకరణ: ప్యాకేజీ నెం.93
77. PBC ఆధునీకరణ: ప్యాకేజీ నెం.93 A & B
78. GNSS ప్యాకేజీ-6: కాలువ తవ్వకం (కి.మీ. 161.250-203.850)
79. GNSS దశ-I: ప్యాకేజీ-II (వామికొండ & సర్వరాజ సాగర్ గట్లు)
80. GNSS దశ-I: ప్యాకేజీ-II (A) (రిజర్వాయర్ లీడింగ్ ఛానల్స్)
81. GNSS దశ-I: ప్యాకేజీ-24
82. GNSS దశ-I: ప్యాకేజీ-25
83. GNSS దశ-I: ప్యాకేజీ-26
84. GNSS దశ-I: ప్యాకేజీ-27 (GB= హెడ్ రెగ్యులేటర్ & వరద కాలువ)
85. GNSS దశ-I: ప్యాకేజీ-30 (ఓక్ ట్విన్ టన్నెల్స్-EPC)
86. SRBC OC-50: శ్రీనరసింహరాయసాగర్ (GBR) ప్రాజెక్ట్
87. వెలుగోడు నుంచి సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అమలు
88. SRBC-GNSS దశ-I: ప్యాకేజీ-25 (అదనపు క్రాస్ రెగ్యులేటర్ & వెడల్పు)
89. పాతదేశిరెడ్డిగుంట పునరుద్ధరణ (మన్నవరం, శ్రీకాళహస్తి)
90. ఆదవరం గ్రామం దగ్గర వాగుపై కొత్త ట్యాంక్ నిర్మాణం (కేవీబీ పురం)
91. బుగ్గ ఆనకట్ట నుంచి ఉత్తర సరఫరా ఛానెల్ మెరుగుదల (నగరి)
92. అరణియార్ నదిపై కొత్త ట్యాంక్ నిర్మాణం (నారాయణవరం)
93. బుగ్గవంకపై కొత్త ట్యాంక్ ఏర్పాటు (ఎర్రంరాజుపల్లి, కార్వేటినగరం)
94. బుగ్గఅగ్రహారం బుగ్గ ఆనకట్ట పునర్నిర్మాణం (నగరి మండలం)
95. కొమరాడ మండలం వంకబడిగెడ్డ మీదుగా ఎంఐ ట్యాంక్ నిర్మాణం
96. పలమనేరు పట్టణ తాగునీటి కోసం గంగమ్మసిరస్సు వంక రిజర్వాయర్
97. కుప్పం నిడమూరు కొత్తచెరువు నుంచి సెట్టిచెరువు వరకు లింక్ ఛానల్
98. HNSS ప్యాకేజీ-25B (రోడ్డు పని): మునిగిపోయిన R&B రోడ్డుకు బదులుగా మళ్లింపు రహదారి ఏర్పాటు (అనంతపురం)
99. మడకశిర బ్రాంచ్ కాలువ తవ్వకం (ప్యాకేజీ 55B, 56B)
100. TGP ప్యాకేజీ-III: SPVB= ఎడమ కాలువ (కి.మీ. 0-58.625) కుడి కాలువ (కి.మీ. 0-45.500) పనులు
101. గండికోట-CB= ఎత్తిపోతల పథకం (LI-01, 02)
102. గండికోట-CB= ఎత్తిపోతల పథకం (L03)



# లెజిస్లేచర్ స్పోర్ట్స్ మీట్‌లో
# సత్తా చాటిన ప్రజాప్రతినిధులు

విజయవాడ (చైతన్యరథం): నిత్యం ఉరుకుల పరుగుల జీవితంలో తలమునకలై ఉండే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆటవిడుపుతో సంతోషంగా గడిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెజిస్లేచర్ స్పోర్ట్స్-2026లో భాగంగా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, దండమూడి రాజగోపాలరావు స్టేడియాల్లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఆధ్వర్యంలో మూడు రోజులు జరిగిన క్రీడా పోటీలు గురువారం ముగిసాయి. 14 క్రీడాంశాల్లో ప్రజాప్రతినిధులు నువ్వా నేనా అన్నరీతిలో పోటీపడ్డారు. ఎంతో ఆసక్తికరంగా, ఉత్కంఠభరితంగా సాగిన పోటీలను స్థానిక ప్రజలు తిలకించారు.





సభలోనూ.. ఆటలోనూ..





# తగ్గేదేలే!















## సోలార్ పవర్ యూనిట్లు పెడితే

# ఎకరా లీజు రూ.30వేలకు తగ్గకుండా చూడాలి

- **ఆ లబ్ధి కూడా ప్రభుత్వం భూములు అసైన్డ్ చేసిన అసలైన లబ్ధిదారులకే జరగాలి**
- **పోరంబోకు భూములు తీసుకుంటే పశువుల మేతకు ప్రత్యామ్నాయం చూపాలి**
- **ఫ్రీహోల్డ్ పేరుతో గత ప్రభుత్వంలో చేసిన అక్రమాలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి**
- **అసెంబ్లీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

అమరావతి, (చైతన్యరథం): సోలార్ పవర్ యూనిట్లు పెడితే ఎకరా లీజు రూ.30వేలకు తగ్గకుండా చూడాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో భాగంగా సోలార్ తదితర ప్రత్యామ్నాలు రావడం శుభపరిణామమన్నారు. 'వాతావరణంలో కర్బన ఉద్గారాలు తగ్గడం ప్రజలందరికీ అవసరంగా మారింది. సోలార్ పవర్ యూనిట్ల ఏర్పాటు కోసం అసైన్డ్ భూములను లీజులకు తీసుకునేలా చర్యలు చేపట్టడం సంతోషం. ఆ యూనిట్ల కోసం తీసుకునే భూములకు ఎకరాకు కనీసం రూ.30 వేలు లీజు వచ్చేలా చూడాలి. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో, సర్వేపల్లి నియోజకవర్గంలో దళితులు, గిరిజనులు, నిరుపేదలైన బీసీలకు గతంలో ఇచ్చిన అసైన్డ్ భూములను ఎకరా రూ. 5వేలు, రూ10వేలకు సొంతం చేసుకుని వున్నారు. అదే భూములను కంపెనీలకు లక్షలాది రూపాయలకు అమ్ముకుని, అసలైన లబ్ధిదారుల దగ్గర సైన్డ్ చెక్కులు తీసుకుని భారీగా లబ్ధి పొందారు. ఇలాంటి పరిస్థితుల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసే భూములకు సంబంధించి లబ్ధి కేవలం అసలు లబ్ధిదారులకే అందాలి' అన్నారు.

సీబీజీ (కంప్రెస్డ్ బయో గ్యాస్) కోసం రిలయన్స్ కంపెనీ దర్శి, కనిగిరి, మార్కాపురం ప్రాంతాల్లో ప్రభుత్వ భూమికి రూ.15వేలు, ప్రైవేటు భూములకు రూ.31 వేలు ఇచ్చేలా చర్చలు జరుగుతున్నాయన్నారు. ఐదేళ్ల తర్వాత 10 నుంచి 15 శాతం లీజు పెంచేలా రైతులతో మాట్లాడుకుంటున్నారన్నారు. మెట్ట ప్రాంతాల్లో బీడుగా ఉన్న భూములను సోలార్ ప్లాంట్లకు కేటాయించి లబ్ధి మాత్రం అసలైన లబ్ధిదారులకు మాత్రం జరిగేలా చూడాలని కోరారు. మధ్యలో దురాక్రమణ చేసిన వారికి ఆ లబ్ధి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

'దర్శి, కనిగిరి ప్రాంతాల్లో దానిమ్మ పంటకు ఏడాదికి రూ.2-3 లక్షలు, నిమ్మ, బత్తాయిలకు రూ.2-4 లక్షలు రాబడి వస్తోంది. సోలార్ ప్లాంట్ల కోసం 500 ఎకరాలు సేకరించే పరిస్థితి వచ్చినప్పుడు మధ్యలో ఉన్న ఈ ఉద్యాన పంటల రైతుల గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఖాళీ భూములను తీసుకుని రూ.30వేల మేర లీజు చెల్లిస్తే నిరుపేద రైతులకు బతికేందుకు ఉపాధి లభిస్తుంది. అదే ప్రాంతంలో ఎక్కడైనా భూగర్భ జలాలు ఉండి పంటలు సాగుచేసుకుంటున్న రైతుల విషయంపై కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది' అన్నారు.



'అసైన్డ్ భూములను అమ్మకూడదు, కొనుగోలు చేయకూడదని చట్టం స్పష్టంగా చెప్తోంది. కానీ మా నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలంలో 20 ఏళ్ల క్రితం కొందరు రూ.లక్ష, రూ.2లక్షలకు అసైన్డ్ భూములను కొనుగోలు చేశారు. పరిశ్రమలు వచ్చిన సందర్భంలో ఆ భూస్వాములు ఆ భూములను ఎకరా రూ.50 లక్షలు, రూ.60 లక్షలకు అమ్ముకున్నారు. సాగరమాల జాతీయ రహదారుల నిర్మాణం కోసం సేకరించిన భూముల పరిహారం కూడా ఆ పేద లబ్ధిదారులకు దక్కని పరిస్థితి నెలకొంది. అమాయకులైన గిరిజనుల భూములను సర్వేపల్లిలో విశ్వసముద్ర ప్రాజెక్టుకు ఎకరా రూ.35 లక్షల చొప్పున ఓ పెద్దరెడ్డి అమ్మేశారు. ప్రభుత్వ భూములు పొందిన నిరుపేదలేమో కూలికి వెళుతున్నారు. చట్టవిరుద్ధంగా ఆ భూములను సొంతం చేసుకున్న వారు కోటీశ్వరులుగా అవతారమెత్తుతున్నారు' అన్నారు.


భూకబ్జాల నిరోధక చట్టం (ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్) అమల్లోకి వస్తే ఇలాంటి పెత్తందారులకు చెక్ పడే అవకాశం ఉందన్నారు.

పూర్వోదయ పథకం కింద ఉద్యాన పంటలను సాగు చేయించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఆ పంటలకు ఉపయోగపడే భూములను గుర్తించి సోలార్ ప్లాంట్లకు కేటాయించకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. మార్కాపురం జిల్లాలోని కనిగిరి నియోజకవర్గంలో నేరేడుపల్లి, పెద్దచెర్లోపల్లి ప్రాంతంలో ఒక్కో గ్రామంలో 2 వేల నుంచి 3 వేల ఎకరాల మేత పోరంబోకు భూములున్నాయని, వాటిని సోలార్ ప్లాంట్ల కోసం తీసుకున్నప్పుడు పశువుల మేత కోసం ప్రత్నామ్నాయం ఏం చూపుతారో కూడా పరిశీలించాలని సభ దృష్టికి తీసుకొచ్చారు.

'గత ప్రభుత్వంలో ఫ్రీహోల్డ్ పేరుతో వైసీపీ నేతలు అనేక అక్రమాలకు పాల్పడ్డారు. పేదల దగ్గర తక్కువ ధరకు భూములు కొనుగోలు చేసుకుని, అధిక ధరలకు అమ్ముకున్నారు. ఫ్రీహోల్డ్ పేరుతో జరిగిన నేరాలు, ఘోరాలపై విచారణ జరపాల్సిన అవసరం ఉంది. నెల్లూరు జిల్లాలో జరిగిన భూ అక్రమాలపై చర్యలకు సంబంధించి ఒక సమీక్ష నిర్వహించాలని రెవెన్యూ మంత్రికి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నా' అన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

**- రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు**







### తాడేపల్లిలో ఏపీ గ్రంథాలయ పరిషత్ నూతన కార్యాలయం ప్రారంభం

తాడేపల్లి (చైతన్యరథం): గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఏపీ గ్రంథాలయ పరిషత్ నూతన కార్యాలయాన్ని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ కోటేశ్వరరావు స్వతహాగా కష్టపడే మనస్తత్వం కలవారని, క్రమశిక్షణతో ఈ స్థాయికి ఎదిగారన్నారు. ఆయన సారధ్యంలో రాష్ట్రంలో గ్రంథాలయాలు అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సహాయ, సహకారాలతో గ్రంథాలయాలను అభివృద్ధి చేయడానికి అన్ని జిల్లాల గ్రంథాలయ సంస్థల అధ్యక్షులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. చైర్మన్ కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.

ముఖ్య అతిథులుగా టీడీపీ నేతలు టీడీ జనార్ధన్, పిల్లి మాణిక్యాలరావు, గల్లా మాధవి, చదలవాడ అరవింద్ బాబు, మల్లి, ఎ.కృష్ణమోహన్, గ్రంథాలయ పరిషత్ సభ్యులు పద్మజ, డాక్టర్ సోమశేఖర్, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థల అధ్యక్షులు పి.విఠల్‌రావు (శ్రీకాకుళం, డి.రామకృష్ణ (విజయనగరం), వి.సతీష్ (విశాఖపట్నం), భూపతిరాజు సాయిబాబురాజు (తూర్పు గోదావరి), జె.నాగరాజు (పశ్చిమ గోదావరి), బేగ్ (కృష్ణ), వందన దేవి (గుంటూరు), ఎం.సుచరిత (ప్రకాశం), శాంతకుమారి (నెల్లూరు), ఆర్.గురవారెడ్డి (చిత్తూరు), భానుప్రకాష్ (కడప), టి.నాగేంద్ర (కర్నూలు), వి.వెంకట్ (అనంతపురం), కార్యదర్శులు, పౌర గ్రంథాలయ సంస్థ సిబ్బంది, అధిక సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో తొలి హైటెక్ హైవే



### త్వరలో అందుబాటులోకి ఖమ్మం-దేవరపల్లి రోడ్డు జాతీయ రహదారి

అమరావతి(చైతన్యరథం): తెలుగు రాష్ట్రాలను కలుపుతూ ఖమ్మం-దేవరపల్లి మధ్య నిర్మించిన మొదటి యాక్సెస్ కంట్రోల్ గ్రీన్ఫీల్డ్ హైవే త్వరలో అందుబాటులోకి రానుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాలుగు వరుసలుగా ఇది రూపొందు తోంది. సీసీ కెమెరాలు, సోలార్ ప్యానళ్లు, సమాచారాన్ని అందించే క్యూఆర్ కోడ్లు, ఎమర్జెన్సీ మీడియన్ ఓపెనింగ్స్, అత్యాధునిక రవాణా నిర్వహణ వ్యవస్థ.. ఇందులోని విశేషాలు. ప్రయాణించిన దూరానికే టోల్ వసూళ్లు, పరిమిత సంఖ్యలో ప్రవేశ (ఎంట్రీ), నిష్క్రమణ (ఎగ్జిట్) ప్రదేశాలు ఇతర ప్రత్యేకతలు. ఇప్పటి వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ రహదారి ఒక్కటీ లేదు. ఇదే మొదటిది అవుతుంది. దీన్ని మే నెలలో ప్రారంభించడానికి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) ఏర్పాట్లు చేస్తోంది.

**56 కి.మీ దూరం తగ్గినట్టే..**

తెలుగు రాష్ట్రాల్లో అనేక గ్రీన్ఫీల్డ్ జాతీయ రహదారులు నిర్మాణంలో ఉన్నాయి. వీటిలో మొదటిదిగా.. తెలంగాణలోని ఖమ్మం నుంచి ఆంధ్రప్రదేశ్లోని దేవరపల్లి వరకు 162.04 కి.మీ. పొడవున చేపట్టిన రహదారి తుదిమెరుగులు దిద్దుకుంటోంది. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే సూర్యాపేట, విజయవాడల మీదుగా 676 కిలోమీటర్లు ప్రయాణించాలి. కొత్త రోడ్డు మీదుగా వెళ్తే 56 కి.మీ తగ్గనుంది. ఖమ్మం సమీపంలోని తల్లంపాడు నుంచి ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల మీదుగా దేవరపల్లి వరకు నిర్మితమైన ఈ రోడ్డుకు ఎన్‌హెచ్-365 బీజీగా నెంబరును కేటాయించారు.

# అభివృద్ధి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలి

**వీఎంఆర్‌డీఏ అధికారులతో పురపాలక మంత్రి నారాయణ సమీక్ష**

అమరావతి (చైతన్యరథం): విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ చేపట్టే అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని పురపాలక శాఖ మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. వీఎంఆర్‌డీఏ తుది మాస్టర్ ప్లాన్‌ను వీలైనంత త్వరగా విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గురువారం ఆయన సచివాలయంలో వీఎంఆర్‌డీఏ అధికారులతో సమీక్షించారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్‌కుమార్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్, పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ విద్యుల్లత , వీఎంఆర్‌డీఏ అధికారులు హాజరయ్యారు.

వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్‌పై ప్రజల సూచనలు, అభ్యంతరాలు కోరుతూ ఇప్పటికే అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. వచ్చే నెల 10వ తేదీకి ఈ గడువు ముగుస్తుంది. వీలైనంత త్వరగా మాస్టర్‌ప్లాన్ రూపొందించి త్వరగా ఫైనల్ ప్లాన్ రిలీజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. మొదటిసారి



వీఎంఆర్‌డీఏకు మాస్టర్ ప్లాన్ రూపొందిస్తుంది ప్రభుత్వం ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ మాస్టర్ ప్లాన్ తయారు చేస్తుంది.

ఇక విశాఖపట్నం కాకినాడ పెట్రోలియం కెమికల్ అండ్ పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ మాస్టర్ ప్లాన్ ను కూడా త్వరగా సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. విశాఖపట్నం నుంచి భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వరకు ఏడు రోడ్లను ప్రాధాన్యతగా చేపడుతున్నారు. వీటిలో ఇప్పటికే కొన్ని రోడ్లకు టెండర్లు పిలిచారు. ఆయా రోడ్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భోగాపురం నుంచి అనకాపల్లి జిల్లా రాంబిల్లి వరకు విశాఖపట్నం సెమీ రింగ్ రోడ్డుపై సమావేశంలో చర్చించారు.

వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో ప్రైవేట్-పబ్లిక్ భాగస్వామ్యంతో చేపట్టే ప్రాజెక్టుల గురించి అధికారులు మంత్రి నారాయణకు వివరించారు. మొత్తం ఆరు ప్రాజెక్టులను పీపీపీ విధానంలో చేపడుతున్నారు. ఆయా ప్రాజెక్టులపై లోతుగా అధ్యయనం చేసి త్వరగా టెండర్లు పిలవాలని మంత్రి ఆదేశించారు. అథారిటీ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చేపడుతున్న ఇంజినీరింగ్ పనులు, విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిలో ప్రాజెక్టులు, కైలాసగిరి మాస్టర్ ప్లాన్‌పై చర్చ జరిగింది. వీఎంఆర్‌డీఏ చేపట్టే వీ×+ లే-అవుట్ ప్రాజెక్టుల కోసం ల్యాండ్ పూలింగ్ పైనా మంత్రి నారాయణ చర్చించారు.

## ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడాలి

- **సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి**
- **నిడదవోలులో జనసేన 'ఉద్యమి'ని ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్**

నిడదవోలు (చైతన్యరథం): నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ 'ఉద్యమి' సభ్యత్వ నమోదు ప్రక్రియను రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖల మంత్రి కందుల దుర్గేష్ గురువారం ప్రారంభించారు. స్వయంగా పోర్టల్‌లో లాగిన్ అయి ఉద్యమి సభ్యత్వాన్ని నమోదు చేసిన మంత్రి అనంతరం పట్టణంలోని వీధి వ్యాపారులు, చిరు వ్యాపారుల వద్దకు వెళ్లి పార్టీ సభ్యత్వాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడారు 'జనసేనాని పవన్‌కల్యాణ్ నాయకత్వంలో క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రారంభమైంది. సభ్యత్వం పొందిన వారికి ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే పార్టీ తరపున రూ.5లక్షల బీమా అందిస్తు న్నాం. గతంలో రూ.500 ఉన్న ఇన్సూరెన్స్ ప్రీమియాన్ని ఈ ఏడాది రూ.400కు తగ్గించాం. ఈ వ్యత్యా సాన్ని భరించడాని కి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తన సొంత నిధుల నుంచి రూ.2కోట్లు విరాళంగా ఇచ్చారు. గతేడాది 14లక్షల సభ్యత్వాలు చేయగా ఈసారి అంతకంటే భారీగా నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని వివరించారు.

నిడదవోలు నియోజకవర్గంలో పారిశుధ్య మెరుగుదలకు 'ఉడా' నుంచి రూ.కోటి మంజూరయ్యాయి. గ్రామీణ ప్రాంతా ల్లో డ్రైన్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా 'అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు'లో నిడదవోలును అంతర్భాగం చేశాం. శెట్టిపేటలో బోటింగ్, కోట సత్తెమ్మ తల్లి ఆలయ వద్ద వసతిగృహ నిర్మాణం వంటి పనులను గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి కేంద్ర సహకారం మెండుగా



ఉందని తెలిపిన మంత్రి దుర్గేష్ .. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేతృత్వంలో పర్యాటక రంగానికి 'పారిశ్రామిక హోదా' కల్పించామన్నారు. దీనివల్ల గత 18 నెలల్లోనే రూ.20,088 కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని... తాజ్, మేఫేర్, అట్మోస్ఫియర్ కోర్ వంటి దిగ్గజ హోటళ్లు రాష్ట్రానికి వచ్చాయన్నారు. గండికోట, సూర్యలంక బీచ్, అహోబిలం, అన్నవరం, బొర్రా గుహలు వంటి పర్యాటక ప్రాంతాలను శరవేగంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2027 నాటికి పర్యాటక ప్రాజెక్టులు పూర్తి చేస్తామని తెలిపారు.

'మార్చి 10 వరకు జరిగే సభ్యత్వ నమోదులో భాగంగా జనసైనికులు, వీరమహిళలు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకం కావాలి. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుత ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పని చేయాలి. పదవులు పొందిన వారు మరింత బాధ్యతగా ఉండి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి' అని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'జై జనసేన-పవన్‌కల్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి-మంత్రి కందుల దుర్గేష్ నాయకత్వం వర్ధిల్లాలి' నినాదాలతో నిడదవోలు హోరెత్తింది.

## మద్యం కుంభకోణం కేసులో లొంగిపోయిన అవినాష్‌రెడ్డి




విజయవాడ(చైతన్యరథం): మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాష్‌రెడ్డి సిట్ ఎదుట లొంగిపో యారు. విజయవాడలోని సిట్ కార్యాలయానికి ఆయన తన న్యాయవాదితో కలిసి వచ్చారు. ఇటీవల అవినాష్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. వెంటనే దర్యాప్తు అధికారి ఎదుట లొంగిపోవాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించడానికి నిరాకరించింది. ఈ నేపథ్యంలో సిట్ ఎదుట లొంగిపోయారు.

**తప్పుడు ఇన్వాయిస్‌లతో అక్రమసొమ్ము మళ్లింపు**

విజయవాడ ఏపీ మద్యం కుంభకోణంలో ముప్పిడి అవినాష్‌రె డ్డి పాత్ర కీలకమని సిట్ అధికారులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. ఈ కుంభకోణంలో నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాష్‌రెడ్డి సిట్ ఎదుట లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఈ మేరకు రిమాండ్ రిపోర్టును అధికారులు కోర్టుకు సమర్పించారు.

## సునీల్‌నాయక్‌పై అరెస్ట్ వారెంట్



అమరావతి(చైతన్యరథం): బీహార్ క్యాడర్ ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్‌పై ఆరెస్ట్ వారెంట్ జారీ అయింది. ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును వైకాపా హయాంలో సీఐడీ కస్టడీలో చిత్రహింసలకు గురిచేసి, హత్యాయత్నానికి పాల్పడ్డారం టూ నమోదైన కేసులో గుంటూరులోని మొబైల్ కోర్టు దీన్ని జారీ చేసింది. విచారణ కోసం గుంటూరు పోలీసులు ఇచ్చిన నోటీసు లపై సునీల్‌నాయక్ స్పందించకపోవడంతో అతడిని అరెస్టు చేసేందుకు ఇటీవల ఎస్పీ దామోదర్ బృందం బీహార్ రాజధాని పట్నాకు వెళ్లింది. అయితే ట్రాన్సిట్ వారెంట్ జారీ చేసేందుకు అక్కడి హైకోర్టు నిరాకరించింది. ఈ నేపథ్యంలో గుంటూరు మొబై ల్ కోర్టులో పోలీసులు అరెస్ట్ వారెంట్ పిటిషన్ వేశారు.

# దార్శనికతకు అనుగుణంగా ఎన్‌హెచ్-65 విస్తరణ

- **భవిష్యత్తు అవసరాల మేరకు రహదారి అభివృద్ధి**
- **విజయవాడ నగర రద్దీకి అనుగుణంగా పై వంతెనలు**
- **నవ్య రాజధానికి అనుసంధానంగా ఎన్‌హెచ్ నెట్‌వర్క్**
- **ఎన్‌హెచ్ ప్రాజెక్టులపై భాగస్వాముల సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్**

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర నవ్య రాజధాని అమరావతి, విజయవాడ నగర భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని జాతీయ రహదారుల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం ముఖ్యమని.. ఈ నేపథ్యంలో ఎన్‌హెచ్-65 విస్తరణ ఉండాలని కోరుకుంటున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.

గురువారం ఆయన కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాతీయ రహదారి ప్రాజెక్టులపై భాగస్వాముల (స్టేక్‌హోల్డర్స్) సమావేశం నిర్వహించారు. జాతీయ రహదారులు, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులు హాజరైన ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్‌తో పాటు కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, వసంత వెంకట కృష్ణప్రసాద్, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, గద్దె రామ్మోహన్‌రావు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే-65 ఆరు వరుసల విస్తరణకు సంబంధించిన



ప్రణాళికలపై చర్చించారు. విస్తృత ప్రజాప్రయోజనాలతో పాటు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విస్తరణ పనులు చేపట్టాల్సి ఉందని ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. రైతుల ప్రయోజనా లకు ఇబ్బందిలేకుండా పనులు జరగాల్సి ఉందన్నారు.

సమావేశం అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ... రెండు రాష్ట్రాలకు సంబంధించిన జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా సమావేశానికి హాజరై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం ఎన్‌హెచ్-65 విస్తరణకు సంబంధించి డీపీఆర్ కొంతవరకు తయారైందని.. దానిని పరిశీలించిన మీదట ఎక్కువ మంది రైతులు ఇబ్బందిపడే అవకాశమున్నందున విస్తరణలో ప్రతిపాదించిన రెండు బైపాసులు (అంబారిపేట-ఐతవరం; కాచవరం-మూలపాడు-ఇబ్రహీంపట్నం వెస్ట్) బదులు పాత రహదారినే పటిష్ట ప్రణాళికతో అభివృద్ధి చేయాలని తీర్మానం చేశామన్నారు. సూర్యాపేట, నకిరేకల్ తరహాలో ఎక్కడైనా ఊర్ల గుండా వెళితే ఆయా ప్రాంతాల్లో పై వంతెనలు వేస్తూ పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. విజయవాడలో కనకదుర్గమ్మ ఫ్లై ఓవర్ నుంచి బెంజ్ సర్కిల్ వరకు, బెంజ్ సర్కిల్ నుంచి గంగూరు వరకు ఆరు వరుసల ఫ్లై ఓవర్లు వేయాల్సి ఉందన్నారు. నగరంలోని అమెరికన్ హాస్పిటల్, వైవీ రావు హాస్పిటల్ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న ఎన్‌హెచ్‌ను ఎంజీ రోడ్డుకు అనుసంధానించడం కూడా ముఖ్యమన్నారు. గొల్లపూడి-జక్కంపూడి కాలనీ వరకు ఉన్న హైవే రోడ్డుకు సంబంధించి 3.5 కి.మీ. మేర స్లిప్ రోడ్డు ఇవ్వమని కోరుతున్నామని.. దీనివల్ల ఎన్‌హెచ్-16, ఎన్‌హెచ్-65, నాగపూర్ హైవేలకు అనుసంధానానికి దోహదం చేస్తుందని వివరించారు. ఎన్‌హెచ్ 65, ఎన్‌హెచ్ 16 కలిసేచోట ఒక క్లోవర్ లీఫ్ అవసరమని పేర్కొన్నారు.

సమావేశంలో తీసుకున్న నిర్ణయాలతో నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్ అండ్‌బీ కార్యదర్శి, నేషనల్ హైవే అధికారుల దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. రాబోయే కాలంలో చక్కటి జాతీయ రహదారుల నెట్వర్క్ ఉండేలా చొరవ చూపుతామన్నారు. సమావేశంలో ఎన్‌హెచ్ పీడీ (విజయవాడ) ఎం.విద్యాసాగర్, ఎన్‌హెచ్ పీడీ (హైదరాబాద్) సీహెచ్ శ్రీనివాసరావు, పీడీ (అమరావతి) టి.పార్వతీశం, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

### సామాజిక బాధ్యతగా కార్పొరేట్ సంస్థలు

# ముందుకు రావాలి

- ప్రభుత్వానికి సహకారం అందించాలి
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు
- ప్రభుత్వాసుపత్రుల్లో రూ.1.15 కోట్లతో అల్ట్రా సౌండ్ స్కానర్లు ఏర్పాటు
- డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మా ప్రతినిధుల్ని అభినందించిన మంత్రి



వెలగపూడి (చైతన్యరథం): సామాజిక బాధ్యతగా ప్రభుత్వానికి తమ వంతు సహకారం అందించేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మాసుటికల్స్ ప్రతినిధులు వెలగపూడిలోని సచివాలయంలో మంత్రిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. దాదాపు రూ.1.15 కోట్లు విలువైన 5 అల్ట్రా సౌండ్ స్కానర్లను ఏర్పాటు చేసినట్లు వారు మంత్రికి తెలిపారు. ఈ రెండు సంస్థలు ఏపీఎంఎస్ఐడీసీ నిర్ణయించిన రేటు ప్రకారం కొనుగోలు చేసి ఏర్పాటు చేశాయి. ఈ రెండు సంస్థల ప్రతినిధుల్ని మంత్రి సత్యకుమార్ శాలువాతో సత్కరించారు. మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాల్ని, అధునాతన యంత్రాల్ని కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున సమకూర్చుతోందన్నారు. కార్పొరేట్ సంస్థలు కూడా ముందుకొచ్చి సహాయం అందించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రులతో పాటు తన సొంత నియోజకవర్గమైన ధర్మవరంలోని ప్రభుత్వాసుపత్రుల్లో కూడా సీఎస్ఆర్ కింద సహాయం అందించేందుకు ముందుకు రావాలని మంత్రి కోరగా అందుకు వారు అంగీకరించారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ డైరెక్టర్ ఎస్. శ్రీనివాస్, గ్లాండ్ ఫార్మా జనరల్ మేనేజర్ గణేష్‌కుమార్ మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

శ్రీకాకుళం జిల్లాలోని కొత్తూరు, పలాస, ఇచ్ఛాపురం సామాజిక ఆరోగ్య కేంద్రాలకు ఒక్కొక్కటి చొప్పున, నరసన్నపేట ఏరియా ఆసుపత్రికి రెండు అల్ట్రా సౌండ్ స్కానర్లు ఏర్పాటు చేశారు. యాంటీనేటల్ స్క్రీనింగ్, పెద్దలు, పిల్లల్లో వైద్య చికిత్సలకు సంబంధించి డయగ్నోసిస్ చేసేందుకు, గ్రామీణ ప్రాంతాల రోగులకు అత్యవసర ఆరోగ్య సంరక్షణ కల్పించేందుకు ఈ స్కానర్లు ఎంతగానో ఉపకరిస్తాయి. అత్యాధునిక ఈ స్కానర్ల ద్వారా ముందుగానే పరీక్షించి మాతృ శిశు మరణాల్ని తగ్గించేందుకు కూడా చర్యలు తీసుకునేందుకు వీలుపడుతుంది.

### యువత రాజకీయాల్లోకి రావాలి..

# మాతృభాషను మరువొద్దు

**- స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



అమరావతి (చైతన్యరథం): చట్టసభల పనితీరు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించే దిశగా కొనసాగుతున్న ఏపీ అసెంబ్లీ విజ్ఞాన యాత్రలో భాగంగా మంగళవారం 495 మంది విద్యార్థులు శాసనసభను సందర్శించారు. గత పది రోజులుగా ఉత్సాహంగా సాగుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు 107 పాఠశాలలకు చెందిన 3,718 మంది విద్యార్థులు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. చిన్న వయసులోనే సభా కార్యక్రమాలను చూసే అవకాశం దక్కడం పట్ల వారు అమితానందం వ్యక్తం చేశారు. నర్సీపట్నం రిషి వ్యాలీ స్కూల్‌కు చెందిన 120 మంది విద్యార్థులు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడిని ప్రత్యేకంగా కలిశారు. సభా విరామ సమయంలో వారితో ఆత్మీయంగా ముచ్చటించిన స్పీకర్.. విద్యార్థులు అడిగిన పలు ఆసక్తికరమైన సందేహాలను ఓపికగా నివృత్తి చేశారు. అసెంబ్లీని సందర్శించిన ఈ విద్యార్థులందరికీ త్వరలోనే రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును సైతం చూసే అవకాశం కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

యువత కేవలం చదువు, ఉద్యోగాలు, కుటుంబం వరకే పరిమితం కాకుండా.. సమాజానికి మెరుగైన సేవలు అందించేందుకు రాజకీయాల్లోకి అడుగుపెట్టాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. ఇదే క్రమంలో మాతృభాష ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. ఇళ్లలో ఆంగ్లం కాకుండా తెలుగులోనే మాట్లాడాలని... 'మమ్మీ, డాడీ' అనడానికి బదులుగా మన సంస్కృతి ఉట్టిపడేలా 'అమ్మ, నాన్న' అని ఆప్యాయంగా పిలవాలని సూచించారు. తెలుగు భాషను, మూలాలను ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోకూడదని విద్యార్థులకు హితబోధ చేశారు.

# విన్నపాలు విన్నవలె...



- పాఠశాల స్థలం కబ్జా చేసిన వైసీపీ నేతలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- వారసత్వ భూమిపై వీఆర్వో నయా దందా... చర్యలు తీసుకోవాలంటూ వినతి
- రీ-సర్వేలో భూమి మాయం.. పట్టా భూమి ప్రభుత్వ వాగుగా మార్పు
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు
- ఏపీ యాదవ వెల్ఫేర్-డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జి.నరసింహయాదవ్, శ్రీకాకుళం డీసీఎంఎస్ చైర్మన్ అవినాష్ చౌదరి

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా నల్లచెరువు మండలం పూలకుంటపల్లి గ్రామానికి చెందిన సూర్యనారాయణ అర్జీ ఇచ్చారు. గ్రామ ప్రజల విన్నపం మేరకు విద్యార్థుల భవిష్యత్తు కోసం 1995వ సంవత్సరంలో సర్వే నెం.849-2లో 23 సెంట్ల భూమిని ప్రభుత్వ పాఠశాల కోసం ఉచితంగా దానం చేశారు. దానిని వైసీపీ స్థానిక నాయకులు ఎం.కృష్ణారెడ్డి, శివశంకర్ నాయక్ ఆక్రమించారు. ఈ విషయమై కలెక్టర్ గ్రీవెన్స్‌లో కూడా ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకొని కబ్జాలో ఉన్న భూమిని వెంటనే స్వాధీనం చేసుకుని పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఏపీ యాదవ వెల్ఫేర్-డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జి. నరసింహయాదవ్, శ్రీకాకుళం డీసీఎంఎస్ చైర్మన్ అవినాష్ చౌదరిలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.

బాపట్ల జిల్లా చీరాల మండలం దేవాంగపురి గ్రామానికి చెందిన కనకసుందరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చారు. కొడవలివారిపాలెం గ్రామంలోని సర్వే నెం.674-1లో 0.88 సెంట్లు, సర్వే నెం.657-3దీలో 1.08 ఎకరాల మాగాణి భూమి ఉంది. అయితే తండ్రి మరణానంతరం బిడ్డలకు తెలియకుండానే రికార్డుల్లో భూమిని జగేశ్వరరావు అనే వ్యక్తి పేరు మీద అక్రమంగా నమోదు చేసుకున్నారు. తమ తండ్రిగారు భూమి అమ్మేశారని అబద్ధాలు చెబుతూ తమని సంవత్సరాల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నార'ని వీఆర్వో శివశంకరరావు తహశీల్దార్ లంచం తీసుకోవద్దని తమ ముందే హెచ్చరించినా వీఆర్వో మాత్రం పని పూర్తి చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కలెక్టర్‌ను కలిసిన తర్వాత సర్వే నెం.657-3దీకి సంబంధించి కొంత స్పష్టత వచ్చినా, సర్వే నెం.674-1 (0.88 సెంట్లు) భూమి గురించి వీఆర్వో ఇప్పటికీ నివేదిక ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

పల్నాడు జిల్లా క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామానికి చెందిన సీతారామిరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చాడు. కృష్ణా జిల్లా అంపాపురం గ్రామంలోని సర్వే నెం.106 (ప్రస్తుత 106/1, 106/2) తమకు పూర్వీకుల నుంచి వచ్చిన 3-27 ఎకరాల పట్టా భూమికి 1915 నుంచి అన్ని లింక్ డాక్యుమెంట్లు, పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నాయి. గత ప్రభుత్వం నిర్వహించిన రీ-సర్వేలో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే మా పట్టా భూమిని 1-67 ఎకరాలుగా తగ్గించి నమోదు చేశారు. మిగిలిన 1-60 ఎకరాల భూమిని అక్రమంగా 'వాగు పోరంబోకు' (ప్రభుత్వ భూమి)గా రికార్డుల్లో మార్చారు. సర్వే నెం.106/2 లోని వాగు పోరంబోకు సర్వే నెం.108 నుంచి బల్లిపర్రు రోడ్డు వరకు సాగాలి. కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల కేవలం తమ భూమి ఉన్న మధ్య భాగంలోనే ప్రభుత్వ భూమిగా చూపించి అన్యాయం చేశారు. మిగిలిన యజమాను ల దస్తావేజుల్లో ఉన్న భూమి కంటే రికార్డుల్లో ఎక్కువ విస్తీర్ణం నమోదు చేయడం అనుమానాలకు తావిస్తోంది. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం చల్లావారిపల్లి గ్రామానికి చెందిన గోపాల్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చాడు. జములపాడులో గ్రామంలో సర్వే నెం.99-ఎ,99-ఎ, 105-3 భూములకు సంబంధించి ఖాతా నెం.76ను రికార్డుల్లో తప్పుగా నమోదు చేశారు. ఎకరా పొలం గత 50 ఏళ్లుగా సాగులో ఉన్నప్పటికీ అది ఆన్‌లైన్ రికార్డుల్లోకి ఎక్కలేదు. దీనిపై అధికారులను ప్రశ్నిస్తే 223 (నిషేధిత జాబితా లేదా ఇతర సాంకేతిక కారణాలు) అని చెబుతూ కాలయాపన చేస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం గుండిమెడ గ్రామానికి చెందిన రాంబాబు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చాడు. తమ గ్రామంలోని సర్వే నెం.257 (464సూ), 257-సూ1(0.05 సెంట్లు), 257-దీ1 (0.08 సెంట్లు) మొత్తం... సుమారు 4.77 ఎకరాల పొలం ఉంది. సదరు భూమికి సంబంధించి గత 90 సంవత్సరాల లింక్ డాక్యుమెంట్లు స్పష్టంగా ఉన్నాయి. తాము ఈ భూమిని 30 ఏళ్ల క్రితమే కొనుగోలు చేశాం. గుంటూరు జిల్లా పరిషత్ సీఈవో గారి అభ్యంతరాల మేరకు ఈ భూమిని 22 జాబితాలో చేర్చారు. దేవదాయ శాఖ లేదా వక్ఫ్ బోర్డు జాబితాలో కూడా ఈ సర్వే నెంబరు లేదని స్పష్టమవుతోంది. రెవెన్యూ అధికారులు, జిల్లా పరిషత్ అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల పదేపదే తమ వినతులు పరిష్కారం కాకుండానే క్లోజ్ చేస్తున్నారు. దయ ఉంచి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

అనంతపురం జిల్లా రాప్తాడుకు చెందిన మురళి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చాడు. తమ గ్రామంలో సర్వే నంబర్ 305-2 లోని మొత్తం విస్తీర్ణం 5.37 ఎకరాల పొలం కలదు. ఈ భూమిని తమ తండ్రి (లేట్) కుమ్మర చిన్న నాగిశెట్టి (అలియాస్ నాగప్ప) 12-06-1956న రిజిస్టర్ డాక్యుమెంట్ నంబర్ 1841 ద్వారా కొనుగోలు చేశారు. తమ తండ్రి మరణానంతరం 25-06-1997న జరిగిన కుటుంబ ఆస్తి పంపకాల్లో వారసులమైన తమ అందరి పేర్ల మీద రిజిస్ట్రేషన్ జరిగింది. అయితే తమకు ఏమాత్రం సంబంధం లేని కుమ్మర నరేష్ తండ్రి కుమ్మర నాగలింగమయ్య అనే వ్యక్తి కొంతమంది రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై సర్వే నంబర్ 305-2 లోని 1.40 ఎకరాల భూమిని సర్వే నంబర్ 305-2దీగా సృష్టించి అన్యాయంగా ఆన్‌లైన్ రికార్డుల్లో పేరు ఎక్కించారు. 1956 నుండి నేటి వరకు ఆ భూమి మా స్వాధీనంలోనే ఉంది తాము అందులో వేరుశనగ, కంది పంటలు సాగు చేస్తున్నాము. కానీ ఆన్‌లైన్ రికార్డుల్లో జరిగిన ఈ మార్పు వల్ల మా హక్కులకు భంగం కలుగుతోంది. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

సత్యసాయి జిల్లా సీకేపల్లి మండలం మేడాపురం గ్రామానికి చెందిన నాగరాజు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ పూర్వీకుల నుండి వస్తున్న వ్యవసాయ భూమిని తమ గ్రామానికి చెందిన కొందరు ప్రత్యర్థులు దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని చూస్తున్నారు. తాము మా పొలంలో పని చేసుకుంటుండగా తమపై దాడులకు తెగబడటమే కాకుండా తమపైనే అక్రమ కేసులు పెడతామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. దీనిపై పలుమార్లు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# వైసీపీ శవరాజకీయాలు మానుకోవాలి

## కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం (చైతన్యరథం): నగర పరిధిలో డయేరియా అదుపులోకి వచ్చిందని, ప్రస్తుతం 102 మంది మాత్రమే చికిత్స పొందుతున్నారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. వైసీపీ డయేరియా విషయంలోనూ శవ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. భుత్వం బాధ్యతగా వ్యవహరించిందని అన్నారు. మంచినీటి సమస్య ఉందనే అపోహలు ఉన్నాయని దానిపై మరింత విస్తృతంగా పరీక్షలు చేస్తున్నామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిపై చర్చకు రాగలరా అంటూ వైసీపీకి సవాల్ విసిరారు. గత ప్రభుత్వంలో పనులన్నీ అయినవారికి కేటాయించి డబ్బులు తినేశారని ఆరోపించారు. రూ.100 కోట్లు పైగా గ్రాంట్స్ మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. డయేరియా విషయంలోనూ వైసీపీ శవ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. వైసీపీ హయాంలో కాంట్రాక్టులు సిండికేట్ చేసి కమిషన్లు తీసుకున్నారని కేంద్రమంత్రి ఆరోపించారు. విమర్శలు చేస్తున్న వైసీపీ నేతలు.. వారి హయాంలో ఎందుకు పనులు మొదలు పెట్టలేదని కేంద్రమంత్రి రామ్మోహన్ ప్రశ్నించారు. డయేరియా వల్ల చనిపోయిన ఒకరికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించామని.. మిగతా వారి మరణాలపై పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వైసీపీ నేతలు.. ప్రజల చావులను కోరుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ కూర్మారావు సేవలు కార్పొరేషన్‌కు అవసరమని అన్నారు. హీట్ ఆఫ్ మూమెంట్‌లో ఆయన్ను సస్పెండ్ చేశారని.. దీనిపై ప్రభుత్వంతో మాట్లాడతానని చెప్పారు. కమిషనర్ కూర్మారావు విధుల్లో చేరిన 20 రోజుల్లో మంచి పనులు చేపట్టారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.



# కార్పొరేషన్‌కు రూ. పది కోట్లు

## ఎమ్మెల్యే గజపతి రాజుకు మంత్రి నారాయణ హామీ

విజయనగరం (చైతన్యరథం): నగరపాలక సంస్థ పరిధిలో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం కోసం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గురువారం మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సుముఖత వ్యక్తం చేసి నగరపాలక సంస్థ పరిధిలో రహదారులు, కాలువలు వీధి దీపాల కోసం నిధుల నుండి రూ.10 కోట్ల రూపాయల నిధులను త్వరలోనే మంజూరు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే అదితి గజపతి రాజు తెలిపారు.

# గుమ్మిడిగెడ్డ రిజర్వాయర్ నిర్మాణానికి చర్యలు తీసుకోండి

నియోజకవర్గంలో గుమ్మిడిగెడ్డ రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డిని రాష్ట్ర కార్యదర్శి వీరేష్ చంద్రదేవ్ కోరారు. బుధవారం ఆయన కలెక్టర్, ఎస్పీ మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌తో నియోజకవర్గంలోని పలు సమస్యలను ప్రస్తావించారు. అసంపూర్తిగా నిలిచిన పూర్ణపాడు-లాబేసు వంతెన నిర్మాణాన్ని వేగవంతం చేయాని కోరారు. నియోజకవర్గంలో రోడ్ల పనులు జరిగేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే ఎస్పీతో ఆయన పలు విషయాలు చర్చించారు.



# డ్రైనేజీ వ్యవస్థ పటిష్టతకు రూ. 118 కోట్లు

## మునిసిపల్ మంత్రి డాక్టర్ నారాయణ వెల్లడి

శ్రీకాకుళం (చైతన్యరథం): నగరంలో తాగునీరు, డ్రైనేజీ, మురుగునీటి శుద్ధి కోసం రూ.118 కోట్లు కేటాయిస్తున్నామని మునిసిపల్



శాఖ మంత్రి నారాయణ తెలిపారు. శ్రీకాకుళంలోని దమ్మలవీధి, మొండేటి వీధి, కంద్రవీధి, ఎచ్చెర్ల వీధి తదితర ప్రాంతాల్లో ప్రబలిన డయేరియా అదుపులోకి వచ్చిందని, బాధితులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మె ల్యే గొండు శంకర్‌తో కలిసి పర్యటించారు. డయేరియాతో మృతి చెందిన మండల సురేష్ కుటుంబాన్ని పరామర్శించారు. వారికి ఏ అవసరం వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం డయేరియా బాధితులతో మాట్లాడారు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారి పరిస్థితి ఎలా ఉందని వైద్యుల ను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాల యం వద్ద మీడియాతో మాట్లాడారు. 'దురదృష్టవశాత్తు డయేరియాతో ఒకరు మరణించడం చాలా బాధాకరం. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం నుంచి తక్షణ సాయంగా రూ.10లక్షల పరిహారం చెక్కు అందజేశామని అన్నారు. వారికి అన్ని విధాలా అండగా ఉంటానగరంలోని తాగునీటి వ్యవస్థ శాశ్వత పరిష్కారం కోసం రూ.60 కోట్లు కేటాయించాం. డ్రైనేజీ కాలువ ఆధునీకరణకు రూ.35 కోట్లు, మురుగు నీటి శుద్ధి కోసం రూ.23 కోట్లు కేటాయించాం. దీంతో శ్రీకాకుళంలో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్య తీర నుంది. ఇప్పటివరకు నగరంలో 102 డయేరియా కేసు లు నమోదు కాగా, అందులో కేవలం రెండు కేసుల్లో బాధితులకు డయాలసిస్ జరుగుతోంది. బుధవారం 13 మంది రోగులు డిశ్చార్జి అయ్యారు. మిగిలిన వారి పరిస్థితి బాగున్నా సరే 24 గంటలు అదనంగా పరిశీలనలో ఉంచాలని నిర్ణయించామన్నారు. వారంతా ఒకటి, రెం డు రోజుల్లో డిశ్చార్జి కానున్నారు. బాధితులకు ప్రభు త్వం తరపున పూర్తిస్థాయిలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా ఉచిత వైద్యం అందిస్తున్నాం. ప్రజల ఆరోగ్యం విషయంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తూనే ఉందని మంత్రి తెలిపారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఎంహెచ్ఓ డాక్టర్ కె.అనిత పాల్గొన్నారు.

# వైభవోపేతంగా దమ్మిడీ తీర్థం

విజయనగరం, (చైతన్యరథం): జామిలో దమ్మిడి తీర్థం అంగరంగ వైభవంగా బుధవారం జరిగింది. గ్రామంలో మహిళలు వివిద ప్రాంతాల నుంచి జాతరకోసం వచ్చే చుట్టాలు వెళ్లిపోయిన వరకు వారి సేవలో ఇళ్లలోనే ఉండిపోతారు. దీంతో వారి కోసం జాతర అనంతరం రెండురోజుల తర్వాత దమ్మిడి తీర్థం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బుధవారం అమ్మవారిని మహిళలు దర్శించుకొని మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం మహిళలు సామగ్రి కొనుగోలుచేశారు. అమ్మవారి పండుగ తర్వాత రోజు మహిళలకోసం గ్రామంలో ఏ వస్తువైనా దమ్మిడికి అమ్మేవారని, అందుకే ఈ పండుగకు దమ్మిడి తీర్థమని పేరువచ్చిందని గ్రామపెద్దలు తెలిపారు.





# హేలాపురి అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాం

## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి




ఏలూరు (చైతన్యరథం): ఏలూరు పార్లమెంటు పరిధిలో తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో సీఎమ్మారెఫ్ చెక్కులు పంపిణీ చేసి, ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఎంపీ మాట్లాడుతూ ఏలూరు పార్లమెంటు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. తాను ఎంపీ అయిన తర్వాత ఈ 20 నెలల కాలంలో ఆరోగ్యం బాగాలేక వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం కోరుతూ తన వద్దకు వచ్చిన 600 మందికి పైగా లబ్దిదారులకు 5.5 కోట్ల విలువైనసీఎమ్మారెఫ్ చెక్కులు అందించటం జరిగిందని తెలిపారు. ఈ రోజు ఒక్కరోజే 53 మంది లబ్ధిదారులకు 41,40,368 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించామన్నారు. గ్రామాల్లో శ్మశాన వాటికలకు స్థలాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి ఏలూరు పార్లమెంట్ పరిధిలో 56 స్మశానవాటికలకు నిధులు మంజూరు చేశామని చెప్పారు. అలాగే, రోడ్లు, రైళ్లు, ఆర్వోబీలు, కొత్త ప్రాజెక్టులు తేవటం, విద్యార్థుల భవిష్యత్తు కోసం ల్యాబ్‌లు ఏర్పాటు చేయటం, ఆసుపత్రులకు కొత్త పరికరాలు, అంబులెన్స్ సర్వీసులు ఏర్పాటు చేయటం వంటి పనులు చేస్తున్నామన్నారు. గ్రీవెన్స్ కోసం భారీగా తరలివచ్చిన ప్రజలతో బుధవారం ఎంపీ కార్యాలయం కిక్కిరిసిపోయింది. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్న ఎంపీ సమస్యల పరిష్కారానికి భరోసా ఇచ్చారు.






# వైభవంగా భూసమేత శ్రీవారి ఆలయ శంకుస్థాపన

## కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ

ఏలూరు (చైతన్యరథం): స్థానిక 6వ డివిజన్ చాటపర్రు రోడ్డు, బాలాజీ నగర్ శ్రీ భూ సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరయ్యారు. ఆయన వెంట విజయవాడ జోన్ ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ మామిళ్ళపల్లి పార్థసారధి, క్లస్టర్ ఇంచార్జి పైడి వెంకట్రావు, డివిజన్ ఇంచార్జి పూజారి నిరంజన్, డివిజన్ కో ఇన్చార్జ్ మాకాల రమేష్, ఆలయ చైర్మన్ రత్నాకర్ రావు, కమిటీ సభ్యులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లెల ఈశ్వరరావు, గిరిజాపు గోపి, చాపల డాక్టర్ వాసు, వివిధ హోదాలలో ఉన్న కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా ముఖ్యమంత్రి చంద్రబాబు

## తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు (చైతన్యరథం): అన్నదాతలకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టిసారించారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. బుధవారం రాత్రి వీచిన ఈదురుగాలుల ధాటికి కామవరపు కోట మండలం తడికలపూడి గ్రామంలో నేలకొరిగిన మొక్కజొన్న పంటను గురువారం పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను అడిగి పలు వివరాలను తెలుసుకున్నారు. పంట చివరిదశకు వచ్చిన తరుణంలో విరుచుకుపడిన ఈదురుగాలులు మొక్కజొన్న పంటను నేలకొరిగేలా చేశాయంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ధైర్యం చెప్పిన టిడిపి జిల్లా అధ్యక్షులు బడేటి చంటి,,, ఈ విషయంలో మొక్కజొన్న రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. పంట నష్టం వివరాలను అధికారులు సేకరిస్తారని, తదనంతరం చర్యలు చేపడతామని, మొక్కజొన్న రైతులకు అండగా నిలుస్తామని వారికి భరోసా కల్పించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ, ఏలూరు ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, పలువురు నాయకులు, రైతు మాకా రామచంద్రరావు వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులున్నారు.






# అభ్యుదయ రైతులను ప్రోత్సహించాలి

విజయనగరం (చైతన్యరథం): పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అధికారులు క్షేత్రస్థాయిలో పొలాలను పరిశీలించి అభ్యుదయ రైతులను ప్రోత్సహించాలి. ప్రభుత్వ పథకాలపై వారికి అవగాహన కల్పించాలి. ఉద్యానవన పంటల సాగులో మెలకువలు నేర్పించాలి. భూసార పరీక్షలు నిర్వహించాలి. మట్టి నమూనాలను సేకరించాలి. అందుకు అనుగుణంగా వినియోగించాల్సిన ఎరువులపై రైతులకు అవగాహన కల్పించాలి. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. మార్కెటింగ్ కమిటీల ద్వారా ఉత్పత్తులను విక్రయించేందుకు అవసరమైన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. పంటల సాగులో పెట్టుబడులు తగ్గించి ఆదాయం పెంచేందుకు రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలి. ఆధునిక సేద్యంపై అవగాహన కల్పించాలి. ఎప్పటికప్పుడు పంట దిగుబడి తగ్గడాన్ని విశ్లేషించడం, సూక్ష్మపోషణ లోపాన్ని గుర్తించి భూసారం పెంచేలా సూచనలు చేయడం, భూసార కార్డుల పంపిణీ, తుంపర, బిందు సేద్యం దిశగా ప్రోత్సహించడం చేయాలి. కౌలురైతుల గుర్తింపు కార్డుల జారీ, రైతుమిత్ర సంఘాల ఏర్పాటు, వ్యవసాయ సంఘాల ద్వారా రుణాల మంజూరు, ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం, రసాయన ఎరువుల వినియోగం తగ్గించడం వంటి వాటిపై రైతులను చైతన్యవంతం చేయాల్సి ఉంది. కానీ చాలా మండలాల్లో ఈ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నిర్వహించడం లేదనే విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగానికి అనుబంధంగా ఉన్న సుమారు 14 శాఖల సేవలను వినియోగించుకోవాలని, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని కూడా ప్రభుత్వం ఆదేశించింది. కానీ, ప్రభుత్వ ఆదేశాలను కొందరు అధికారులు బేఖాతరు చేస్తున్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల, నియోజకవర్గస్థాయి అధికారులెవరూ పట్టించుకోవడంలేదు. వ్యవసాయశాఖ సిబ్బంది తప్ప మిగిలినవారు గ్రామాల్లో నిర్వహిస్తున్న సమావేశాలకు హాజరు కావడంలేదు. ఈ విషయంపై ఏడీఏ మధుసూధనరావుని వివరణ కోరగా 'పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొనకపోవడం వాస్తవమే. అందరూ వస్తే రైతులకు అన్ని అంశాలపై అవగాహన కల్పించేందుకు అవకాశం ఉంటుంది.

# 2.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు(చైతన్యరథం): మండలంలో గోసాల, వణుకూరు, గంగూరు గ్రామాలలో సుమారు 2.50 లక్షల నిధులతో చేపట్టబోయే రోడ్డుల నిర్మాణ పనులకు స్థానిక శాసనసభ్యులు బోడే ప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న గంగూరు, వేల్పూర్ కనెక్టివిటీ రోడ్డు, గతంలో గంగూరు వరకు అభివృద్ధి చేశామన్నారు. ఇప్పుడు వేల్పూర్ వరకు సుమారు 60 లక్షల నిధులతో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గోసాల సాయిబాబా గుడి కట్ట రోడ్డు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని సుమారు 50లక్షల నిధులతో అభివృద్ధికి పనులు మొదలు పెడుతున్నామన్నారు. వణుకూరు లేఔట్ లో సుమారు 1.33 లక్షల నిధులతో రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గోసాల గ్రామంలో అభివృద్ధి వేగవంతంగా జరిగిందన్నారు సంవత్సరం న్నర కాలంలోని గ్రామంలో 4కోట్ల అభివృద్ధి పనులు చేశామని పేర్కొన్నారు. త్వరలో బందర్ రోడ్డు నుంచి మద్దూరు వరకు నిర్మించే రోడ్డుకు శంకుస్థాపన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం పరిమళించిన మంచి మంత్రి నారా లోకేశ్

## కాపు, పద్మశాలి, రెడ్డి, గౌడ స్మశాన వాటికల్లో యువ నేత లోకేష్ సొంత నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం, కృతజ్ఞతలు తెలిపిన ఆత్మకూరు ప్రజలు



మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్ర, ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో కాపు, పద్మశాలి, రెడ్డి, గౌడ స్మశాన వాటికలలో అత్యాధునికంగా అభివృద్ధి చేయించిన పనులను టీడీపీ నాయకులు గురువారం పున:ప్రారంభించారు. నాలుగు స్మశాన వాటికలలో శివుని విగ్రహం, షెల్టర్, స్మశానం లోపల వరకు సీసీ రోడ్డు, నీటి సదుపాయం, సేద తీరడానికి సిమెంట్ బల్లలు, లైటింగ్, గోడలకు రంగులు, ప్రహరీ గోడకు గేట్లు, మరుగుదొడ్లు, రెండు దహన వాటికలను అన్ని హంగులతో నిర్మించారు. గ్రామంలో కాపు, పద్మశాలి, రెడ్డి, గౌడ స్మశాన వాటికలను అభివృద్ధి చేయించినందుకు గ్రామ ప్రజలు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. చొరవ తీసుకొని సొంతనిధులు సమకూర్చిన మంత్రి నారా లోకేష్ ను ప్రతి ఒక్కరూ ప్రశంసించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ వైకుంఠ ధామం ప్రతి మనిషి జీవితంలో గౌరవప్రదమైన చివరి మజిలీ. అలాంటి పవిత్ర స్థలంలో మౌలిక వసతుల కొరత ఉండకూడదన్న ఉద్దేశ్యంతో స్మశాన వాటికలలో అవసరమైన అన్ని వసతులు కల్పించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని సామాజికవర్గాల వారు సగౌరవంగా అంతిమ సంస్కారాలు నిర్వహించుకోవాలన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ స్మశాన వాటికలను అద్భుతంగా అభివృద్ధి చేయిస్తున్నారని చెప్పారు. గతంలో కంటే భిన్నంగా స్మశాన వాటికలను నిర్మించడం జరుగుతుందన్నారు. గతంలో ఎవరూ స్మశాన వాటికలను పట్టించుకోలేదన్నారు. మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న స్మశాన వాటికలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాటి వెంకట్రావు, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు కట్టా కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కొమ్మా సుకుమార్, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ళ చిరంజీవి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ భావన రుషి, వేణుగోపాలస్వామి గుడి చైర్మన్ మోతుకూరి రవి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి జానమాణిక్యరావు, జనుకోటి శీను, సుబ్బారావు, స్వామావతి శివనాగేశ్వరరావు, తమ్మిశెట్టి అరుణ్ కుమార్, తాటి గణేష్, తాత కోటయ్య గౌడ్, పాకరాటి మల్లయ్య, ఎర్రమల లాజర్, యలమర్తి రామారావు, తాటిపాముల నాగరాజు, ఆదినారాయణ, మానవ్ సాంబయ్య, భాను కొండలు, తమ్మిశెట్టి రమణయ్య, ఉంటే రామచంద్రయ్య మానవ శీను తదితరులు పాల్గొన్నారు.






# రూ.13.85 కోట్ల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీలు

## అందజేసిన మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



మైలవరం (చైతన్యరథం): నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ. 13. 85 కోట్ల ఆర్థికసాయాన్ని సీఎంఆర్ఎఫ్ నుంచి పేదలకు మంజూరు చేసినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన 16 మందికి మెరుగైన వైద్యసేవల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి తాజాగా లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసి)లు మొత్తం రూ. 20,53,447లు మంజూరయ్యాయన్నారు. వీటిని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురువారం అందజేశారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. లబ్ధిదారుల తరపున సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

## పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి తదితరులు

ఏలూరు (చైతన్యరథం): చింతలపూడి నియోజకవర్గం, తాడిచర్ల గ్రామం నందు స్వర్గీయ సుంకర విజయలక్ష్మి ప్రథమ వర్ధంతి సందర్భంగా భర్త సుంకర బాలాజీ చౌదరి ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య చంటి చింతలపూడి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గంటా మురళి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, వివిధ హోదాలలో ఉన్న స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు



# స్వర్ణాంధ్ర 2047 ఫిబ్రవరి మాసపత్రిక ఆవిష్కరణ

## పాల్గొన్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట నియోజకవర్గానికి సంబంధించిన స్వర్ణాంధ్ర 2047 మాసపత్రికను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తమ నివాసంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర 2047 విజన్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించే దిశగా రూపొందించబడిందని పేర్కొన్నారు. విద్య, వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, సాంకేతికత వంటి కీలక రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం అభివృద్ధి కూడా ఈ విజన్‌లో కీలక భాగమని, నియోజకవర్గ ప్రజల భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మాసపత్రిక ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలు, ప్రజలకు చేరువయ్యే సమాచారాన్ని సులభంగా అందించవచ్చని పేర్కొన్నారు.

# గ్రామీణ రోడ్లపై దృష్టి సారించండి

రాజాం (చైతన్యరథ):గ్రామీణ ప్రాంతాల్లో డొంక రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురువారం మాట్లాడుతూ రైతులు వ్యవసాయ ఉత్పత్తులను డొంక రోడ్లపైనే తరలిస్తారని అన్నారు.

గడచిన ఏడేళ్లుగా ఎన్నో ప్రకృతి వైపరీత్యాల వల్ల డొంక రోడ్లు చాలా చోట్ల ధ్వంసమయ్యాయన్నారు. కానీ వీటి అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించలేదన్నారు. స్నీ వున్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో నిధులు ఉన్నా కూడా వీటి వినియోగాన్ని ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. ఇది ఒక్క మైలవరం నియోజకవర్గానికే పరిమితమైన సమస్య కాదని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్య అన్నారు.గతంలో ఏ.ఎం.సిల ఆధ్వర్యంలో డైరెక్టర్లు, స్థానిక పాలకులు అందరూ భాగస్వాములై మార్కెట్ యార్డుల నిధులు వెచ్చించి డొంక రోడ్లను అభివృద్ధి చేసేవారన్నారు. ప్రభుత్వం దీనిపై పరిశీలించి ఏ.ఎం.సి నిధులతో డొంక రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకునే విధంగా తగు అనుమతులు జారీ

# నిర్విఘ్నంగా వీపీఆర్ నేత్ర సేవలు

## శిబిరాన్ని సందర్శించిన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని నమ్మి నెల్లూరు జిల్లా ప్రజల కోసం పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించిన వీపీఆర్ నేత్ర ప్రస్థానం నిర్విఘ్నంగా కొనసాగుతోంది. గ్రామీణ ప్రజల కంటి చూపును మెరుగు పరుస్తూ.. వెలుగులు నింపుతోంది. ఈ నేపథ్యంలో గురువారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వీపీఆర్ నేత్ర సేవలను స్వయంగా పరిశీలించారు. కొండాపురం మండలం గొట్టిగుండాల గ్రామంలో జరుగుతున్న నేత్ర శిబిరాన్ని ఆకస్మిక పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సందర్శనలో అర్జున్ రెడ్డి, నీలిమ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి పాల్గొనగా విపిఆర్ నేత్ర ప్రాధాన్యతను వారికి ఫౌండేషన్ చీఫ్ కో ఆర్డినేటర్ శంకర్ తెలియజేశారు. గ్రామస్తులతో ఎంపీ మాట్లాడుతూ ప్రజలకు కంటి చూపు అనేది చాలా ముఖ్యమైనదని, దాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా మీ మీ గ్రామాల్లో వీపీఆర్ నేత్ర బస్సు వచ్చినప్పుడు





సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షలు చేయించుకుని తగిన అద్దాలు పొందాలన్నారు. ఈ సందర్భంగా అర్హులకు అందజేస్తున్న అద్దాలను పరిశీలించారు. సిబ్బందికి తగిన సూచనలు చేశారు. గ్రామస్తులు తెలిపిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఇప్పటి వరకు 26 వేల మందికి కంటి పరీక్షలు చేయగా 15 వేల మందికి అద్దాలు అందించామన్నారు. ఈ సందర్శనలో చేజర్ల భాస్కర్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, గుడి హరిరెడ్డి పాల్గొన్నారు.



వీపీఆర్ నేత్ర లబ్ధిదారులతో మాట్లాడుతున్న వీపీఆర్

# మసీదు ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

## కార్యక్రమంలో పాల్గొన్న దర్శి టీడీపీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి



దర్శి (చైతన్యరథం): ముండ్లమూరు మండలం అగ్రహారం గ్రామంలో గురువారం మసీదు ప్రహరీ గోడ నిర్మాణంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. ముస్లిం మహిళలతో కలిసి ప్రహరీ గోడ నిర్మాణ పనులలో నేను సైతం అంటూ బిందె పట్టుకొని పునాదుల్లో నీళ్లు పోసి తండ్రికి తగ్గ తనయురాలుగా నిరూపించుకున్నారు. మార్టూరు శాసనసభ్యులుగా గొట్టిపాటి నరసయ్య అగ్రహారం మసీదు నిర్మాణానికి సిమెంటు ఇచ్చి నిధులు ఇప్పించి కృషి చేశారు. ఇప్పుడు ఆయన తనయురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు మాతో పాటు చేయి చేయి కలిపి పునాదుల్లో నీరు పోస్తూ అభివృద్ధి పనుల్లో నిమగ్నమయ్యారు. అదే గ్రామం లో పంచాయతీ 5 లక్షల రూపాల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసారు. అనంతరం గ్రామ ముస్లిం సోదరులు, పెద్దతో కలిసి మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, ములమూరు మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట రామారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు రావులపల్లి విరాంజీ, క్లస్టర్ రాఘవరెడ్డి, రామారావు, నాగరాజు, పౌలు, మేదరమెట్ల వెంకట్రావు, తెల్లయ్య, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# దశ తిరగనున్న సీహెచ్‌సీ

విజయనగరం(చైతన్యరథం): బొబ్బిలి పట్టణంలోని సామాజిక కమ్యూనిటీ ఆసుపత్రికి ప్రతిరోజూ సగటున 150 నుంచి రెండువందల మంది రోగులు వస్తుంటారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన గర్భిణులు ప్రసవాల కోసం పెద్దసంఖ్యలో వస్తుంటారు. జిల్లాలోని పది మండలాలకు చెందిన రోగులతో పాటు మన్యం జిల్లాలోని బలిజిపేట, మక్కువ, సీతానగరం మండలాలకు చెందిన రోగులు బొబ్బిలిలో వైద్యసేవలు అందుకోవడానికి ఇష్టపడుతుంటారు. ఇది పేరుకే 50 పడకల ఆస్పత్రి గానీ, ఉండేది 30 పడకలు మాత్రమే. దీంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. వైద్యవిధాన పరిషత్ పరిధిలోనికి వచ్చిన బొబ్బిలి సీహెచ్‌సీలో నూతనంగా భవనాన్ని నిర్మించినప్పటికీ పూర్తిస్థాయిలో వసతి సదుపాయాలు లేక రోగులు, సిబ్బంది అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గంలో 300 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. దీంతో సర్వత్రాహర్షం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ ప్రకటనతో బొబ్బిలి ఆస్పత్రి దశ మారుతుందని రోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బొబ్బిలి రెవెన్యూ డివిజన్ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి అవసరం ఎంతో ఉంది. గత చాలా ఏళ్లుగా ఇక్కడ ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుకుంటున్నప్పటికీ ఇంకా 50 పడకల ఆసుపత్రి స్థాయిని పూర్తిగా చేరుకోకుండాపోయింది. ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిగా 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్రకటించింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత 50 పడకల స్థాయికి పెంచినట్లు ఉత్తర్వులు ఇచ్చింది. కానీ, ఇప్పటికీ ఆస్పత్రిలో 30 పడకలు మాత్రమే ఉన్నాయి. పైగా బొబ్బిలి సీహెచ్‌సీకి ఉండే సివిల్ సర్జన్ స్పెషలిస్టు జీఎస్ పోస్టును రద్దు చేశారు.

ప్రభుత్వ నిర్ణయంతో ఆశలు..

రాష్ట్ర వ్యాప్తంగా 50 పడకల ఆసుపత్రులన్నిటికీ ఒకే విధంగా వైద్యులు, సిబ్బంది ఉండేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం డిప్యూటీ సివిల్ సర్జన్ స్పెషలిస్టు, జనరల్ సర్జరీ, జనరల్ పోస్టులు మూడు, డిప్యూటీ డెంటల్ సర్జన్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు జీవీ, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు ఎన్, జీఎం, ఈఎన్, ఓపీ, ఓఆర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ జనరల్ 8 పోస్టులు, ఒక హెడ్ నర్స్, 11 మంది స్టాఫ్ నర్సులు (ప్రస్తుతం ఆరు స్టాఫ్‌నర్స్ పోస్టులు) మంజూరు చేశారు. రేడియో గ్రాఫర్, ఫార్మసిస్టు గ్రేడ్-1, గ్రేడ్-2, థియేటర్ అసిస్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్ 2, ఆఫ్తాలిక్ అసిస్టెంట్, పోస్టుమార్టం అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ 2, సీనియర్ అసిస్టెంట్ -1, జనరల్ డ్యూటీ అటెండెంట్స్ 7, ఆఫీస్ సబార్డినేట్ ఒకరు చొప్పున 43 పోస్టుల ప్యాటర్న్‌తో 50 పడకల ఆసుపత్రిని నిర్వహించాల్సి ఉంది. 30 పడకల ఆసుపత్రిలో అన్ని రకాలు కలిపి 22 పోస్టులు ఉండగా వాటిని 43కి పెంచారు. ఇంతవరకు ఇక్కడ ఉండే ఒక సివిల్ సర్జన్ స్పెషలిస్టు జీఎస్ , రెండు డెంటల్ అసిస్టెంట్ సర్జన్, ఒక వాటర్‌మన్ కమ్ వాచ్‌మన్, దోబీ, స్వీపర్ /తోటీ, జేఎస్‌డబ్ల్యూ 3 పోస్టులను రద్దు చేసి పునర్వ్యవస్థీకరించి కొత్త పోస్టులను ఏర్పాటు చేశారు.

### అదనపు వసతి కోసం ప్రతిపాదనలు

బొబ్బిలి సీహెచ్‌సీలో 50 పడకలతో సేవలు అందాలంటే పైఅంతస్తులో భవన నిర్మాణాలు జరగాలి. ఇందుకోసం సుమారు రూ.10 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిబంధనల ప్రకారం 50 పడకల ఆసుపత్రికి రెండున్నర ఎకరాల స్థలం ఉండాలి. పీపీ యూనిట్ డీఎంహెచ్‌వో పరిధిలోనికి వస్తుంది. వారికి కావల్సిన వసతి సదుపాయాలను ప్రత్యేకంగా సమకూర్చాలి. సీహెచ్‌సీ వైద్యవిధానపరిషత్ పరిధిలో పనిచేస్తోంది. ప్రతి నియోజకవర్గంలో 300 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయం.




# ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వెల్లడి



దర్శి (చైతన్యరథం): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వచ్చేనెల 1వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేస్తున్నట్లు దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు.

ఏడాది క్రితం మెగా మెడికల్ క్యాంపుని ఏర్పాటు చేశామని అందులో దాదాపు 5,000 మంది వివిధ వైద్య పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు అందుకున్నారని గుర్తు చేశారు. తిరిగి మరోసారి పెద్ద ఎత్తున మరో ఉచిత మెగా మెడికల్ క్యాంపును అన్ని విభాగాల డాక్టర్లతో ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ అవకాశాన్ని దర్శి నియోజకవర్గంలోని ప్రజానీకం రాజకీయ, కుల, మతాలకతీతంగా పాల్గొని వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ మెగా మెడికల్ క్యాంపులో గుండె, చాతీ, నరములు, గైనిక్, చిన్నపిల్లల డాక్టర్లు, జనరల్ మెడిసిన్ డాక్టర్లు ఇలా వివిధ విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులచే మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఆరోగ్యం పట్ల ప్రజలు నిర్లక్ష్యం వహించవద్దని ఆమె సూచించారు. ఏదైనా పెద్ద వ్యాధులకు సంబంధించి అవసరమైన వైద్యము ఆపరేషన్లు వంటివి అవసరమైతే ఎన్టీఆర్ వైద్య సేవ, ప్రభుత్వం నుండి కూడా తగిన ఆర్థిక సాయం అందించేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఆమె ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు.

# కరువు సీమకు కల్పతరువు సత్యసాయి తాగునీటి పథకం

## పరిరక్షించాలని అసెంబ్లీలో గళమెత్తిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందూరరెడ్డి

పుట్టపర్తి (చైతన్యరథం): రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా తాగునీరు కల్పించాలని త్రాగునీటి కొరత తగ్గించాలనే ఉద్దేశ్యంతో ఆనాడు సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టును తీసుకొచ్చారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి వివరించారు. గురువారం అసెంబ్లీ సమావేశాల్లో సత్యసాయి తాగునీటి పథకంలో ఎదురవుతున్న ఇబ్బందులు, కార్మికుల సమస్యలను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సమావేశంలో ప్రస్తావించారు. కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రాంతంలో నీటి దాహార్తిని తీర్చడానికి సత్యసాయి వాటర్ ప్రాజెక్టును ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల దాహార్తిని తీర్చడానికి 1997లో ప్రారంభించారన్నారు. ఈ ప్రాజెక్టు కింద 273 వ్యక్తిగత ప్రాజెక్టులు 19 ఇతర స్కీములు మరో 5 మిగతా స్కీమ్ లు కొనసాగుతున్నాయన్నారు. ఇందులో 1341 గ్రామాలకు 16.41 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు అందిస్తోందన్నారు. అయితే ఈ సత్యసాయి ప్రాజెక్టును ఈ మధ్య జిల్లా పరిషత్ బోర్డుకు అప్పగించడం వల్ల ప్రజలకు సక్రమంగా నీటి సరఫరా జరిగే అవకాశం తక్కువగా ఉందన్నారు. జిల్లా పరిషత్ కింద ఈ ప్రాజెక్టు ఉంటే నిర్వహించడం కూడా ఎంతో కష్టమన్నారు. ప్రభుత్వం తక్షణం సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టును జిల్లా



పరిషత్ నుంచి తిరిగి సత్యసాయి తాగునీటి పథకంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అందులో పని చేస్తున్న 596 మంది కార్మికులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు.


## సహకార ఉద్యోగులకు తీపి కబురు

అమరావతి (చైతన్యరథం): ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగుల పలు డిమాండ్ల పరిష్కారానికి సీఎం చంద్రబాబు, సహకార శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సానుకూలత వ్యక్తం చేయడం సంతోషకర పరిణామం. పీఏసీఎస్ ఉద్యోగులకు గ్రాడ్యూటీని రూ. 2 లక్షల నుంచి రూ.4 లక్షలకు పెంచడం, ఉద్యోగుల జీతాలను 20 శాతం పెంపుతో మధ్యంతర భృతి చెల్లించడం, ప్రతి ఉద్యోగికి మెడికల్ హెల్త్ ఇన్సూరెన్సు ఫథకాన్ని అమలు చేయాలన్న నిర్ణయాలు ఉద్యోగులకు ఎంతో ఊరట కలిగించాయి. ప్రభుత్వం నియమించిన హైలెవల్ కమిటీ ఇతర



సమస్యల పరిష్కారంలో సానుకూలంగా వ్యవహరిస్తుందని ఆశిస్తున్నారు.

# కూటమి పాలనలోనే సహకార ఉద్యోగులకు మేలు




ఏలూరు (చైతన్యరథం): సహకార సంఘాల్లో ఉద్యోగులు పోరుబాట ముగిసింది. ఏ ప్రభుత్వంలోను పొందలేని ప్రయోజనాలను ఎట్టకేలకు కూటమి ప్రభుత్వంలో సాధించుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సొసైటీల కం ప్యూటరీకరణను చేపట్టారు. దీంతో ఉద్యోగులపై పని భారం పెరిగింది. మరోవైపు ధాన్యం కొనుగోలు సేకరణ, పెండింగ్ బకాయిల వసూళ్లతో క్షేత్రస్థాయిలో ఉద్యోగుల అరకొర జీతాలతో ఇబ్బందులు పడుతున్నారు. రెండు నెలలుగా వివిధ రూపాల్లో ఆందోళన చేపట్టిన ఉద్యోగులు ఇటీవల నిరవధిక సమ్మెకు దిగడంతో ప్రభుత్వం వారి కోర్కెలను సానుకూల వాతావరణంలో పరిష్కరించడానికి అంగీకరించింది. దీంతో బుధవారం సమ్మెను విరమించి విధులకు హాజరయ్యారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 257 సహకార సంఘాలున్నాయి. ఇందులో పర్మి నెంట్‌గా చేసే వివిధ హోదాల్లో 1200 మంది ఉద్యోగు లు పనిచేస్తున్నారు. వీరి డిమాండ్లను గత వైసీపీ ప్రభు త్వం కనీసం పట్టించుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సహకార ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దశల వారీగా ప్రయోజనాలు నెరవేర్చుతోంది. ఉద్యోగ విరమణ పొందాక ఇప్పటివరకు ప్రభుత్వం వారికి రూ.రెండు లక్షలనే గ్రాడ్యూటీగా చెల్లిస్తోంది. ఈ ఆందోళన ఫలితంగా వారు రూ.నాలుగు లక్షలు గ్రాడ్యూ టీని పొందనున్నారు. రెట్టింపు మొత్తం ఇవ్వడానికి సాను కూలంగా ప్రభుత్వం అంగీకరించింది. త్వరలో విధి విధానాలను రూపొందించనున్నారు. జీతంపై 20 శాతం పెంపుదలకు అంగీకారం కుదిరింది. ఇప్పుడు సర్వీసులో ఉన్న ఉద్యోగులు కనీసం రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకు జీతంగా పొందుతున్నారు. ప్రభుత్వం జీతం పెంపు దలకు అంగీకరించడంతో కనీసంగా రూ.నాలుగు వేల నుంచి రూ.ఆరు వేల వరకు జీతాలు పెరగనున్నాయి.

### ఆరోగ్య బీమాతో మరింత ధీమా..

సహకార సంఘాల్లో పనిచేసే ఉద్యోగులకు ఇప్పటి వరకు రూ.రెండు లక్షల వరకే బీమా సౌకర్యం అమలవుతుండగా దీనిని రూ.రెండు లక్షల నుంచి రూ.ఐదు లక్షల వరకు పరిమితిని పెంచారు. అనుకోని రీతుల్లో ప్రమాదాల్లో చిక్కుకున్న ఉద్యోగులకు ఈ బీమా పెంపు మరింత ధీమా ఇవ్వనుంది.

# తిరుమలలో భక్తుల కోసం ఉచిత బస్సు సర్వీసులు

తిరుపతి (చైతన్యరథం): తిరుమలలో భక్తుల కోసం ఉచిత బస్సు సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. శ్రీవారి ధర్మ రథాలు కొండపై భక్తుల సేవలో కొనసాగుతున్నాయి. ప్రతి రోజూ 300 ట్రిప్పులు అందుబాటులో ఉంటాయి.. రోజుకు 60వేలమంది భక్తులు ఈ సేవల్ని ఉపయోగించుకుంటున్నారు. భక్తులు ట్యాక్సీలకు డబ్బులు ఖర్చు చేయకుండా ఉచితంగానే ఈ బస్సుల్లో ప్రయాణం చేయొచ్చు. ఈ మేరకు టీటీడీ కొత్తగా డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేసింది. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం టీటీడీ నిర్వహిస్తున్న శ్రీవారి ధర్మ రథాలు (ఉచిత బస్సు సేవలు) డిజిటల్ డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటుతో మరింత ప్రజాదరణ పొందుతున్నాయి. బస్సులు వచ్చే సమయాన్ని భక్తులు ముందుగానే తెలుసుకునేలా డిజిటల్ డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల వేచిచూసే సమయం తగ్గి, ఉచిత రవాణా సేవలను విస్తృతంగా వినియోగిస్తున్నారు. ప్రస్తుతం తిరుమలలో మొత్తం 12 ఆధునిక ఎలక్ట్రిక్ బస్సులు ఈ సేవలో ఉన్నాయి. రోజుకు సగటున 300 ట్రిప్పులు నిర్వహిస్తూ, ఒక్కో ట్రిప్పు సుమారు 6.5 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తోంది. ఈ విధానం దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాల్లో భక్తుల కోసం ప్రత్యక్ష బస్సు సమాచారం అందించే తొలి సాంకేతిక ప్రయోగంగా నిలుస్తోంది.

# సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగుల్లో వణుకు



ఒంగోలు (చైతన్యరథం): జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగుల్లో వణుకు మొదలైంది. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో ఆ సంస్థలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే ఆ విభాగం అధికారులు సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఆ సందర్భంగా గుర్తించిన లోటుపాట్లకు సంబంధించి వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఏకంగా 67 మంది బ్యాంకు ఉద్యోగులకు నోటీసులు ఇవ్వడంతో కల వరం మొదలైంది. గత వైసీపీ హయాంలో డీసీసీబీలో భారీగా అక్రమా లు, అవకతవకలు చోటుచేసుకున్నాయని ప్రస్తుత ప్రభుత్వానికి ఫిర్యా దులు అందిన నేపథ్యంలో వివిధ స్థాయిల్లో విచారణలు జరుగుతున్న విషయం విదితమే. అందులో భాగంగా ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాలతో ఒంగోలులోని విజిలెన్స్ విభాగం ఏఎస్పీ పర్యవేక్షణలో ఆ శాఖ అధికారులు డీసీసీబీకి చెందిన పలు రికార్డులను పరిశీలించారు. గతంలో అధికారులతో కూడిన త్రిసభ్య కమిటీ విచారణలో గుర్తించిన అంశాలను కూడా విజిలెన్స్ అధికారులు పరిశీలించినట్లు సమాచారం.

### రుణాల మంజూరులో భారీగా అక్రమాలు

బ్యాంకుకు చెందిన వివిధ బ్రాంచిల ద్వారా వైసీపీ ప్రభుత్వకాలంలో మంజూరు చేసిన రుణాలలో భారీగా అక్రమాలు జరిగాయని విజిలెన్స్ అధికారులు గుర్తించినట్లు తెలిసింది. ప్రధానంగా జగనన్న పాలవెల్లువ, జగనన్న తోడు, ఫిష్ ఆంధ్ర, పొదుపు మహిళా గ్రూపుల రుణాలతోపాటు వ్యవసాయ రుణాలు, ఇతరత్రా ఉన్నట్లు సమాచారం. కోట్లాది రూపాయలకు సంబంధించి రికవరీలు లేకపోవడం కూడా అక్రమాలు జరిగాయన్న అనుమానాలకు ఊతం ఇస్తోంది. ఈనేపథ్యంలో బాధ్యులైన ఉద్యోగులను విచారించాలని విజిలెన్స్ అధికారులు నిర్ణయించుకున్నారు. వివిధ రుణాల మంజూరులో బ్రాంచి మేనేజర్లు, సూపర్‌వైజర్ కీలకం కావడంతో వారిని విచారించేందుకు సిద్ధమయ్యారు. వారందరినీ వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని, సంబంధిత రికార్డులను కూడా వెంట తీసుకురావాలని కోరారు. ఈ మేరకు సదరు ఉద్యోగుల వివరాలతో పీడీసీసీ బ్యాంకు సీఈవోకు విజిలెన్స్ ఒంగోలు ఏఎస్పీ కె.శ్రీనివాసరావు రెండ్రోజుల క్రితం నోటీసు ఇచ్చారు. బ్యాంకు ఉన్నతాధికారులు సదరు ఉద్యోగులకు పంపారు. ఇదిలా ఉండగా సహకార శాఖ పరంగా ప్రభుత్వ ఆదేశాలతో డీసీసీబీపై చేపట్టిన సెక్షన్ 51 విచారణ ఇంకా పూర్తికాలేదు. తొలుత 4 నెలలు సమయం ఇచ్చి, అనంతరం మరో 2 నెలలు పొడిగించారు. ఆ గడువు పూర్తయినప్పటికీ విచారణ మాత్రం కొలిక్కి రాకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.




శంకర నేత్రాలయ. భారతదేశంలోని ఒక ప్రముఖ సూపర్-స్పెషాలిటీ కంటి ఆసుపత్రి. చెన్నైలో ప్రధాన కార్యాలయంతో పాటు దేశవ్యాప్తంగా అనేక శాఖలను కలిగి ఉంది. డాక్టర్ ఎస్ఎస్ బద్రీనాథ్ స్థాపించిన ఈ సంస్థ నాణ్యమైన కంటి సంరక్షణ కల్పించడంతో పాటు పేదలకు సరసమైన చికిత్స అందిస్తోంది. అత్యుత్తమ కంటి వైద్యం, ఎమర్జెన్సీ ఐ కేర్, మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది.



# అంధత్వ నిర్మూలనకు అలుపెరుగని కృషి

SANKARA EYE FOUNDATION

## శంకర నేత్రాలయకు ప్రవాసాంధ్రుల చేయూత

### ఆహూతులను అలరించిన నృత్య ప్రదర్శనలు

వాషింగ్టన్ డీసీ: భారత్‌లో అంధత్వ నివారణకు అవిరళ కృషి చేస్తున్న శంకర నేత్రాలయానికి నిధుల సేకరణ కార్యక్రమం మెట్రో ప్రాంతంలో విజయవంతమైంది. మొత్తం $150,000 సేకరించారు. సంస్కృతి, కరుణను ప్రతిబింబించేలా జరిగిన వేడుకకు చాప్టర్ వైస్ ప్రెసిడెంట్ రమణ రెడ్డి మద్దికుంట, 'కాప్' మాజీ సభ్యుడు తిరుమలరెడ్డి మునుకుంట్ల నాయకత్వం వహించారు. శాస్త్రీయ, సంప్రదాయ నృత్య కళలతో సేవా భావాన్ని మేళవిస్తూ ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక అకాడమీలకు చెందిన యువకులు, వయోజన నర్తకులు తమ అద్భుత ప్రదర్శనలతో ఆహుతులను మంత్రముగ్ధులను చేశారు. సాంస్కృతిక బృంద సభ్యురాలు లక్ష్మీబాబు సమన్వయంతో నృత్య ప్రదర్శనలు క్రమబద్ధంగా జరిగాయి. గౌరవ అతిథిగా హాజరైన ఎస్‌వీ ఆచార్య ప్రోత్సాహకర సందేశంతో కార్యక్రమానికి మరింత గౌరవం చేకూర్చారు. అలాగే 11 మంది ఎంఈఎస్‌యు స్పాన్సర్ల మద్దతు ఈ



కార్యక్రమ విజయవంతంలో కీలక పాత్ర పోషించింది.

సెల్వ&ప్రతిభ జయరామన్, భువనేశ్ బూజాల, భానుమతి రామకృష్ణ, శ్రవణ్ పడూరు, కృష్ణకాంత్ కుచ్చులకంటి, ప్రవీణ్ పాల్రెడ్డి, రఘు పాల్రెడ్డి, వెంకట్ దోమా, తిరుమల మునుకుంట్ల, రఘు జువ్వాది... వీరి ఆర్థిక, కార్యనిర్వహణ సహకారం కార్యక్రమాన్ని విజయవంతం చేసింది.

ఎస్ఎస్‌యూఎస్‌ఏ నేషనల్, డి.సి. మెట్రో చాప్టర్ సభ్యులు విశిష్ట సహకారం అందించారు. నీలిమ గడ్డమనుగు, కృష్ణరాజ్ భట్, సౌమ్య నారాయణన్, డి.సి. చాప్టర్ నాయకులు బాలాజీ రాధాకృష్ణన్, హరితరెడ్డి, అర్జున్ కామిశెట్టి, దిలీరాజ్ చాంతివేలు, రూపేష్ చిన్నకంపల్లి, కార్తిక్ గౌడ్ కృషి ప్రశంసనీయం. శంకర నేత్రాలయ యూఎస్‌ఏ (ఎస్ఎన్‌యూఎస్‌ఏ)కు చెందిన బాలరెడ్డి ఇందుర్తి నాయకత్వం, బోర్డు ఆఫ్ ట్రస్టీస్ సభ్యుల మార్గదర్శకత్వం విజయానికి ఆధారమైంది. ట్రెజరర్ మూర్తి రేకపల్లి లాజిస్టిక్స్ నిర్వహణలో విశేష కృషి చేశారు. మీడియా సహకారం అందించిన గిరి కోటగిరి సేవలు అభినందనీయం.

కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువ వాలంటీర్లు, మీడియా, ఫొటోగ్రఫీ బృంద సభ్యులందరికీ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాస్టర్ ఆఫ్ సెరిమనీగా వ్యవహరించిన శ్రియా బాబు తన చక్కని వ్యాఖ్యానంతో కార్యక్రమాన్ని చురుగ్గా, సమర్థవంతంగా ముందుకు నడిపించారు.

సమీకరించిన నిధులను శంకర నేత్రాలయ లక్ష్యమైన... అవసరమైన వారికి నాణ్యమైన నేత్ర వైద్య సేవలు అందించేందుకు వినియోగిస్తారు. ఈ వేడుక కేవలం కళలు, సంస్కృతిని ప్రతిబించడమే కాకుండా, సమాజానికి తిరిగి ఇవ్వాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరి హృదయంలో మరింత బలంగా నాటింది.





# మహిమాన్వితుడు శ్రీశార్వరి

చెన్నై: మద్రాస్ విశ్వవిద్యాలయానిది 99 సంవత్సరాల చరిత్ర. అటువంటి చారిత్రక విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖ వుండటం తెలుగు వారికి ఎంతో గర్వకారణం. ఆచార్య విస్తాలి శంకరరావు తెలుగు శాఖాధ్యక్షులుగా పాఠ్యాంశాలు, పరిశోధనలే కాకుండా తరచు జాతీయ, అంతర్జాతీయ సాహితీ సదస్సులు నిర్వహించడం ఎంతో ముదావహం. మధురై కామరాజ్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య జొన్నలగడ్డ వెంకటరమణ ఇటీవల "విశ్వర్షి వాసిలి వసంతకుమార్ వాఙ్మయం-దృక్పథాలు" శీర్షికన అంతర్జాతీయ సదస్సు నిర్వహించి తెలుగు భాష పట్ల వున్న అభిమానాన్ని చాటుకున్నారు.

ఆచార్య శంకరరావు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25న "మాస్టర్ శార్వరి సాహిత్యం-సమాలోచన" అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సులో దాదాపు వంద మందికి పైగా సాహితీవేత్తలు పత్రాలను సమర్పించడమే కాకుండా స్వయంగా పాల్గొని శ్రీశార్వరి రచనలు, కవితా సంపుటాలపై ప్రసంగిస్తున్నారు.

వజ్రానికి ఎలా బహుముఖాలు వుంటాయో మా నాన్న గారూ అంతే. అయినప్పటికీ సాదాసీదా మనిషే అంటాను. మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. మా తాతయ్య గారికి కులవృత్తి తప్ప చదువు పట్ల పెద్ద ఆసక్తి లేదు. ఆ కారణంగా పరీక్షల ఫీజు కట్టడానికి డబ్బులులేక ఎంఏ (ఇంగ్లిషు) మధ్యలోనే ఆపేశారు. తెనాలి రైల్వే స్టేషన్లో పునుగులు అమ్మడం, ప్రింటింగ్ ప్రెస్‌ల్లో పుస్తకాలు కట్టలు కట్టడం, ప్రూఫ్‌లు దిద్దడం, పత్రికల్లో అడపాదడపా కథలు, కవితలు రాసి పది పరక సంపాదించడం...

ఇదీ పాతిక సంవత్సరాల శార్వరి. పెళ్ళయ్యేనాటికి కొన్ని రొమాంటిక్ నవలలు, మరికొన్ని చారిత్రక నవలలు నాన్నగారి ఖాతాలో ఉన్నాయి. వృత్తి రీత్యా ఆంధ్రప్రభలో సబ్ ఎడిటర్‌గా కెరీర్ మొదలుపెట్టి అసిస్టెంట్ ఎడిటర్‌గా రిటైర్ అయ్యారు.

**- రమణ, శ్రీశార్వరి చిన్నబ్బాయి**

## 'నాట్స్' ఇమ్మిగ్రేషన్ అవగాహన సదస్సుకు

# విశేష స్పందన

నార్త్ అమెరికా: ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ప్రవాస తెలుగువారి సంక్షేమం కోసం నిరంతరం చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా 'ఆస్క్ ఆన్ అటార్నీ' పేరుతో ఆన్‌లైన్ వెబినార్ నిర్వహించింది. ఇమ్మిగ్రేషన్, వీసా సంబంధిత క్లిష్టమైన సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈ సదస్సులో సుమారు 50 మందికి పైగా ప్రతినిధులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి కిరణ్ మందాడి అనుసంధాకర్తగా వ్యవహరించి చర్చను సమర్థవంతంగా నడిపించారు. నాట్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ బిందు యలమంచిలి, న్యూజెర్సీ చాప్టర్ జాయింట్ కో-ఆర్డినేటర్ ప్రసాద్ టేకి తోడ్పాటుతో ఈ వెబినార్ మరింత ఉపయుక్తంగా సాగింది.

ప్రస్తుతం మారుతున్న ఇమ్మిగ్రేషన్ నిబంధనలను ప్రముఖ ఇమ్మిగ్రేషన్ అటార్నీ భాను ఇలింద్ర సుదీర్ఘంగా వివరించారు. ముఖ్యంగా ఈ నెల విడుదలైన వీసా బులెటిన్‌లోని మార్పులను విశ్లేషించడంతో పాటు రాబోయే 2026 హెచ్-1బి ఫైలింగ్ ప్రక్రియలో అనుసరించాల్సిన కొత్త నిబంధనలపై ప్రవాసులకు స్పష్టత నిచ్చారు. అనంతరం గంటకు పైగా సాగిన ప్రశ్నోత్తరాల సెషన్‌లో అటార్నీ భాను ఓపికగా సమాధానాలిచ్చారు. ఈబీ-5 గ్రీన్‌కార్డ్ విధానం, స్టేటస్ మార్పు, వేతనాల వర్గీకరణ, అడ్వాన్స్ పెరోల్ ద్వారా ప్రయాణాలు, వీసా అపాయింట్‌మెంట్ స్లాట్ల లభ్యత, హెచ్-4 వీసా ఫైలింగ్ వంటి అనేక అంశాలపై ఉన్న స్పష్టమైన అవగాహన కల్పించారు.

నాట్స్ చైర్మన్ కిషోర్ కంచర్ల, నాట్స్ ప్రెసిడెంట్ శ్రీహరి మందాడిల మార్గదర్శకత్వంలో సదస్సు జరిగింది. నాట్స్ నాయకులు శ్రీకాంత్ పొనకాల, రాకేష్ వేలూరు, శ్రీనివాస్ మెంటా తదితరుల సమన్వయం సదస్సుకు బాగా దోహదపడింది.



# భగవంతుడా ఏంటిది?

## తొమ్మిదేళ్ల బాలికకు హార్ట్ ఎటాక్!



చిన్నారుల్లో పెరుగుతున్న గుండెపోటు మరణాలు తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా రాజస్థాన్ రాష్ట్రంలో ఓ తొమ్మిదేళ్ల చిన్నారి పాఠశాల ఆవరణలోనే కుప్పకూలి మరణించింది. నాగౌర్ జిల్లా గోటన్ ప్రాంతానికి చెందిన రాజేంద్ర బపేడియా కుమార్తె దివ్య (9) స్థానిక ఇంటర్నేషనల్ స్కూల్లో ఐదో తరగతి చదువుతోంది. ఈ నెల 23న జరిగిన ఈ హృదయ విదారక ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

**ప్రేయర్‌లోపు విషాదం**

సోమవారం ఉదయం దివ్య ఎప్పటిలాగే ఉత్సాహంగా పాఠశాలకు వెళ్ళింది. ఉదయం ప్రార్థన సమయం కంటే ముందే స్కూల్‌కు చేరుకోవడంతో, తోటి విద్యార్థులతో కలిసి ఆటలాడుకుంటోంది. ఆడుతున్న క్రమంలోనే దివ్య ఉన్నట్టుండి స్పృహ తప్పి పడిపోయింది. ఆందోళన చెందిన పాఠశాల యాజమాన్యం తక్షణమే ఆమెను సమీపంలోని ఆసుపత్రికి తరలించింది. అయితే అప్పటికే ఆ చిన్నారి ప్రాణాలు కోల్పోయిందని వైద్యులు నిర్ధారించారు.

# ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రధాని మోదీ క్రేజ్..

## 10 కోట్ల ఫాలోవర్లతో వరల్డ్ రికార్డు




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాదరణ రోజురోజుకూ అంతర్జాతీయ స్థాయిలో శిఖరాగ్రానికి చేరుతోంది. కేవలం ప్రత్యక్ష రాజకీయాల్లోనే కాకుండా సామాజిక మాధ్యమాల్లో కూడా ఆయన తన హవాను కొనసాగిస్తున్నారు. తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రధాని మోదీ ఒక అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ఆయన్ను ఫాలో అవుతున్న వారి సంఖ్య 10 కోట్ల (100 మిలియన్లు) మార్కును అధిగమించింది. ప్రపంచవ్యాప్తంగా ఏ రాజకీయ నాయ కుడికీ లేని స్థాయిలో ఇంతటి భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న ఏకైక గ్లోబల్ లీడర్‌గా మోదీ రికార్డు పుటల్లోకి ఎక్కారు.

**ప్రపంచ నేతలతో పోలిస్తే తిరుగులేని ఆధిపత్యం**

సోషల్ మీడియా గణాంకాలను పరిశీలిస్తే ఇతర దేశాల అధ్యక్షులు ప్రధాని మోదీ దరిదాపుల్లో కూడా లేరని స్పష్టమవుతోంది. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడిగా ఉన్న డొనాల్డ్ ట్రంప్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 4.3 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. అంటే ట్రంప్ కంటే మోదీకి రెండు రెట్లు అధికంగా ఫాలోయింగ్ ఉండటం గమనార్హం. వీరి తర్వాత ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో 1.5 కోట్లు, బ్రెజిల్ అధ్యక్షుడు 1.4 కోట్లు, తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగన్ 1.1 కోట్లు, అర్జెంటీనా అధ్యక్షుడు జేవీయర్ మిలీ 64 లక్షల మంది ఫాలోవర్లను కలిగి ఉన్నారు. భారత ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ప్రస్తుతం 1.2 కోట్ల మంది ఫాలోవర్లు మాత్రమే ఉన్నారు.

## ఎన్‌సీఈఆర్‌టీ వివాదంపై

# ప్రధాని మోదీ అసంతృప్తి

న్యూఢిల్లీ: జాతీయ విద్యా పరిశోధన–శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) 8వ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంలో 'న్యాయవ్యవస్థలో అవినీతి'ని పాఠ్యాంశంగా చేర్చడం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై భారత ప్రధాని నరేంద్రమోదీ అసంతృప్తి వ్యక్తం చేశారట. ప్రభుత్వంలోని విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. 'వీటన్నింటినీ ఎవరు పర్యవేక్షిస్తున్నారు?.. బాధ్యులను గుర్తించారా?' అని మోదీ ప్రశ్నించారట.

ఇక ఈ విషయంపై కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విచారం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'మేము న్యాయ వ్యవస్థకు అత్యున్నత స్థానం ఇచ్చాం. న్యాయ వ్యవస్థను కించపరచాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి ఇసుమంత కూడా లేదు. మేము ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్నాము. న్యాయ వ్యవస్థ తీసుకున్న నిర్ణయంతో ఏకీభవిస్తున్నాము. జరిగిన దానికి నేను ఎంతో చింతిస్తున్నా' అని అన్నారు.



**సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం..**

ఎన్‌సీఈఆర్‌టీ వివాదంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది జ్యుడీషియరీపై ప్రణాళికాబద్ధమైన, లోతైన దాడిగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అభివర్ణించారు. న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ఈ భూమ్మీద ఎవరినీ అనుమతించనని తేల్చిచెప్పారు. బుక్‌పై నిషేధం విధించారు. అన్ని కాపీలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాదు.. ఆన్‌లైన్ ద్వారా పుస్తకం మొత్తం లేదా దాని భాగాలను షేర్ చేయటంపై కూడా చీఫ్ జస్టిస్ నిషేధం విధించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి, ఎన్‌సీఈఆర్‌టీ ఛైర్మన్‌కు నోటీసులు జారీ చేసింది.

# జయలలితను సీఎం చేస్తానని నాడే శపథం చేశా

## *శశికళ సంచలన వ్యాఖ్యలు*



చెన్నై: తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి వి.కె. శశికళ తాజాగా రామనాథపురంలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొని సంచలన వ్యాఖ్యలు చేశారు. జయలలిత రాజకీయ ప్రస్థానం ప్రారంభం నుంచి ఆమె మరణం వరకు జరిగిన అనేక నాటకీయ పరిణామాలను శశికళ తొలిసారిగా బహిరంగంగా పంచుకున్నారు. ముఖ్యంగా 1987లో జరిగిన ఒక సంఘటన తనను రాజకీయాల వైపు నడిపించిందని ఆమె పేర్కొన్నారు.

**అవమానం నుండి పుట్టిన శపథం**

1987లో ఏఐఏడీఎంకే ఫౌండర్ ఎంజీఆర్ అంత్యక్రియల సమయంలో జయలలితకు తీవ్ర అవమానం జరిగిందని శశికళ గుర్తు చేసుకున్నారు. ఎంజీఆర్ భౌతికకాయానికి నివాళులర్పించేందుకు వచ్చిన జయలలితను ఆర్.ఎం. వీరప్పన్ మద్దతుదారులు వాహనం పైనుంచి కిందకు నెట్టేశారని, ఆ సమయంలో తాను ఆమెను పట్టుకుని ఆదుకున్నానని చెప్పారు. ఆ క్షణమే, అవమానించిన వారి ముందే జయలలితను ముఖ్యమంత్రిని చేసి చూపిస్తానని తాను శపథం చేసినట్లు వెల్లడించారు. రాజకీయాలు వద్దని జయలలిత వెనకడుగు వేసినా, ధైర్యం చెప్పి ఆమెను నడిపించానని శశికళ తెలిపారు.

**మరణంపై ఆరోపణలు.. పదవిపై క్లారిటీ**

2016లో జయలలిత అనారోగ్యం, మరణం చుట్టూ అల్లుకున్న వివాదాలపై శశికళ స్పందించారు. 72 రోజుల చికిత్స తర్వాత కోలుకుంటున్న సమయంలో ఊహించని విధంగా గుండెపోటు వచ్చిందని, ఆమె మరణానికి తానే కారణమంటూ జరిగిన ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. జయలలిత మరణించిన రాత్రే మంత్రులు తనను సీఎం కావాలని కోరినా, అంత్యక్రియలకే ప్రాధాన్యత ఇచ్చి పన్నీర్‌సెల్వంను పదవిలో కొనసాగనిచ్చానని స్పష్టం చేశారు.

**పన్నీర్‌సెల్వం, పళనిసామి నియామకం వెనుక..**

పన్నీర్‌సెల్వం పాలనపై ఫిర్యాదులు రావడంతోనే తాను బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమయ్యానని, ఆ నిర్ణయం ఆయనకు తెలిసే జరిగిందని శశికళ పేర్కొన్నారు. అయితే ఆ తర్వాత ఆయన 'ధర్మయుద్ధం' పేరిట తిరుగుబాటు చేయడం ఆయనకే నష్టమని వ్యాఖ్యానించారు. చివరగా... కోర్టు తీర్పు నేపథ్యంలో అన్నాడీఎంకే ప్రభుత్వం పడిపోకూడదనే ఉద్దేశంతోనే పళనిసామిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టి తాను జైలుకు వెళ్లానని శశికళ వివరించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తమిళ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

# సినిమాలు, మీమ్స్‌తో ఎవర్నీ కించపరచొద్దు: సుప్రీంకోర్టు

కళలు, సినిమాలు, ప్రసంగాలు లేదా మీమ్స్ ముసుగులో ఏ వర్గాన్నీ, ఏ సమాజాన్నీ అవమానించడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మతం, కులం, భాష, ప్రాంతం ఆధారంగా ఎవరినైనా దూషించడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని తేల్చిచెప్పింది. ఓటీటీలో విడుదలకు సిద్ధమైన 'ఘూస్‌ఖోర్ పండాట్' అనే సినిమా టైటిల్‌పై దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ భుయన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.

రాజ్యాంగ పదవుల్లో ఉంటే మరింత బాధ్యత..

విచారణ సమయంలో వివాదాస్పదంగా ఉన్న సినిమా టైటిల్‌ను మార్చేందుకు నిర్మాతలు అంగీకరించడంతో కేసు ముగిసింది. అయితే ఈ సందర్భంగా రాజ్యాంగ సూత్రాలను మరోసారి స్పష్టంగా గుర్తుచేయాల్సిన అవసరం ఉందని జస్టిస్ భుయన్ అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ పీఠికలో ఉన్న 'సోదరభావం' అనే భావన అత్యంత కీలకమైనదని, పౌరులంతా భేదాలు మరిచి పరస్పరం గౌరవించుకోవాలని ధర్మాసనం సూచించింది.

ముఖ్యంగా ఉన్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు రాజ్యాంగాన్ని రక్షిస్తామని ప్రమాణం చేసినందున, సమాజంలో సోదరభావాన్ని కాపాడాల్సిన బాధ్యత వారిపై మరింత ఎక్కువగా ఉంటుందని కోర్టు గుర్తుచేసింది. రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛను ఇతరులను అవమానించేందుకు ఏమాత్రం వాడుకోకూడదని హెచ్చరించింది.

నచ్చకపోతే చూడకండి..

ఒక దర్శకుడు సమాజానికి సందేశం లేదా వినోదం అందించాలనే ఉద్దేశంతో సినిమా తీస్తాడని, అది అతని భావ ప్రకటనా స్వేచ్ఛలో భాగమని న్యాయస్థానం పేర్కొంది. సెన్సార్ బోర్డు అనుమతి పొందిన సినిమాల ప్రదర్శనను బెదిరింపులు, భౌతిక దాడుల ద్వారా అడ్డుకోవడం తీవ్రమైన నేరమని స్పష్టం చేసింది. ఇలాంటి చర్యలు సమాజంలో అశాంతికి దారితీస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది. "సినిమా నచ్చకపోతే చూడటం మానేయండి. అంతేగానీ వారిని బెదిరింపులకు గురిచేయడం చట్టబద్ధం కాదు" అని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది.



# ఉగ్రవాదం ఎక్కడున్నా శాంతికి ముప్పే

- ఆ రక్కసిపై సమన్వయంతో పోరాడాలి
- ఇజ్రాయెల్ పార్లమెంటులో మోదీ ప్రసంగం
- గాజా శాంతి ప్రణాళికకు మద్దతు
- మోదీకి కనెసెట్ అత్యున్నత పురస్కారం

మానం ఉగ్రభూతంపై ప్రపంచ దేశాలు ఉమ్మడిగా పోరాడాల్సిన ఆవశ్యకతను ప్రధాన మోదీ మరోసారి నొక్కిచెప్పారు. ఉగ్రవాదం ఎక్కడున్నా.. అది ప్రతిచోటా శాంతికి ముప్పుగా పరిణమిస్తుందన్నారు. గాజా శాంతి ప్రణాళికకు భారత్ తరపున ఆయన విస్పష్ట మద్దతు ప్రకటించారు. పశ్చిమాసియాలో దీర్ఘకాలం శాంతి నెలకొనేందుకు అది దోహదపడుతుందని విశ్వా సం వ్యక్తంచేశారు. ఇజ్రాయెల్ పార్లమెంటు(కనెసెట్)లో మోదీ ఈ మేరకు చరిత్రాత్మక ప్రసంగం చేశారు. తమ అత్యున్నత పురస్కారమైన స్పీకర్ ఆఫ్ కనెసెట్ మెడల్‌తో ఆయన్ను కనెసెట్ గౌరవించింది. రెండురోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఇజ్రాయెల్ చేరుకున్న మోదీ.. తొలుత దేశ ప్రధాన మంత్రి నెతన్యాహుతో కొంతసేపు భేటీ అయ్యారు. అనంతరం కనెసెట్‌ను ఉద్దేశించి మాట్లాడారు. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించే గౌరవం కల్పించనందుకు ధన్యవాదాలు తెలుపుతూ ప్రసుగాన్ని అరంభించి న ఆయన స్నేహం, గౌరవం. భాగస్వామ్యం అనే సందేశాన్ని తాను మోసుకొచ్చానన్నారు.



### మేమూ వేదన అనుభవించాం

ఇజ్రాయెల్‌లో 2023 అక్టోబరు 7న హమాస్ జరిపిన పాశవిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు మోదీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్రవాదాన్ని, పౌరుల హత్యలను ఏ కారణా లూ సమర్థించబోవన్నారు. ఉగ్రభూతం వల్ల భారత్ కూడా తీవ్ర వేదన అనుభవించిందని పేర్కొన్నారు. "26/11 ముంబయి దారుల్లో చాలామంది అమాయకులు ప్రాణాలు కోల్పోయాడు. వారిలో ఇజ్రాయెలీలూ ఉన్నారు. ఇజ్రాయెల్ లాగే భారత్ కూడా ఉగ్రవాదాన్ని ఎంతమాత్రమూ సహించదు. ఆ రక్కసిలో పోరులో ద్వంద్వ ప్రమాణాలకు తావివ్వదు. సమాజాలను అస్థిర పరచడం, అభివృద్ధిని అడ్డుకోవడం, విశ్వాసాన్ని దెబ్బతీయడం వంటి లక్ష్యాల తో ఉగ్రవాదం పనిచేస్తుంది. దాన్ని అంతమొందించేందుకు ప్రపంచ దేశాలు సమన్వయంతో, సుస్థిరంగా కృషిచేయాలి. ఎందుకంటే ఉగ్రవాదం ఎక్కుడున్నా.. ఇది ప్రతిచోటా అంతికి ప్రమాదకరంగా మారుతుంది" అది పేర్కొన్నారు.

### ముందున్న దారిలో మరిన్ని సవాళ్లు

గాజా శాంతి ప్రణాళికకు భారత్ మద్దతిస్తున్నట్లు మోదీ ప్రకటించారు. ప్రాంతీయ శాంతికి అది భరోసానిస్తుందన్నారు. "భద్రతామండలి ఆమోదించిన గాజా శాంతి ప్రణాళిక ప్రాంతీ యంగా దీర్ఘకాలం శాంతిని నెలకొల్పుతుందని, ప్రజలందరికీ సముచిత న్యాయాన్ని అందిస్తుందని విశ్వసిస్తున్నాం. దానికి భారత్ మిద్దతు ఉంటుంది. పాలస్తీనా వివాదాన్ని పరిష్కరించేందుకూ ఈ ప్రణాళిక దోహదపడుతుందని మేం విశ్వసిస్తున్నాం. వివేకం, ధైర్యం, మానవత్వలతో చర్యలు చేపడదాం" అని మోదీ వ్యాఖ్యా నించారు. పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితుల గురించి కొన్నేళ్ల కిందట పలు దేశాలతో అబ్రహం ఒప్పందాలపై ఇజ్రాయె ల్ సంతకం చేయడం గురించి మోదీ ప్రస్తావించారు. "దీర్ఘకాలం సంక్షోభ పరిస్థితులతో అట్టుడికిన పశ్చిమాసియాకు అబ్రహాం ఒప్పందాలు కొత్త ఆశాకిరణంలా నిలిచాయి. ముందున్న దారి మరింత సవాళ్లతో కూడుకున్నది. అయినప్పటికీ ఆశతో ముందుకు వెళ్లడం ముఖ్యం" అని పేర్కొన్నారు.

### ఎఫ్‌టీఏ చర్చలు జరుగుతున్నాయి

భారత్-ఇజ్రాయెల్ మధ్య 2 వేల ఏళ్లకుపైగా కాలం నుంచి సంబంధాలు ఉన్నాయని మోదీ అన్నారు. "భారత్-ఇజ్రాయెల్ మధ్య భాగస్వామ్యం ఆయా దేశాల ప్రయోజనాలకే కాకుండా అంతర్జాతీయ స్థిరత్వానికీ కీలకం. ఇజ్రాయెల్ ప్రదర్శిస్తున్న తెగువ, సాధిస్తున్న విజయాలను భారత్‌లో అనేకమంది కొనియా డుతున్నారు. ఇరుదేశాల మధ్య రక్షణ భాగస్వామ్యానికి చాలా ప్రాధాన్యత ఉంది. ఇటీవలి ఏళ్లలో ద్వైపాక్షిక సరకు వాణిజ్యం చాలా ెంట్లు పెరిగింది. మరింత పెరుగుదలకు ఆస్కారం ఉంది. అందుకే ఇరుదేశాలు ప్రస్తుతం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ). కోసం చర్చలు జరుపుతున్నాయి" అని పేర్కొన్నారు. భారత ఆర్థిక వృద్ధిని, ఇజ్రాయెల్ సాంకేతిక సామర్థ్యాలను మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలోకెల్లా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ త్వరలోనే అవతరిస్తుంది. కాబట్టి రండు దేశాలూ కలిసికట్టుగా ముందు అని పిలుపునిచ్చారు.


### మోదీకి స్పీకర్ ఆఫ్ ది కనెసెట్ మెడల్

ప్రధాని మోదీని ఇజ్రాయెల్ పార్లమెంటు స్పీకర్ ఆఫ్ ది కనెసెట్ మెడల్‌తో సత్కరించింది. కనెనెట్ అందించే అత్యున్నత పురస్కారమిదే. భారత్-ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక సంబంరాల బలోపేతానికి మోదీ చేసిన కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ఆయనకు అందజేసినట్లు పార్లమెంటు తెలిపింది. మెడల్ అందుకున్న తొలి నేత మోదీయే. కనెనెట్ స్పీకర్ అమిర్ ఒహానా దీన్ని ప్రదానం చేశాడు. ఇజ్రాయెల్, పాలస్తీనా.. రెండు దేశాల నుంచీ అత్యున్నత పురస్కారాలు ఇందుకు అరుదైన నేతగా మోదీ నిలిచారు. విదేశీ నేత పాలస్తీనా ఇచ్చే అత్యున్నత పురస్కారమైన 'గ్రాండ్ కాలర్ ఆప్ ది స్టేట్ ఆఫ్ పాలస్తీనా'ను 2018లో ఆయన స్వీకరించారు.



# బికినీల్లో ఉన్న మహిళల మధ్య స్టీఫెన్ హాకింగ్!

## వివరణ ఇచ్చిన శాస్త్రవేత్త కుటుంబం





అమెరికా లైంగిక నేరగాడు ఎప్‌స్టీన్ కేసుకు సంబంధించిన ఫైల్స్ రేపుతున్న కలకలం కొనసాగుతూనే ఉంది. ఈ కేసుకు సంబంధించి అమెరికా న్యాయశాఖ విడుదల చేస్తున్న ఫైల్స్‌తో ప్రపంచవ్యాప్తంగా ప్రముఖులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దివంగత బ్రిటీష్ శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ పేరు కూడా ఈ ఫైల్స్ లో ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా విడుదలైన స్టీఫెన్ హాకింగ్ ఫొటో ఒకటి సంచలనం సృష్టిస్తోంది. దీంతో ఆయన కుటుంబం కూడా స్పందించాల్సి వచ్చింది. బికినీలు ధరించి ఉన్న ఇద్దరు మహిళల మధ్య స్టీఫెన్ హాకింగ్ కూర్చుని ఉన్న ఫొటో ఇది. లాంజ్ చెయిర్‌లో కూర్చుని ఆయన రిలాక్స్ అవుతున్నట్టు ఫొటోలో కనిపించింది. స్టీఫెన్ తల పక్కకు వాలిపోకుండా ఓ మహిళ పట్టుకున్నట్టు ఫొటోలో ఉంది. స్విమ్మింగ్ పూల్ వద్ద లేదా ఏదైనా రిసార్ట్ వద్ద ఈ ఫొటో తీసి ఉండొచ్చన్న అనుమానాలు ఉన్నాయి. అయితే, ఈ ఫొటోకు సంబంధించిన వివరాలేవీ విడుదల కాలేదు. ఈ నేపథ్యంలో స్టీఫెన్ హాకింగ్ కుటుంబం స్పందించింది. ఫొటో విషయంలో ఎలాంటి ఊహాగానాలకు తావు లేదని పేర్కొంది. ఫొటోలోని ఇద్దరు మహిళలు స్టీఫెన్ హాకింగ్ సహాయకులని వివరించింది. ఫొటోలోని ఇద్దరు మహిళలు అప్పటికే స్టీఫెన్ హాకింగ్ వద్ద సంరక్షకులుగా చాలా కాలంగా పనిచేస్తున్నారని ఆయన కుటుంబ ప్రతినిధి ఒకరు తెలిపారు.

# భారత్ విషయంలో వెనక్కు తగ్గిన కెనడా!

తమ దేశ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటోందంటూ భారత్‌పై గతంలో ఆరోపణలు గుప్పించిన కెనడా ప్రభుత్వం తాజాగా వెనక్కు తగ్గింది. భారత పర్యటన నేపథ్యంలో ప్రధాని కార్నీ కాస్త మెత్తపడ్డారు. భారత్‌కు కెనడా ప్రధాని బయలుదేరడానికి ముందు అక్కడి అధికార వర్గాలు కీలక వ్యాఖ్యలు చేశాయి. భారత్ జోక్యం చేసుకుంటోందని తాము విశ్వసించి ఉంటే కెనడా ప్రధాని భారత పర్యటనకు వెళ్లే వారు కాదని తెలిపాయి. 'ఈ విషయాలపై భారత్‌తో ఇప్పటికే చర్చించాం. ఇతరుల జోక్యాన్ని అడ్డుకునేం దుకు మా వద్ద పటిష్ట వ్యవస్థలు ఉన్నాయి. ఈ అంశాల గురించి నిత్యం ప్రస్తావిస్తూనే ఉన్నాం. ఈ దిశగా చర్చలు నిర్మాణాత్మకంగా సాగుతున్నాయి' అని అధికారి ఒకరు మీడియాతో వ్యాఖ్యానించా రు. తమ దేశ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని అస్సలు సహించ బోమని అధికారులు స్పష్టం చేశారు. అయితే, భారత్ విషయంలో తమ వైఖరి పూర్తిగా మారిందా? అనే విషయంలో మాత్రం అక్కడి అధికార వర్గాలు స్పష్టత ఇవ్వలేదని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. గతేడాది కెనడా నిఘా సేవల సంస్థ సీఎస్ఐఎస్ భారత్‌పై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కెనడాలో గూఢచర్యం వెనుక భారత ఏజెంట్లు ఉన్నారని ఆరోపించింది. కెనడా పౌరుడు, ఖలిస్థానీ వేర్పాటువాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యతో భారత ప్రభుత్వానికి సంబంధం ఉన్నట్టు ఆరోపించింది. అయితే, భారత్ ఈ ఆరోపణలను అప్పట్లో నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. అంతేకాకుండా భారత్‌లో ఉంటున్న పలువురు కెనడా దౌత్యవేత్తలనూ స్వదేశానికి తిరిగెళ్లిపోవాలని ఆదేశించింది. దీంతో, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరుకున్నాయి. కార్నీ ప్రధాని బాధ్యతలు చేపట్టాక ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాల పునరుద్ధరణకు ప్రయత్నాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో రేపు ప్రధాని కార్నీ భారత పర్యట నకు రానున్నారు. దౌత్య, వాణిజ్య బంధాలను బలోపేతం చేసుకు నే దిశగా భారత్‌లో పర్యటిస్తారు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడయ్యాక వేగంగా మారుతున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అగ్రరాజ్యంపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు కెనడా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, జపాన్‌లలోనూ కెనడా ప్రధాని పర్యటించనున్నారు.



# ట్రంప్ ప్రభుత్వానికి మరో షాక్...

**ఇష్టం వచ్చినట్టు అక్రమ వలసదారుల తరలింపు చట్ట విరుద్ధమని తేల్చిన కోర్టు**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆ దేశ న్యాయస్థానా ల్లో వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ప్రపంచ దేశాలపై సుంకాల విషయాల ఇప్పటికే కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు రాగా.. తాజాగా వలసదారుల విషయంలోనూ అదే అనుభవం ఎదురైంది. అక్రమ వలసదారులను వారికి సంబంధం లేని ఇతర దేశాలకు తరలించడాన్ని అక్కడి ఫెడరల్ కోర్టు తప్పుబట్టింది. అక్రమ వలస దారుల విషయంలో ట్రంప్ కార్యవర్గం తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ మసాచుసెట్స్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి తీర్పునిచ్చారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడి గా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులను టార్గెట్ చేసిన సంగతి తెలిసిందే. అక్రమ వలసదారులను అమెరికా నుంచి గ్వాటమాల, దక్షిణ సూడాన్, కోస్టారికా వంటి ఇతర దేశాలకు తరలించారు. దీంతో ఈ తరలింపు ముప్పును ఎదుర్కొంటున్న వలసదారులు కోర్టులో దావా వేశారు. ఆ దావాపై తాజాగా న్యాయస్థానంలో విచారణ జరిగింది. సరైన భద్రతా చర్యలు తీసుకోకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, తగిన సమయం ఇవ్వకుండా వారికి సంబంధం లేని వేరే దేశాలకు తరలించడం చట్ట విరుద్ధమని కోర్టు తీర్పునిచ్చింది. ట్రంప్ కార్యవర్గం నిర్ణయా న్ని తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్ యంత్రాంగానికి 15 రోజుల సమయం ఇచ్చింది.



# సెమీస్ ఆశలు సజీవం



## జింబాబ్వేతో కీలక పోరులో భారత్ ఘన విజయం: బెన్నెట్ పోరాటం వృథా





టీ20 ప్రపంచకప్ సూపర్ 8లో భాగంగా చెన్నైలోని చిదంబరం వేదికగా భారత్-జింబాబ్వే జట్లు తలపడ్డాయి. తప్పక గెలవాల్సిన ఈ కీలక మ్యాచ్‌లో టీమిండియా 72 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో భారత్ సెమీస్ ఆశలు సజీవంగా ఉన్నాయి. ఈ ఓటమితో జింబాబ్వే టోర్నీ నుంచి ఎలిమినేట్ అయింది. టీమిండియా నిర్దేశించిన 257 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 184 పరుగులు చేసింది. ఓపెనర్ బెన్నెట్(97) అద్భుతంగా రాణించాడు. కెప్టెన్ సికందర్ రజా(31), మారుమని(20) పర్వా లేదనిపించారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 3, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్, శివం దూబే తలొక వికెట్ పడగొట్టారు. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన టీమిండియా.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 256 పరుగులు భారీ స్కోర్ చేసింది. అభిషేక్ శర్మ(55) ఎట్టకేలకు ఫామ్ అందుకుని హాఫ్ సెంచరీ చేశాడు. హార్దిక్ పాండ్య(50) అర్ధ శతకంలో అజేయంగా నిలిచాడు. తిలక్ వర్మ(44; 16 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) రప్ఫాడించాడు. ఇషాన్ కిషన్(38), సూర్యకుమార్ యాదవ్(33), సంజు శాంసన్(24) పర్వాలేదనిపించారు. జింబాబ్వే బౌలర్లలో ఎంగర్వ, ముజరబాని, మపోసా, సికందర్ రజా తలొక వికెట్ తీసుకున్నారు. కాగా టీమిండియా మార్చి 1న వెస్టిండీస్‌తో తలపడనుంది. ఆ మ్యాచ్‌లో కూడా విజయం సాధిస్తే సెమీస్‌కు అర్హత సాధిస్తుంది. జింబాబ్వే బ్యాటర్ బెన్నెట్ ఓపెనర్‌గా దిగి చివరి కంటా పోరాడటం క్రికెట్ అభిమానులను ఆకట్టుకుంది. అసలైన క్రికెటర్ అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



రంజీ ట్రోఫీ ఫైనల్..

## దుమ్మురేపిన జమ్మూకశ్మీర్

హుబ్లీ వేదికగా కర్ణాటకతో జరుగుతున్న రంజీ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో జమ్మూ కశ్మీర్ దుమ్ము రేపింది. 527/6 ఓవర్ నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన జమ్మూ జట్టు 584 పరుగుల భారీ స్కోర్ చేసి ఆలౌటైంది. ప్రత్యర్థి కర్ణాటకు 585 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. రెండో రోజు హాఫ్ సెంచరీ సాధించి అజేయంగా నిలిచిన సాహి ల్ లోత్రా నేడు 72 పరుగులకు పెవిలియన్ చేరాడు. 20 రన్స్‌తో బ్యాటింగ్‌కు దిగిన అబిద్ ముస్తాక్ మరో 8 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆఖరి వికెట్‌గా యుద్వీర్ సింగ్(30) రనౌట్ అయ్యాడు.  అయితే జమ్మూ కశ్మీర్ ఇన్నింగ్స్‌లో ఓ శతకం, ఐదు హాఫ్ సెంచరీలు నమోదు కావడం విశేషం. శుభమ్ పుందిర్ (121), హసన్(88), అబ్దుల్ సమద్(61), కన్హిహా వాదవాన్(70), సాహి లోత్రా(72) అద్భుతంగా రాణించారు. కర్ణాటక బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 5 వికెట్ల ప్రదర్శన చేశాడు. యుద్వీర్ పాటిల్, విజయ్ కుమార్ వైశాఖ్, శ్రేయస్ గోపాల్, శిఖర్ శెట్టి తలో వికెట్ తీసుకున్నారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కర్ణాటక తడబడుతోంది. 44 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 142 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్(13), దేవ్‌దత్ పడిక్కల్(11), కరుణ్ నాయర్(0), సమరన్ రవిచంద్రన్(0) తీవ్రంగా విఫలమయ్యారు. మయాంక్ అగర్వాల్(85) హాఫ్ సెంచరీ సాధించాడు. మరో ఎండ్‌లో శ్రేయాస్ గోపాల్(25బి) కొనసాగుతున్నాడు. జమ్మూ బౌలర్లలో అకిబ్ నబీ దార్ 3 వికెట్లతో చెలరేగాడు. సునీల్ కుమార్ ఓ వికెట్ తీసుకున్నాడు.

# విండీస్ చిత్తు.. సౌతాఫ్రికా ఘన విజయం







టీ20 ప్రపంచ కప్ 2026 సూపర్ 8లో భాగంగా నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 177 పరుగుల లక్ష్యాన్ని ప్రొటీస్.. 1 వికెట్ కోల్పోయి 16.1 ఓవర్లలోనే ఛేదించింది. కెప్టెన్ ఐడెన్ మార్క్రమ్(82బి; 46 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లు) హాఫ్ సెంచరీతో చెలరేగారు. ఓపెనర్ క్వింటన్ డికాక్(47) రాణించారు. ర్యాన్ రికెల్టన్(45) అజేయంగా నిలిచాడు. దీంతో సౌతాఫ్రికా రెండు విజయాలు నమోదు చేసి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. సఫారీ బ్యాటర్లను ఔట్ చేయడానికి విండీస్ బౌలర్లు తీవ్రంగా చెమటోడ్చారు. రోస్టన్ ఛేజ్ మాత్రమే వికెట్ పడగొట్టగలిగాడు. మిగతా బౌలర్లంతా ధాటిగా పరుగులు సమర్పించుకున్నారు. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 176 పరుగుల చేసింది. షెఫర్డ్(52బి) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. హోల్డర్(49) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. సఫారీ బౌలర్లలో ఎంగిడి 3, రబాడా, బోష్ తలో 2 వికెట్లు పడగొట్టారు.

# అర్జున్ ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్..



## సచిన్ టెండూల్కర్ భావోద్వేగం




క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఇంట పెళ్లి వేడుకలు మొదలయ్యాయి. మార్చి 5న అర్జున్ టెండూల్కర్-సానియా చందోక్ ఒక్కటవ్వనున్నారు. ఈ నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ కుటుంబం వీరి ప్రీ వెడ్డింగ్ వేడుకలను నిర్వహించింది. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో జరిగిన ఈ వేడుకల్లో నీతా అంబానీ, ఆకాశ్, శ్లోకా, అనంత్, రాధికతో సహా అంబానీ కుటుంబ సభ్యులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. వీటికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే ఈ వేడుకలో సచిన్ తన కుమారుడి వివాహం గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యాడు. 'మాకు ఇక్కడ ఆతిథ్యం ఇచ్చినందుకు అంబానీ కుటుంబానికి కృతజ్ఞతలు. ఒక కొడుకు తను ఇష్టపడిన అమ్మాయిని ఇంటికి తీసుకొచ్చి పరిచయం చేశా డంటే.. వాడు పెరిగి పెద్దవాడయ్యాడని అర్థం. అర్జున్, సానియాలు ఒకరినొకరు ఇష్టపడ్డారు. అర్జున్ విషయంలో నేను చాలా గర్వపడుతున్నాను. తనను ఎంతగానో ప్రేమించే ఓ ప్రత్యేకమైన వ్యక్తి అర్జున్ జీవితంలోకి రావడం సంతోషంగా ఉంది' అని సచిన్ వెల్లడించాడు. నీతా అంబానీ మాట్లాడుతూ.. 'సచిన్, అంజలి టెండూల్కర్‌కు మా కుటుంబానికి ఎంతో గొప్ప అనుబంధం ఉంది. వారు కూడా మా కుటుంబంలో ఒకరు. అనంత్, రాధికల ప్రయాణం కూడా ఇక్కడినుంచే ప్రారంభమైంది. అర్జున్‌ను తమ స్కూల్‌లో చిన్నపిల్లాడిగా ఉన్నప్పటి నుంచి చూస్తున్నాం. సానియా చుట్టూ పాజిటివిటీ ఉంది. వీరు జీవితాంతం ఒకరికొకరు కలిసి ఉండాలని కోరుకుంటున్నా' అని నీతా ఆశీర్వదించారు.



చైతన్య రథం
సినిమా
శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 X

# తాళికట్టు శుభవేళ...
# మెడలో కల్యాణమాల

**వివాహం బంధంతో ఒక్కటైన విజయ్-రష్మిక**



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందానా వివాహం అట్టహాసంగా జరిగింది. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో గురువారం ఉదయం 10:10 గంటలకు విజయ్ దేవరకొండ రష్మిక మెడలో తాళి కట్టగా వారిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అత్యంత ప్రైవేట్‌గా నిర్వహించిన ఈ వేడుకకు ఇరువురి కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరైనట్టు తెలుస్తోంది. సంప్రదాయం, ఆచారం, ఆత్మీయత మేళవింపుగా జరిగిన పెళ్లి ఏర్పాట్లు అభిమానులను ఆకట్టు కుంటున్నాయి. సోషల్ మీడియాలో #ViRoshWedding హ్యాష్‌ట్యాగ్‌తో ఫొటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి.

రెండు సంస్కృతుల కలయికగా జరగడం ఈ వివాహ వేడుక ప్రత్యేకతగా నిలుస్తోంది. ఉదయం విజయ్ వైపు నుంచి హిందూ సంప్రదాయ పద్ధతిలో పెళ్లి నిర్వహించగా... సాయంత్రం 4:30 గంటలకు రష్మిక కుటుంబ సంప్రదాయం అయిన కొడవ పద్ధతిలో మరోసారి వివాహం జరిగినట్టు సమాచారం. రష్మిక కొడవ వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో వారి సంప్రదాయాలకు అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. పెళ్లి వేడుకల భాగంగా 'విరోష్ ప్రీమియర్ లీగ్' పేరుతో సరదాగా చిన్న క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం కూడా సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అలాగే బుధవారం జరిగిన హల్దీ వేడుక ఫొటోలు కూడా నెట్టింట షేర్ అవుతున్నాయి.

విజయ్-రష్మిక పెళ్లి వార్త బయటకు రావడంతో అభిమానులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు చెబుతున్నారు. సినీ ప్రముఖులు, ఫ్యాన్స్ క్లబ్‌లు ప్రత్యేక పోస్టర్లతో ఈ జంటకు అభినందనలు తెలుపుతున్నారు. "విరోష్" పేరుతో ఈ జంటకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ మరోసారి స్పష్టమైంది. ఏడేళ్ల ప్రేమ ప్రయాణం తర్వాత వివాహ బంధంతో ఒక్కటయ్యారనే భావనతో అభిమా నులు భావోద్వేగ పోస్టులు పెడుతున్నారు. ఆసక్తికరంగా, వీరిద్దరి మధ్య ఏజ్ గ్యాప్ కూడా ఏడేళ్లే కావడం సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది.

# 'పెద్ది' సెకండ్ సాంగ్ ఎప్పుడంటే?




రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'పెద్ది'. ఇప్పటికే 'చికిరి చికిరి' సాంగ్ చార్ట్ బస్టర్ అవ్వగా.. ఇప్పుడు రెండో పాటని రిలీజ్ చెయ్యడానికి మేకర్స్ రెడీ అయ్యారు. ఏఆర్ రెహమాన్ సంగీతం సమకూర్చిన ఈ మాస్ డ్యాన్స్ నంబర్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో చెర్రీకి జోడీగా జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.

'చికిరి చికిరి' వీడియో సాంగ్ ఎంత పెద్ద హిట్టయిందో చెప్పాల్సిన పనిలేదు. రిలీజైన దగ్గర నుంచే సోషల్ మీడియాలో ట్రెండ్ క్రియేట్ చేసింది. దీంతో సెకండ్ సింగిల్‌పై అంచనాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో 'రై రై రా రా' పాటని మార్చి 2వ తేదీన విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. "నీ అయ్య వడ్డీ.. నీ బిడ్డ కడితే.. నువ్వేమి పొడిచావనే.. రై రై రారా రై రై రారా" అనే లిరిక్స్‌తో ఉంటుందని తెలిపింది.

'రై రై రా రా' పాట మనలోని అగ్నిని మరింత రగిలిస్తుంది. 'పెద్ది' సెకండ్ సింగిల్ 'రయ్ రయ్ రారా' బ్లాస్ట్ అవబోతోంది" అని రామ్‌చరణ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా ఓ సరికొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఇందులో చెర్రీ చుట్ట తాగుతూ కనిపించారు. ఇదొక డ్యాన్స్ నంబర్ అని తెలుస్తోంది. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ అదిరిపోయే ట్యూన్ కంపోజ్ చేశారని ఇన్సైడ్ టాక్.

# శాన్వీ... 'లవ్‌లీ'

కన్నడ బ్యూటీ శాన్వీ శ్రీవాస్తవ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. తెలుగులో పలు సినిమాల్లో నటించి మెప్పించిన శాన్వీ నుంచి తెలుగు సినిమా వచ్చి చాలా ఏళ్లవుతోంది. సినిమాలతో కాకపోయినా శాన్వీ తన సోషల్ మీడియా ద్వారా అందరికీ టచ్‌లోనే ఉంది.

ఎప్పటికప్పుడు తన ఫొటోలను నెట్టింట అప్‌లోడ్ చేస్తూ ఉండే అమ్మడు తాజాగా కొన్ని ఫోటోలను పంచుకుంది. ఈ ఫొటోల్లో ఆమె మోడ్రన్ డ్రెస్‌లో మరింత అందంగా, మోడ్రన్‌గా, స్టైలిష్‌గా కనిపిస్తుండగా... వాటికి యూత్ లైకులు కొడుతూ వైరల్ చేస్తున్నారు.



# పూరీ కాంపౌండ్‌లోకి మరో కోలీవుడ్ స్టార్..

**సూర్యను కొత్త అవతార్‌లో చూపించాలని ప్లాన్**



వరుస పరాజయాల తర్వాత దర్శకుడు పూరీ జగన్నాథ్ మళ్లీ పుంజుకునే ప్రయత్నంలో ఉన్నారు. విజయ్ సేతుపతితో 'స్లమ్‌డాగ్-33 టెంపుల్ రోడ్' తెరకెక్కిస్తుండగానే,కోలీవుడ్ స్టార్ సూర్యకు ఆయన చెప్పిన కథ నచ్చినట్లు ఇండస్ట్రీలో బజ్ వినిపిస్తోంది. ఈకాంబినేషన్ దాదాపు లాక్ అయ్యేదశలో ఉందని టాక్. స్టైలిష్ యాక్షన్ కథతో సూర్యను కొత్త అవతార్‌లో చూపించాలని పూరీ ప్లాన్ చేస్తున్నారట. అధికారిక ప్రకటన రాకపోయినా,ఈ వార్త ఫ్యాన్స్‌లో ఆసక్తి పెంచుతోంది.

టాలీవుడ్‌లో యూత్ పల్స్ తెలిసిన దర్శకుల జాబితాలో పూరీ జగన్నాథ్ పేరు ప్రత్యేకంగా వినిపిస్తుంది.'బద్రి','ఇడియట్', 'పోకిరి', 'బిజినెస్‌మెన్' వంటి సినిమాలతో ఒకప్పుడు ఇండస్ట్రీ ట్రెండ్‌ను మార్చిన ఈ డాషింగ్ డైరెక్టర్.. హీరోల్ని కొత్త యాటిట్యూడ్‌లో చూపించే మేకింగ్ కు ప్రసిద్ధి చెందారు.పూరీ మార్క్ డైలాగ్స్, ఫాస్ట్ నేరేషన్, రఫ్ క్యారెక్టరైజేషన్ సినిమాల ట్రేడ్‌మార్క్‌గా నిలిచాయి. అయితే కొంతకాలంగా పూరీ జగన్నాథ్ కెరీర్ బాగా డౌన్ అయిపోయింది. వరుస ఫ్లాపులు రావడంతో ఆయనతో సినిమాలు చేసేందుకు హీరోలు వెనకాడుతున్నారు. ముఖ్యంగా 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' వంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచడంతో పూరీ ఫామ్‌పై ప్రశ్నలు తలెత్తాయి. వరుస ఎదురుదెబ్బలతో ఆయన కెరీర్ కష్టాల్లో పడిందన్న కామెంట్స్ కూడా వినిపించాయి.

వరుస ఫ్లాప్స్ తర్వాత కూడా ఒకేసారి పలువురు స్టార్ హీరోలను లైన్లో పెట్టడం పూరీ జగన్నాథ్‌కే సాధ్యమయ్యే విషయం అని సినీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఇదే సమయంలో బాలకృష్ణతో మరోసారి ఆయన చేతులు కలపవచ్చన్న ప్రచారం కూడా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో వీరి కాంబోలో వచ్చిన 'పైసా వసూల్' మిక్స్‌డ్ ఫలితం ఇచ్చినా, ఆ సినిమాలో బాలయ్య స్టైలిష్ లుక్ అభిమానులను ఆకట్టుకుంది.వరుస ఫ్లాపుల తర్వాత కూడా వెనక్కి తగ్గకుండా ముందుకు దూసుకెళ్తున్న పూరీ జగన్నాథ్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.

# 'శ్రీ చిదంబరం గారు'
# నిజాయితీ గల మంచి సినిమా

**డైరెక్టర్ నందిని రెడ్డి**

వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'శ్రీ చిదంబరం గారు'. వినయ్ రత్నం దర్శకుడిగా పరిచయమయ్యారు. చింతా వినీష్‌రెడ్డి, చింతా గోపాలకృష్ణారెడ్డి నిర్మాతలుగా, చింతా రాజశేఖర్‌రెడ్డి సహ నిర్మాతగా రూపొందిన ఈ చిత్రం థియేటర్స్‌లో అద్భుతమైన విజయాన్ని అందుకుంది. ఫిబ్రవరి 26 నుంచి ఈటీవీ విన్ ఓటీటీలో ప్రసారం కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీ స్ట్రీమింగ్ సెలబ్రేషన్స్ గ్రాండ్‌గా నిర్వహించారు. ప్రెస్‌మీట్‌లో డైరెక్టర్ నందినిరెడ్డి మాట్లాడుతూ.. ఈ సినిమాలో నిజాయితీ ఉంది. ఈ సినిమా మీ అందరికీ కనెక్ట్ అవుతుంది. తెలుగు చిత్ర పరిశ్రమ చిరకాలం ఉంటుంది. ఇంత మంచి సినిమాలను ప్రేమించే మన ఆడియన్స్ కోసం ఈటీవీ ఇలాంటి మంచి కథలు చెప్తోంది. 45 రూపాయలకి సబ్స్క్రిప్షన్ తీసుకోండి. చాలా హార్ట్‌ఫుల్‌గా చెప్పిన కథ ఇది. ఈ సినిమా చూశాక కచ్చితంగా చాలా మంది ఫిలిం మేకర్స్ ఇన్స్పైర్ అవుతారు. ఈటీవీలో ఈ సినిమా చాలా పెద్ద హిట్ అవుతుంది.

# క్రేజీ మల్టీస్టారర్!

చిరంజీవితో 'మన శంకర వరప్రసాదు గారు' తర్వాత దర్శకుడు అనిల్ రావిపూడి చేయబోయే సినిమాపై సినీ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటివరకు చేయని సరికొత్త కథాంశంతో సినిమా ఉంటుందని ఇప్పటికే ఆయన ప్రకటించారు. ఈ క్రమంలో తన కొత్త సినిమా వివరాలను వెల్లడించారు. వెంకటేష్, కల్యాణ్‌రామ్‌లతో తర్వాతి చిత్రాన్ని చేస్తున్నట్టు అనిల్ రావిపూడి గురువారం ప్రకటించారు.

